ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 259, పేజీలు : 10+4 వెల : 6.50


**బిల్కిస్ బానో కేసు: నవంబర్ 29కి వాయిదా**

**జయలలిత మృతి కేసు: శశికళపై విచారణ!**

5లో

# మరింత జోరుగా ఇడి వేట

## ముఖ్యమైన పలు బంగారు నగల దుకాణాల్లో సోదాలు

## రూ. 100 కోట్లకు పైగా బంగారం, వజ్రాల నగలు, రూ. 50 కోట్ల బినామీ ఆస్తుల జప్తు



**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోవరుసగా రెండవరోజూ ఈడీ సోదాలు కొనసాగాయి. ప్రముఖ నగల దుకాణాలు ఎంబిఎస్, ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెల్స్‌లో అక్రమాలు జరిగాయని నిర్ధారణకు వచ్చిన ఈడీ దీనిపై నిగ్గు తేల్చేందుకు సోమవారం నుంచి నగరంలోని ఈ రెండు సంస్థలపై దాడులు నిర్వహిస్తుండడం తెలిసిందే. ఈ దాడులు మంగళవారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా వంద కోట్ల రూపాయల విలువైన బంగారు, వజ్రాల నగలను ఈడీ జప్తు చేసింది. దీంతో పాటు ఎంబిఎస్ ప్రమోటర్స్ సుఖేష్ గుప్తా, అనురాగ్ గుప్తాలకు చెందిన 50 కోట్ల రూపాయల విలువైన బినామీ ఆస్తులను కూడా జప్తు చేశారు.

హైదరాబాద్ కేంద్రంగా బంగారు, వజ్రాల నగల వ్యాపారం చేసే ఎంబిఎస్, ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెల్స్ లో అక్రమాలపై ఈడి దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. గడచిన రెండేళ్లుగా ఈ సంస్థలపై ఇడి అనేకమార్లు దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం విదితమే. తాజాగా సోమవారం నాడు మరోసారి ఇడి అధికారులు దాడులు చేబట్టారు. ఈ దాడులు మంగళవారం రాత్రి వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఈ సంస్థల్లో సాగుతున్న అనేక అక్రమాలను ఇడి అధికారులు నిగ్గు తేల్చారు. ఎఐబిఎస్ గతంలో మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎంఎంటిసి) నుంచి 504 కోట్ల ≫2



# కొలిక్కి రాని 'సింబల్' చిక్కులు

## కారును పోలిన 8 గుర్తులు తొలగించాలన్న టిఆర్ఎస్ పిటిషన్ హైకోర్టు కొట్టివేత

## ఎన్నికల ప్రక్రియ సాగుతున్నందున జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 18:** మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన 8 గుర్తులను తొలగించాలని టిఆర్ఎస్ వేసిన పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున ప్రస్తుతం జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. 8 గుర్తులు తొలగించాలని టిఆర్ఎస్ ఆ పిటీషన్‌లో పేర్కొంది. గతంలో 2018 ఎన్నికల్లో కారును పోలిన గుర్తుల వల్ల తమ అభ్యర్థులకు నష్టం జరిగిందని టిఆర్ఎస్ చెబుతోంది. పలు నియోజకవర్గాల్లో గుర్తింపు పొందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల కన్నా... ఆ గుర్తులతో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వచ్చాయన్నారు. కారును పోలి ఉన్నందునే వాటికి ఓట్లు పడ్డట్లు స్పష్టమవుతోందని ఈసీకీ టిఆర్ఎస్ వివరించింది. మునుగోడు, జహీరాబాద్, సిర్పూర్, డోర్నకల్‌లో 2018 ఎన్నికల్లో రోడ్ రోలర్ గుర్తుకు సిపిఎం,బిఎస్పీ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు తెలిపారు. నర్సంపేట, చెన్నూరు,దుబ్బాక,సిద్దిపేట,అసిఫాబాద్,బాన్సు వాడ,నాగార్జునసాగర్‌లో కెమెరా గుర్తుకు కూడా బిఎస్పీ,సిపిఎం కన్నా ఎక్కువ ఓట్లు పడ్డాయని టిఆర్ఎస్ పేర్కొంది.

**ఆ గుర్తులు తొలగించాలని ఇసిని కోరిన వినోద్**

ఢిల్లీలో కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులు అనూప్ చంద్ర పాండేతో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికాసంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. రాష్ట్రంలో మునుగోడు అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ స్వతంత్ర అభ్యర్థికి రోడ్డు రోలర్ గుర్తు కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులకు టిఆర్ఎస్ పార్టీ పక్షాన లేఖను వారు అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు 'కారు' గుర్తును పోలి ఉన్న కెమెరా, రోటీ చపాతి, షిప్, రోడ్డురోలర్ వంటి గుర్తులను మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల పోటీ జాబితా నుంచి తొలగించాలని వారు కోరారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేయడం వల్ల 2011 సంవత్సరంలో రోడ్డు రోలర్ గుర్తును తొలగించిన విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారుల దృష్టికి వినోద్‌కుమార్, రామచందర్‌రావు తీసుకొచ్చారు.

**జిహెచ్ఎంసి కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) కమిషనర్ ఈనెల 27న వ్యక్తిగతంగ హాజరు కావాలంటూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అంతకుముందు సివిల్ వివాదంలో ప్రత్యక్షంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్‌కు హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. సయ్యద్ అసీమ్ ఓ సివిల్ వివాదానికి సంబంధించి హైకోర్టులో సెకండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎం.లక్ష్మణ్ ధర్మాసనం, సోమవారం ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఆదేశాలు ≫2



## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి రాజా

### మోడీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యం: మహాసభల తీర్మానం

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అసమర్థ విధానాలతో దేశాన్ని అధోగతి పాల్జేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని గద్దె దించే పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మరో పర్యాయం స్పష్టం చేసారు. ఈ ప్రధాన లక్ష్యం కోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులనే ఏకం చేసేందుకు సిపిఐ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఆయన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ గురుదాస్ గుప్తా నగర్‌లో సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి. ఈ నెల 14వ తేదిన ఆరంభమైన ఈ మహాసభల తొలి రోజున భారీ ర్యాలీ, బహిరంగ సభజరిగింది. ఆ మరుసటి రోజు ≫7



సుగంబాబు (ఫైల్)

## 'రెక్కలు' కవి సుగంబాబు కన్నుమూత

**హైదరాబాద్ / గుంటూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ కవి, పైగంబర కవుల్లో ఒకరైన సుగంబాబు(74) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు.. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.. గుంటూరుకు చెందిన సుగంబాబు రచయిత, దర్శకుడు, జర్నలిస్టుగా కూడ పనిచేశారు. జర్నలిజంలోకి రాకముందు ≫2



## మిర్చి బంగారం!

### క్వింటాలు రూ. 90 వేలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండు మిర్చి బంగారం ధరను మించిపోయింది. దేశీ మిర్చి ధర మరోసారి ఆల్ టైం రికార్డును నమోదుచేసింది. రాష్ట్రంలోని వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి ఏకంగా 90 వేలరూపాయలుపలికి చరిత్రను సృష్టిం ≫2

## ఆరుతడి పంటలకు మద్దతు ధర పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశంలోని రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. రైతుల ఆదాయం, పంటల ఉత్పత్తి పెంపునకు ప్రోత్సాహంలో భాగంగా ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో మంగళవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) రబీ పంటలకు మద్దతు ధర పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ ఆరుతడి పంటలకు మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశంలో గోధుమ,కందులు, శన ≫2

## వేగంగా వ్యాపిస్తున్న బిఎఫ్-7 కొత్త వేరియంట్

### మొదటికేసు గుజరాత్‌లో గుర్తింపు

### మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు



**ముంబయి, అక్టోబరు 18:** అత్యంత వేగంగా వ్యాప్తిచెందే కరోనా ఉపవేరియంట్‌ను కొత్తగా గుర్తించారు. బిఎఫ్.7 వైరస్‌ను భారత్‌లో మొదటిసారి గుర్తించారు. మొదటిసారి చైనాలో గుర్తించిన ఈవైరస్ శరవేగంగా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, బెల్జియం లకు విస్తరించింది. మొట్టమొదటి కేసును గుజరాత్‌లో గుర్తించారు. ≫2

## కుప్పకూలిన హెలికాప్టర్

### కేదార్‌నాథ్‌లో దుర్ఘటన

### పైలట్ సహా ఏడుగురు మృతి

**డెహ్రాడూన్, అక్టోబరు 18:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌కు సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో వెళుతున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. కేదార్‌నాథ్ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోఉన్న గరుడ్ చట్టీ ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు యాత్రికులతో బయల్దేరిన ఈ హెలికాప్టర్, టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిపోయింది. ≫2



కేదార్‌నాథ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ దగ్ధమవుతున్న దృశ్యం

# జినోమ్ వ్యాలీ ఆసియాలోనే కీలకం

## తుర్కపల్లిలోని వ్యాలీలో పలు ఫార్మా ల్యాబ్‌లకు భూమిపూజలు చేసిన మంత్రి కెటిఆర్



మంగళవారం తుర్కపల్లిలోని జినోమ్‌వ్యాలీలో ఫార్మా ల్యాబ్‌ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి కెటిఆర్

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఆసియాలోనే అత్యంత శక్తివంతమైన లైఫ్‌సైన్సెస్ క్లస్టర్ జినోమ్‌వ్యాలీ అని, మరో మైలురాయిలో తాను కూడ కావటం సంతోషంగ ఉందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,మున్సిపల్ శాఖ మంత్రి కె.టి.రామారావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని జినోమ్‌వ్యాలీలో పలు ఫార్మా, బయో ల్యాబ్‌ల (బి-హబ్, జివి 1, బయోఫార్మా,యాక్సలరేటర్), ప్రస్తుత ప్రాజెక్టుల రెండవదశ కోసం నిర్మాణంకు మంత్రి కెటిఆర్ భూమి పూజలు ఇన్నోపోలిస్, టచ్‌స్టోన్, ఏఆర్ఎక్స్ వద్దచేశారు. ఈ సందర్భంగ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ జినోమ్‌వ్యాలీలో ఐదు ప్రాజెక్టులు రాబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో వేసిన పునాది రాయి ఆర్ అండ్ డి పర్యావరణ వ్యవస్థను మరింతగ పెంపొందించటంతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించటం, స్థానికులకు ఉపాధి అవకాశాలు సైతం అందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో 800పైగా లైఫ్‌సైన్సెస్ కంపెనీలు ఉన్నాయన్నారు.

అంతర్జాతీయ ఆరోగ్యసంరక్షణ పరంగ అతిపెద్ద తోడ్పాటుదారుగా హైదరాబాద్ నగరం నిలుస్తుందన్నారు. ఈ తరహా పెట్టుబడులు కంపెనీలు వేగవంతంగ వృద్ధి చెందేందుకు దోహదపడటంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడ గణనీయంగ చేయూతనివ్వనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాలకు అన్ని విధాల సహకరిస్తుందని మంత్రి అన్నారు. కోవిడ్ సమయంలోనూ ప్రపంచ దేశాలు తెలంగాణ వైపునకు చూశాయని, వ్యాక్సిన్ తయారు చేసే ≫2



# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు!

## పార్టీ అధ్యక్ష ఎన్నిక ఓట్ల లెక్కింపు నేడే

### ఓటు హక్కు వినియోగించుకున్న 9,500 మంది డెలిగేట్లు!

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నిక ఫలితం బుధవారం వెల్లడి కానున్నది. ఎన్నికల బరిలో నిలిచిన సీనియర్ నేతలు మల్లికార్జునఖర్గే, శశిథరూర్‌ల మధ్య ముఖాముఖి పోరు జరిగిన విషయం తెలిసిందే. వీరిలో విజయం ఎవరిని వరిస్తుందన్నది నేడు తేలిపోనున్నది. బుధవారం ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానున్నది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బ్యాలెట్ బాక్సుల సీళ్లు తొలగించి అన్నిటినీ కలిపేసి లెక్కింపు ప్రారంభించనున్నారు. ఏ రాష్ట్రంలో ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయన్నది బహిర్గతం కాకుండా ఉండేందుకే ఇలా చేయనున్నట్టు ఆ పార్టీ కేంద్ర ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీ ఇప్పటికే స్పష్టం చేశారు. లెక్కింపు ప్రక్రియ అంతా ఇరువురు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే జరగనున్నది. సాయంత్రానికి ఫలితం వెల్లడి కానున్నది. కాంగ్రెస్ పార్టీలో మొత్తం 9915మంది డెలిగేట్లకు ఓటు హక్కు ఉండగా, 9500మంది ఓటు వేసినట్లు మిస్త్రీ వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికలబరిలో ఇద్దరే అభ్యర్థులు పోటీపడటం ఖాయమైన వెంటనే ఎవరు గెలుస్తారన్న దానిపై ≫2



మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

# కలిసి నడుస్తాం

**చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్**

**సంఘీభావం తెలియజేయడానికి వచ్చానన్న చంద్రబాబు**

**అన్ని రాజకీయ పార్టీలతో కలిసి వైఎస్సార్సీపై పోరాటం**

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు స్పష్టం చేసారు.జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,అసెంబ్లీలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కలుసుకున్నారు.ఇది ఏపీ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యతాంశంగా మారింది, ≫2

## ప్యాకేజీ స్టార్‌నంటే చెప్పుతో కొడతా

### బిజెపితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నాం: పవన్

7లో





మంగళవారం న్యూఢిల్లీలో 90వ ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీని ప్రారంభించిన ప్రధాని మోదీ

# ఇడి వేట

రూపాయల విలువైన బంగారాన్ని తీసుకుంది. ఈ బంగారానికి డబ్బులు చెల్లించక పోగా వీటిని అమ్మేసినట్లు ఎంఎంటిసి గుర్తించింది. దీంతో ఎంబిఎస్‌కు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం లభించగా దీనిని కూడా ఆ సంస్థ వినియోగించుకోలేదు. దీంతో ఎంఎంటిసి సంస్థ సిబిఐకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా ఈడీ అధికారులు ఎంబిఎస్‌తో పాటు ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెల్స్‌పై మనీ లాండరింగ్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. కాగా ఎంఎంటిసి నుంచి తీసుకున్న బంగారాన్ని విక్రయించిన ఎంబిఎస్ దీనివల్ల వచ్చిన డబ్బులను ఇతర సంస్థల్లో పెట్టుబడులుగా పెట్టినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు దాడులు నిర్వహించి బంగారం, వజ్రాల నగలతో పాటు బినామీ ఆస్తులను జప్తు చేశారు. కాగా గత ఏడాది ఈ సంస్థలకు చెందిన 323 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేయడం తెలిసిందే. తాజా దాడుల్లో మరింత బంగారం, వజ్రాల నగలను ఈడీ జప్తు చేసే వీలుంది.

**విజయవాడలో బిగ్‌సి అధినేత ఇంట్లో ఐటి సోదాలు**

విజయవాడలో బిగ్ సి అధినేత ఏసుగు సాంబశివరావు ఇంట్లో ఐటి అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సంస్థను బిగ్‌సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆయన కుమారుడు స్వప్న కుమార్ ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. కాగా స్వప్న కుమార్ హానర్ హోమ్స్ అనే సంస్థలో భాగస్వామిగా కూడా వున్నాడని ఐటి అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఐటి అధికారులు సోమవారం నుంచి చేపట్టిన సోదాలు మంగళవారం కూడా కొనసాగాయి. హానర్ హోమ్స్ అనే సంస్థలో జరిగిన 360 కోట్ల రూపాయల లావాదేవీలపై ఐటి అధికారులు ఆరా తీయనున్నారు. ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్, నెల్లూరులో ఈడీ అధికారులు వేర్వేరు సోదాలు చేపట్టారు.



మంగళవారం గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో ఆర్మీనియా రక్షణ మంత్రి సురేన్‌పపిక్యాన్‌తో ద్వైపాక్షిక సమావేశం జరిపిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

# చిక్కులు

జారీ చేసింది. కమిషనర్ హాజరుకాకపోవడంతో పాటు ఆయన తరుపు న్యాయవాదులు కూడా కోర్టులో హాజరు కాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు కమిషనర్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ విషయం తెలుసుకున్న అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ వారెంట్‌ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏజి విజ్ఞప్తి మేరకు వారెంట్ వెనక్కి తీసుకుని ఈనెల 27న కమిషనర్ వ్యక్తిగతంగా హాజరు కావాలని సూచించింది.

**'బండిపై నిషేధం విధించాలి'**

మునుగోడు ప్రచారంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని జికెకె టిఆర్‌ఎస్ ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఉప ప్రధాన ఎన్నికల అధికారి సత్యవాణికి టిఆర్‌ఎస్ నేతలు సోమ భరత్‌కుమార్,రమేశ్‌రెడ్డి,దేవి ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఓటు కోసం డబ్బులు తీసుకోవాలని అవినీతిని ప్రోత్సహించేలా బండి సంజయ్ మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టిఆర్‌ఎస్‌ను దండుపాళ్యం ముఠాతో పోల్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారని ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రచారంలో బండి సంజయ్ దేవుడిని ప్రస్తావిస్తున్నా... ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఫిర్యాదులో టిఆర్‌ఎస్ ప్రస్తావించింది. బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి.. బిజెపి స్టార్ క్యాంపెయినర్‌గా తొలగించాలని కోరింది. మునుగోడు ఉప ఎన్నికలో ప్రచారం చేయకుండా బండి సంజయ్‌పై నిషేధం విధించాలని కోరింది.

# కన్నుమూత

ఆయన అప్పటి మద్రాసులో 'మనసు కవి' ఆత్రేయ, ప్రముఖ నిర్మాత ఎమ్మెస్ రెడ్డి వంటి ప్రముఖుల వద్ద పనిచేశారు.. కొన్ని సినిమాలకు మాటలు, రచయితగా అంతేకాకుండా దర్శకత్వ శాఖలోనూ పనిచేశారు..ఆతరువ మెప్పుకోసం ఏనాడూ పాకులాడని సుగంబాబు.... ఎవరికి కోపాలువచ్చినా, నిజాన్ని నిర్భయంగా చెప్పే వ్యక్తిగా, ముక్కుసూటి మనిషిగా ఉండేవారాయన. 1984లో తీసిన 'గురజాడ అప్పారావు-జీవితం-సాహిత్యం' లఘుచిత్రానికిగానూ 1985లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బంగారు నంది అవార్డు అందించింది. ఆయన 'రెక్కలు' అనే వినూత్న సాహితీ ప్రక్రియకు ఆద్యుడిగా నిలిచారు.. కొన్ని భాగాలుగా వెలువడిన 'రెక్కలు'ను ఒకే సమగ్ర సంపుటిగా ప్రచురించారు. ఏ కళ అయినా దుఃఖంలోంచే పుడుతుందని, దుఃఖాన్ని పోగొట్టేందుకు దుఃఖం నుంచే రాశానని, ఏదీ ఊహించి రాయలేదని, చూసి అనుభవించి రాశానని ఆయన చెబుతుండేవారు.. ఈ సంపుటిలో 'రెక్కలు' అంతర్గానం, శిఖరం, దారి, వెర్రిగుర్ర అనే ఆరు విభాగాలున్నాయి..'రెక్కలు' కొన్ని విదేశీ భాషల్లోనూ, తమిళంలోనూ అనువాదానికి నోచుకున్నాయి.. అంతేకాదు విదేశీయుల ప్రశంసలు కూడా అందుకుని దక్కాయి.. ఆయన రచనలు ఆయన యొక్క గొప్పదార్శనికతను, తాత్వికతను అర్థమయ్యేలా ప్రస్ఫుటించేవి. పైగంబర కవుల్లో ఒకరైన సుగంబాబు చాలాకాలం పాటు పాత్రికేయునిగా వివిధ పత్రికల్లో పనిచేశారు. అంతేకాదు అప్పట్లో 'మయూరి' వారపత్రికలో 'ప్రముఖుల పేజీ' అనే శీర్షిక'న గడచిన తరంకవులు గురించి తెలియజేశారు.

# ఆసియాలోనే కీలకం

కంపెనీలు జీనోమ్‌వ్యాలీలో ఉండటం శుభ పరిణామమన్నారు. అత్యంత కీలకమైన ప్రాజెక్టులలో బి-హబ్, బయోఫార్మా, యూక్సలరేటర్ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో జీనోమ్‌వ్యాలీ పరిశోధనలు మరింత వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫార్మాల్యాబ్‌ల ఏర్పాటుకు సుమారు 2వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టడానికి ప్రణాళికలు చేసిందని, సుమారు 3వేల మంది వరకు ఉపాధి పొందనున్నారని అన్నారు. ఆర్‌ఎక్స్‌ప్రొపెల్లెంట్ జీనోమ్‌వ్యాలీ వద్ద ప్రణాళిక చేసిన అభివృద్ధిలో ఏడు స్వతంత్ర ప్రాజెక్టులు ఉన్నట్లు వీటిలో ఇన్నోపోలిస్, టచ్‌స్టోన్, ఏఆర్ఎక్స్, నెక్లోపోలిస్, జివి1, బి-హబ్‌లు ఉన్నాయి. లైఫ్‌సైన్సెస్‌కు సంబంధించి విమ్టా ల్యాబ్స్‌ను సందర్శించిన మంత్రి కెటిఆర్ ఎలక్ట్రికల్-ఎలక్ట్రానిక్స్, ఈఎంఐ, ఈఎంసి టెస్టింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయికి శ్రేణంతమైన కేంద్రాలుగా జీనోమ్‌వ్యాలీలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆహారం, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలోనూ ఉత్పత్తులో అభివృద్ధి సాధించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, టిఎస్‌ఐఐసి వైస్‌చైర్మన్,ఎండి ఈవి నర్సింహారెడ్డి, ఫార్మా డైరెక్టర్ శక్తి ఎం నాగప్ప, ఆర్‌ఎక్స్‌ప్రొపెల్లెంట్ సిఈఓ రవి ఎండి విషాల్‌గోయల్, విమ్టా ల్యాబ్స్ చైర్మన్ డాక్టర్ ఎస్‌పి.వాసిరెడ్డి, ఎండి హరితవాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి బంగారం!

చింది, ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మోహన్‌రావ్ అనే రైతుకు చెందిన మిర్చిని మంగళవారం మార్కెట్ యార్డులో వ్యాపారులు 90 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ చరిత్రలో క్వింటాల్ మిర్చి ధర ఈ రేటు పలకడం ఇది రెండోసారిగా మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. గత నెలలో హన్మకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన అశోక్ అనే రైతు పండించిన ఎండు మిర్చి పంటకు క్వింటాలు 90 వేల రూపాయలు పలికి రికార్డ్ ధర నమోదు చేసింది. ఈ రైతు తెచ్చిన బస్తాల్లో ఒకే బస్తాకు మాత్రం ఈ రేటు పలకడం విశేషం.

# మద్దతు ధర పెంపు

గలు, సన్‌ఫ్లవర్, బార్లీ, ఆవాలకు కనీస మద్దతు ధరను పెంచుతూ తీర్మానం చేసింది. ఇందులో భాగంగా కందుల కనీస మద్దతు ధర క్వింటాలుకు 500 రూపాయలను పెంచింది. అలాగే గోధుమలపై క్వింటాలుకు 110 రూపాయలు, ఆవాలుపై 400 రూపాయల చొప్పున పెంచింది. ఈ పెంపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

కందులకు క్వింటాలుకు 500 రూపాయలు పెంచడంతో కనీస మద్దతు ధర 6,000 రూపాయలకు చేరింది. అలాగే శనగలకు 105 రూపాయలు పెంపు ఫలితంగా దీని కనీస మద్దతు ధర క్వింటాలుకు 5,335 రూపాయలు, సన్‌ఫ్లవర్‌కు 209 రూపాయలు పెంపు ఫలితంగా క్వింటాలు 5,650 రూపాయలు, ఆవాలకు 400 రూపాయల పెంపు కారణంగా క్వింటాలు 5,450 రూపాయలకు, గోధుమలకు 110 రూపాయలు చొప్పున క్వింటాలు 2,125 రూపాయలు, బార్లీకి క్వింటాలుకు 100 రూపాయలు పెంచడం వల్ల 1,735 రూపాయలకు కనీస మద్దతు ధరలు పెరిగాయి.

# రాష్ట్రంలో తాజా కేసులు 76

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 76 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,250పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారిసంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 8896 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,26,955మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,585 మంది కోలుకోగా (99.44శాతం) మంగళవారం 85 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 554కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 44 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కలిసి నడుస్తాం

దాదాపు అయిదేళ్ల తరువాత పవన్, చంద్రబాబులు భేటీ అయ్యారు. విశాఖ పట్టణంలో నిన్న, మొన్న చోటు చేసుకున్న సంఘటనలు, పవన్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల చంద్రబాబు ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు చేసారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో బస చేస్తున్న పవన్ కల్యాణ్‌ను ఈ నేపథ్యంలో చంద్రబాబు కలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీతో జనసేనకు పొత్తు ఉన్న వారితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నామని పవన్ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో చంద్రబాబు జనసేనాని పవన్‌ను కలుసుకుని, పలు అంశాలపై చర్చలు జరిపారు. కీలకంగా ప్రభుత్వం విపక్షాలను అణచివేసేందుకు పోలీసు యంత్రాంగాన్ని పూర్తి దుర్వినియోగం చేసుకుంటుందనే అంశంపై వారిద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఎపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటానికి జనసేనకు తెలుగుదేశం మద్దతు ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. రాజకీయంగా తాము కొత్త వ్యూహాన్ని అనుసరిస్తామని, ఈ విషయంలో పార్టీలో చర్చించుకుంటామని పవన్ చంద్రబాబుకు స్పష్టం చేసారు. ఏపీ నుంచి తెలంగాణా వేరు పడిన పరిణామాల్లో 2014లో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రకటించారు. ఇది జరిగిన తరువాత 2015లో పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. ఆ తరువాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకున్నా టిడిపి, బిజెపి కూటమికి మద్దతుగా నిలిచింది. 2019 ఎన్నికల నాటికి జనసేన, తెలుగుదేశం పార్టీల మధ్య వైరుధ్యాలు రావడంతో ఆ రెండు పార్టీలు విడిగా పోటీకి సిద్ధపడ్డాయి, వామపక్షాలు, బిఎస్‌పితో కలిసి జనసేన ఎన్నికలకు వెళ్ళింది. కేవలం రాజోలు సీటు గెలుచుకుంది. టీడీపీ 23 సీట్లతో విపక్షానికి పరిమితమైంది. ఈ క్రమంలో ఎన్నికల అనంతర పరిణామాల్లో జనసేన బిజెపితో సహవాసం చేస్తోంది. అయితే తెలుగుదేశంతో భావసారుప్యం ఉన్నట్లుగా వ్యవహరిస్తుందనే విమర్శలను అధికార పార్టీ నుంచి ఎదుర్కొంటుంది. పవన్ కల్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగానే వ్యవహరిస్తున్నారు. టీడీపీ, జనసేన కలిసికట్టుగా ముందుకు వెళ్తాయనే ప్రచారం ఈ మధ్య రాజకీయాల్లో కొత్తగా ప్రచారంలోకి వచ్చింది. ఈ క్రమంలో చంద్రబాబు పవన్ కల్యాణ్‌తో బేటీ అయ్యారు. జనసేన పార్టీ నాయకులు నాగేంద్రబాబు, నాదెండ్ల మనోహర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మీడియాతో కలిసికట్టుగా మాట్లాడారు. చంద్రబాబు మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు నుంచి వస్తూ పవన్ ఇక్కడున్నారని తెలిసినేరుగా వచ్చానన్నారు. ముందుగా ఈ విషయం ఎవ్వరికి చెప్పలేదన్నారు. పవన్‌ను కలిసి సంఘీభావం తెలిపేందుకే వచ్చానన్నారు.

# ఖర్గేకే కాంగ్రెస్ పగ్గాలు!

ఊహాగానాలు, అంచనాలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధిష్ఠానం(సోనియా, రాహుల్) ఖర్గేకే అనుకూలమన్న ప్రచారం జరిగింది. అయితే, అధిష్ఠానం బహిరంగంగా ఎవరికీ మద్దతు ప్రకటించకుండా హుందాగా వ్యవహరించింది. అయినప్పటికీ సోనియా, రాహుల్‌ల నాయకత్వాన్ని ఆశించినవారంతా ఖర్గేకే ఓట్లు వేసినట్లుగా భావిస్తున్నారు. దాంతో, అధ్యక్షుడిగా ఖర్గే ఎన్నిక కావడం లాంఛనమేనన్న అభిప్రాయం రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతోంది. ఇంకా ఫలితాలు రాకముందే ఖర్గే తన మనసులోని మాట కూడా బయటపెట్టేసుకున్నారు.

# కుప్పకూలిన హెలికాప్టర్

దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదంలో హెలికాప్టర్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఒకరు పైలట్ కాగా, ఆరుగురు యాత్రికులు. దట్టంగా మంచు కురుస్తుండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఇతర శాఖ అధికారులు, ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఘటనా స్థలంలో గుర్తించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి హెలికాప్టర్ ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. మరోవైపు ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి జోతిరాదిత్య సింధియా విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కేంద్ర మంత్రి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# బిఎఫ్-7 కొత్త వేరియంట్

ఆ రాష్ట్రంలోని బయోటెక్నాలజీ పరిశోధక కేంద్రం ఈ వేరియంట్‌ను ఒమిక్రాన్ స్పాన్‌గా వెల్లడించింది. గతం వేరియంట్లకంటే వేగంగాను, వ్యాక్సిన్లనుసైతం తట్టుకునిమరీ సోకుతుందని కేంద్రం వెల్లడించింది. బిఎ2, బిఎ5 కంటే శక్తివంతంగాను, వేగంగాను సోకుతుందని పరిశోధకులు చెపుతున్నారు. అలాగే మహారాష్ట్రలోకూడా కొత్తవేరియంట్‌ను గుర్తించారు. ఎక్స్‌బిబిగా ఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రంలో దీనికితోడు రోజువారి కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. ఎక్స్‌బిబి వేరియంట్ కొవిడ్ వైరస్‌ను మొట్టమొదటిసారి గుర్తించడంతో కేసులు రానున్నరోజుల్లో మళ్లీపెరుగుతాయని హెచ్చరించింది. పండగసీజన్లు, శీతాకాలం కావడంతో ఈ కొత్తవేరియంట్‌కారణంగా మరింతగా కేసులు ఉధృతం అవుతాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఇప్పటికే మహారాష్ట్రలో 17.7శాతం కేసులుపెరిగాయి. ఎక్స్‌బిబి వేరియంట్ రాష్ట్రంలో గుర్తించామని, బిఎ 2.75 తరహాలోనే రోగనిరోధకశక్తిని నశింపచేస్తుందని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. బిఎ 2.3.20, బిక్యూ.1 వేరియంట్ వైరస్‌లు కూడా రాష్ట్రంలోనే వెలుగులోకి వచ్చాయి. దేశంలోనే ప్రప్రథమంగా ఎక్‌బిబి వైరస్ మహారాష్ట్రలో వెలుగుచూసినట్లు తేలింది. ఈనెల 10నుంచి 16 తేదీలమధ్యలోనే 17.17శాతం కేసులుపెరిగాయి. థాణె, రాయ్‌గడ్, ముంబయి నగరాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నట్లు వెల్లడించింది. అయితేఈ పెరుగుదల మరింత కొనసాగుతుందని వెల్లడించారు. బిఎ 2.75 ఒమిక్రాన్ సబ్ వేరియంట్ కేసులు ఈ కాలంలో కొంత తగ్గాయి. బిఎ2.75 ఒమిక్రాన్ ఉపవేరియంట్‌గా ఉంది. 95శాతంనుంచి ఇపుడు 76శాతానికితగ్గిందని హెల్త్ విభాగం హెచ్చరించింది. చిన్నపాటి ఫ్లూ వంటి లక్షణాలు కనిపించినా ప్రజలునిర్లక్ష్యంచేయవద్దని వైద్యులనుసంప్రదించాలని సూచించింది. ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారైతే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగప్రదేశాలు పర్యాటకప్రదేశాలకు వెళ్లేసమయంలో మాస్క్‌ధారణ తప్పనిసరి అని తెల్పారు. ఇన్‌ఫ్లుయేంజా తరహా అస్వస్థతతో ఉన్నవారు బయటికి రాకపోవడమే మంచిదని వైద్యఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:18/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 469496
2nd Prize Rs.7000/- 34977
3rd Prize Rs.3500/-
08886 22753 22854 40115 44158
54421 59793 74774 89087 92720
4th Prize Rs.200/-
1454 1603 2472 3867 4037 4262 5274
6263 6649 8665
5th Prize Rs.100/-
0285 0523 1368 2344 4726 4927 5093
5825 7651 8606
6th Prize Rs.50/-
0079 1567 2999 4534 5910 8264 9115
0146 1575 3035 4690 5912 8290 9151
0175 1718 3119 4736 6069 8314 9455
0269 1721 3301 4754 6165 8376 9457
0297 1896 3368 4759 6889 8418 9521
0674 2146 3375 4789 6964 8548 9654
0778 2237 3580 4930 7018 8556 9655
0793 2291 3639 5162 7033 8557 9914
1040 2442 3681 5345 7163 8635 9973
1115 2504 3695 5358 7262 8689 9990
1133 2606 3898 5429 7463 8884
1224 2698 3973 5612 7629 8924
1383 2705 4098 5750 7708 8952
1399 2800 4147 5758 8077 9035
1557 2840 4485 5830 8099 9037

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 267589
2nd Prize Rs.7000/- 33530
3rd Prize Rs.3500/-
17332 39288 55177 65939 66103
70546 72106 77886 83140 93979
4th Prize Rs.200/-
0230 1746 1776 2607 2823 4119 4744
4890 4930 7658
5th Prize Rs.100/-
0842 3702 6553 7107 8350 8838 8913
9146 9443 9705
6th Prize Rs.50/-
0083 1730 2975 4109 6397 7503 8851
0304 1784 3022 4239 6407 7596 8856
0308 1828 3109 4722 6468 7660 9060
0438 1833 3190 4792 6534 7782 9164
0584 1963 3229 5246 6669 7803 9202
0706 2065 3395 5255 6728 7816 9219
0714 2214 3424 5359 6782 7825 9403
0816 2260 3558 5364 6839 7960 9483
1036 2279 3647 5410 6885 8092 9792
1157 2522 3654 5502 7042 8236 9825
1218 2603 3706 5669 7125 8273
1347 2641 3835 5798 7243 8295
1550 2801 3846 5932 7298 8392
1562 2865 3919 6043 7341 8441
1659 2886 3967 6354 7413 8712

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:18/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 936752
2nd Prize Rs.7000/- 00845
3rd Prize Rs.3500/-
06934 11552 11577 20992 40023
45032 50503 91019 92461 99958
4th Prize Rs.200/-
0680 0748 1765 2397 3807 4951 5121
5837 5959 9603
5th Prize Rs.100/-
1452 2551 2989 5767 6307 7007 7366
8904 9799 9963
6th Prize Rs.50/-
0082 1519 2741 4040 5866 7324 9020
0233 1680 2795 4118 5910 7510 9229
0450 1689 2825 4251 6145 7650 9273
0557 1786 2873 4299 6203 7863 9319
0615 1925 2878 4423 6220 7959 9375
0779 1997 2916 4435 6242 7967 9444
0812 2305 3118 4523 6489 7973 9460
0840 2324 3121 4565 6550 8350 9698
0850 2337 3165 4816 6782 8623 9728
1151 2383 3261 4949 6791 8686 9962
1161 2388 3329 5074 6937 8780
1200 2543 3548 5177 6964 8831
1274 2604 3573 5500 6988 8905
1296 2646 3633 5653 7016 8947
1475 2666 4007 5663 7259 9004

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 192624
2nd Prize Rs.7000/- 04633
3rd Prize Rs.3500/-
12369 30140 36698 47696 51019
73273 74674 84573 88491 94839
4th Prize Rs.200/-
0357 0759 1193 2252 3438 3551 8315
8521 8617 9879
5th Prize Rs.100/-
1268 1483 3161 3632 3742 5091 5756
7084 7206 9597
6th Prize Rs.50/-
0084 2299 3610 5204 6489 7676 9104
0141 2354 3656 5260 6517 7754 9244
0225 2393 4016 5322 6567 7776 9344
0240 2469 4137 5358 6695 7825 9491
0844 2470 4149 5390 6803 7952 9598
1037 2665 4197 5543 6806 7955 9627
1129 2683 4340 5637 6947 8271 9861
1307 2763 4611 5721 6957 8278 9873
1338 3015 4612 5772 7091 8364 9899
1380 3112 4616 6046 7306 8443 9940
1498 3198 4815 6081 7332 8510
1515 3283 4949 6204 7342 8952
2048 3484 4989 6326 7379 8967
2144 3557 5073 6329 7474 8995
2205 3559 5177 6460 7509 9034

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:18/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 571648
2nd Prize Rs.7000/- 87399
3rd Prize Rs.3500/-
15052 18202 28980 54112 62954
65010 78410 83721 87078 96617
4th Prize Rs.200/-
1899 3378 3545 3798 6592 8759 8762
9178 9266 9903
5th Prize Rs.100/-
0359 2175 2567 2882 4543 4908 5822
7338 9275 9579
6th Prize Rs.50/-
0006 1049 2525 4408 6625 8555 9680
0109 1065 2693 4549 6825 8584 9731
0139 1080 2767 4952 6905 8626 9786
0150 1138 2781 5034 6923 8797 9847
0248 1246 3250 5058 6930 8954 9870
0278 1267 3252 5237 6966 8995 9878
0312 1336 3366 5298 7038 9025 9913
0330 1467 3605 5328 7045 9166 9917
0365 1525 3672 5443 7496 9211 9935
0567 1595 3694 5532 7512 9218 9943
0615 1639 3797 5671 7593 9253
0621 1693 3938 5697 7684 9446
0692 1839 4209 6167 7871 9609
0927 2050 4295 6391 8124 9627
0964 2253 4376 6411 8358 9633

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 798926
2nd Prize Rs.7000/- 50766
3rd Prize Rs.3500/-
01804 05347 14151 17376 27540
40383 50119 77259 91417 97828
4th Prize Rs.200/-
0064 0452 0743 0964 1701 3968 4949
5824 8367 8795
5th Prize Rs.100/-
0421 0514 0755 2072 5544 6337 6915
7848 7992 8118
6th Prize Rs.50/-
0055 1127 2534 4196 5065 6746 8283
0074 1276 2566 4216 5097 6756 8768
0110 1347 2842 4284 5162 6998 8875
0254 1434 2860 4305 5282 7123 8889
0351 1742 2893 4472 5399 7268 8922
0463 1860 3013 4519 5418 7414 9637
0507 1920 3175 4585 5695 7466 9671
0603 1931 3295 4630 5715 7476 9870
0614 1973 3475 4817 5910 7531 9916
0724 1994 3509 4913 6280 7795 9967
0771 2068 3523 4939 6397 7975
0966 2249 3639 4948 6470 8057
0973 2270 3719 5026 6586 8124
0993 2461 3869 5055 6637 8209
0996 2505 4025 5061 6671 8235

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:18/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 696139
2nd Prize Rs.7000/- 28140
3rd Prize Rs.3500/-
01650 05781 06685 14957 27450
30249 45720 47131 53837 55770
4th Prize Rs.200/-
1961 3239 3895 5082 5450 6261 6989
7451 9344 9468
5th Prize Rs.100/-
1393 2335 3346 3810 4698 6253 6375
6415 8242 8593
6th Prize Rs.50/-
0460 2110 3394 4514 5909 7294 9194
0501 2248 3493 4590 6024 7351 9289
0556 2397 3531 4623 6105 7378 9290
0592 2467 3535 4656 6200 7434 9291
0711 2650 3696 4727 6319 7454 9307
0812 2815 3703 5078 6351 7561 9442
0889 2875 3705 5094 6405 8012 9465
1320 2941 4011 5131 6464 8267 9688
1346 2950 4188 5158 6769 8282 9833
1347 2969 4194 5249 6817 8308 9860
1564 3045 4203 5614 7006 8441
1592 3059 4221 5620 7056 8596
1925 3116 4317 5672 7166 8663
1988 3312 4362 5676 7206 8891
2027 3331 4395 5763 7241 9191

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 571225
2nd Prize Rs.7000/- 08787
3rd Prize Rs.3500/-
06923 13792 14282 18349 52813
57771 60587 74868 91498 94697
4th Prize Rs.200/-
0608 0640 3706 3863 5919 6793 6979
7765 7797 7908
5th Prize Rs.100/-
0188 0780 1219 1567 4047 4926 5601
6127 7942 8253
6th Prize Rs.50/-
0077 1279 3187 4651 6714 7898 8910
0219 1475 3210 4667 6723 7926 8987
0432 1603 3232 4718 6727 8062 9049
0466 1915 3372 4804 6767 8151 9296
0555 1957 3445 4833 6882 8209 9411
0620 2024 3502 5255 7268 8246 9429
0625 2112 3624 5296 7277 8550 9581
0652 2261 3626 5662 7357 8558 9749
0740 2655 3632 6194 7385 8592 9921
0906 2680 3760 6341 7460 8678 9931
0909 2915 3787 6429 7542 8714
0922 2966 3877 6525 7840 8754
1028 3069 3923 6528 7857 8756
1086 3075 4075 6550 7877 8809
1087 3110 4327 6570 7886 8873

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:18/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 136824
2nd Prize Rs.7000/- 32713
3rd Prize Rs.3500/-
07986 09468 34532 43336 48246
75612 87612 87767 95663 95675
4th Prize Rs.200/-
1189 1362 2474 4055 4906 5657 5932
6407 7191 8011
5th Prize Rs.100/-
0022 0853 1286 1941 5901 6589 7269
7627 8247 9664
6th Prize Rs.50/-
0444 1873 3450 5344 7024 7922 9358
0676 1933 3603 5363 7200 8026 9488
0912 2013 3644 5416 7267 8036 9550
0917 2266 3777 5803 7289 8096 9561
0995 2322 3997 5852 7425 8198 9640
1247 2422 4299 6238 7436 8303 9665
1384 2477 4428 6295 7468 8424 9669
1497 2597 4497 6321 7475 8539 9713
1556 2683 4791 6396 7562 8565 9860
1569 2902 4836 6455 7605 8584 9929
1607 2996 4937 6479 7610 8697
1634 3017 4987 6562 7631 8711
1642 3300 5076 6610 7643 8717
1690 3405 5119 6911 7665 8812
1859 3447 5270 6957 7816 8972

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 237321
2nd Prize Rs.7000/- 43548
3rd Prize Rs.3500/-
00943 04029 24416 28258 51040
64244 73735 74915 77583 93215
4th Prize Rs.200/-
0501 0519 3979 4474 4666 6579 6929
7556 8018 8565
5th Prize Rs.100/-
1233 1337 1654 3373 4828 5473 5605
6006 8277 9522
6th Prize Rs.50/-
0079 2199 3138 4451 6433 7828 9124
0171 2509 3322 4585 6463 7883 9314
0228 2535 3400 4594 6660 7949 9465
0243 2554 3457 4705 6844 8057 9518
0617 2676 3613 4762 6871 8306 9544
0873 2682 3745 4906 6889 8354 9648
0981 2686 3768 5080 6895 8367 9699
1430 2720 3785 5191 6924 8419 9780
1623 2793 3787 5214 7055 8631 9821
1673 2798 3871 5470 7286 8708 9972
1681 2840 3922 5768 7353 8800
1708 2854 3974 5780 7375 8833
1729 2876 4192 6015 7492 8903
1791 3014 4243 6027 7499 8953
2035 3120 4286 6431 7788 9015

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:18/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 638621
2nd Prize Rs.7000/- 73253
3rd Prize Rs.3500/-
16725 27837 38145 49629 51442
62528 73628 84272 84946 95345
4th Prize Rs.200/-
1420 2599 3234 5018 7209 7808 7870
8767 9353 9786
5th Prize Rs.100/-
0586 2413 3400 6152 6403 6434 7110
8084 9315 9413
6th Prize Rs.50/-
0239 2033 3708 5418 6530 7529 9138
0346 2048 3884 5419 6559 7533 9165
0562 2057 4037 5450 6598 7553 9527
0623 2141 4121 5591 6620 7661 9537
0660 2194 4294 5699 6752 7695 9548
0968 2254 4340 5701 6768 7753 9553
1110 2300 4468 5703 6860 7895 9614
1173 2403 4492 5899 6983 7919 9775
1418 2407 4586 6059 7038 7923 9806
1657 2446 4721 6097 7066 7937 9968
1727 2565 4729 6130 7086 8292
1786 2626 4847 6135 7158 8338
1858 2976 5062 6176 7292 8525
1931 3661 5148 6197 7333 8536
1938 3701 5375 6301 7443 8853

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 126207
2nd Prize Rs.7000/- 37745
3rd Prize Rs.3500/-
15616 26315 37258 48820 59832
61424 72581 83704 94137 94721
4th Prize Rs.200/-
0370 1276 2089 2168 3729 5139 5512
5634 5834 5836
5th Prize Rs.100/-
1158 1280 2492 3819 4066 4371 4806
6179 7280 8868
6th Prize Rs.50/-
0019 1426 2686 5284 6466 7211 8941
0029 1435 2784 5316 6492 7260 9017
0036 1514 3259 5404 6568 7661 9023
0052 1706 3456 5560 6576 7749 9101
0223 2029 3942 5620 6645 7752 9338
0563 2048 4034 5776 6665 7982 9657
0577 2222 4116 5785 6691 8064 9734
0609 2258 4186 5854 6752 8097 9774
0709 2323 4530 5916 6754 8224 9836
0742 2398 4715 6036 6886 8356 9999
0782 2427 4719 6041 6921 8398
0920 2452 4764 6066 6952 8459
1186 2562 4815 6150 6987 8462
1254 2624 4974 6299 7032 8679
1414 2628 5254 6366 7103 8935

## వారం - వర్జ్యం

**19-10-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
నవమి ఉ.11-16; పుష్యమి ఉ.06-30
వర్జ్యం రా.08-34 ల 10-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.
**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.
**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.
**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.
**సింహం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. సాహితీ సభలు వాయిదా.
**కన్య:** చిరకాల కోరిక తీరుతుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన ప్రాప్తి.
**తుల:** వ్యవసాయ భూమి కొనుగోలు. అకారణంగా మానసిక ఒత్తిడికి గురవుతారు.
**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.
**ధనుస్సు:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వ్యాపారులకు యథాతథం.
**మకరం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.
**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ఖర్చులు పెరుగుతాయి.
**మీనం:** శుభ వార్తలు వింటారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.04 కోట్లు
మరణాలు-65.73 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 1537
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 76
మృతులు -0

## పశ్చిమ రష్యాలో పూర్తి గ్రహణం



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** దేశంలో పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుందని తమిళనాడు ప్రభుత్వ శాస్త్రవిజ్ఞాన కేంద్రం ప్రకటించింది. ఈనెల 25న సాయంత్రం 5.14 గంటలకు ప్రారంభం అయి 5.44 గంటలకు ముగుస్తుందని వెల్లడించింది. పశ్చిమ రష్యా, కజకిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తుందని కేంద్రం వివరించింది. చెన్నైలో పాక్షిక గ్రహణం వీక్షించవచ్చని, తక్కువ దృశ్య మానంతో సాయంత్రం 5.14 గంటలకు ప్రారంభమై 5.44 గంటలకు ముగుస్తుందని వెల్లడించింది. రష్యా కజకిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో 80శాతం దృశ్యవీక్షకు అవకాశం ఉంటుందని, ఐరోపా, ఉత్తర ఆఫ్రికా మధ్యప్రాచ్యదేశాలు, ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో పాక్షిక గ్రహణం కనిపిస్తుందని శాస్త్రవిజ్ఞానకేంద్రం తెలిపింది. కంటి రక్షణలేకుండా పాక్షిక లేదా కంకణాకార గ్రహణసమయంలో సూర్యుడిని నేరుగా చూడటం సురక్షితం కాదని సూర్యగ్రహణం గాగుల్స్ లేదా వెల్డర్ గ్లాసెస్(షేడ్‌నంబర్14) ఉపయోగించి కొన్ని సెకన్లపాటు గ్రహణం వీక్షించవచ్చని సూచనలుచేసింది. ముందు జాగ్రత్తలు లేకుండా సూర్య గ్రహణం వీక్షిస్తే శాశ్వత కంటిగాయం లేదా కంటిచూపు కోల్పోతారని వెల్లడించింది.

# 25న పాక్షిక సూర్యగ్రహణం

**భారత్‌లో గ్రహణ సమయం**

**సాయంత్రం గం. 4.29 నుంచి గం. 5.42 వరకు**

**ఇటువంటి పాక్షిక గ్రహణం మళ్లీ 2032లోనే**

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఈ నెల 25న అరుదైన పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడనుంది. దీపావళి పండగ రోజున సూర్యగ్రహణం ఏర్పడటం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇటువంటి పాక్షిక సూర్యగ్రహణం మళ్లీ 2032లోనే ఏర్పడనుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య భాగం, యూరప్‌లోని అనేక దేశాలు, ఆసియాలోని నైరుతి భాగం, అట్లాంటిక్‌లో కూడా కనిపించనుంది. అక్కడి దేశాల్లో ఉదయం 8.58 గంటలకే గ్రహణం ఏర్పడనుండగా మధ్యాహ్నం 1.02 గంటలకు ముగుస్తుంది. భారత్‌లో మాత్రం సాయంత్రం 4.29 గంటల నుంచి 5.42 గంటల వరకు గ్రహణం కనిపించనుంది. భారత్‌లో ఢిల్లీలో కొంత ఎక్కువగా ఇతర ప్రాంతాల్లో ఓ మోస్తరుగా కనిపించనుంది. కళ్లకు రక్షణనిచ్చే సాధనాలతో గ్రహణాన్ని చూడవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. చంద్రుడు సూర్యుడికి అభిముఖంగా వెళ్లినపుడు సూర్యగ్రహణం ఏర్పడుతుండడం తెలిసిందే. ఈ సమయంలో సూర్యుడి కిరణాలు భూమిపై పడకుండా చంద్రుడు అడ్డుపడతాడు. భూమికి, సూర్యుడికి మధ్య కక్ష్యలోకి చంద్రుడు ప్రవేశించినపుడు ఇటువంటి అరుదైన దృశ్యం ఏర్పడుతుంది. సూర్యుడు, చంద్రుడు, భూమి సరిగ్గా ఒకే కక్ష్యలో లేనప్పుడు, సూర్యుడి ఉపరితలంలో కొంతభాగం చీకటిగా మారినప్పుడు పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడుతుంది. కాగా ఈ పాక్షిక సూర్యగ్రహణంలో ఆరంభం, గరిష్టం, ముగింపు అని మూడు భాగాలుంటాయి. ఆరంభంలో చంద్రుడు సూర్యుడి డిస్క్‌లోకి ప్రవేశిస్తాడు. ఆ తరువాత సూర్యుడిలో అధిక భాగాన్ని కప్పేస్తాడు. దీని అనంతరం క్రమంగా పక్కకు జరుగుతాడు. దీపావళినాటి పాక్షిక సూర్యగ్రహణం కాగా దీపావళి పండగనాడు కనిపించనున్న పాక్షిక సూర్యగ్రహణం 2025లో ఏర్పడనున్నా ఇది భారత్‌లో కనిపించదు. 2032 నవంబరు మూడవ తేదీన ఏర్పడనున్న పాక్షిక సూర్యగ్రహణం భారత్‌లో కనువిందు చేయనుంది.

**తులా రాశిపై ప్రభావం చూపనున్న గ్రహణం**

**సోమవారమే దీపావళి పండగ చేసుకోవాలి**

ఇదిలా ఉండగా దీపావళినాటి సూర్యగ్రహణం తులారాశి వారిపై ప్రభావం చూపనుందని ప్రముఖ ఆగమ పండితుడు శేషం రామచంద్రాచార్య తెలిపారు. పాక్షిక సూర్యగ్రహణ సమయం ఈ రాశి వారికి అనుకూలంగా లేదని ఆయన వెల్లడించారు. గ్రహణ సమయంలో సూర్యుడు తులారాశిలో ఉంటాడని, ఈ సమయంలో ఈ రాశి వారు పూజలు చేయడం మంచిదని ఆయన తెలిపారు. కాగా ఈ గ్రహణం సందర్భంగా 12 గంటల ముందే సూతకాలం ప్రారంభమవుతుందని, గ్రహణం వీడిన తరువాత సూతకం ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని రామచంద్రాచార్య తెలిపారు. గ్రహణ సమయంలో సూర్యభగవానుడికి అంకితమైన మంత్రాలను పఠించాలని ఆయన కోరారు. గ్రహణం రోజున ఉదయం ఎనిమిది గంటలలోపే పూజాధికాలు పూర్తి చేయాలని, ఆ తరువాత ఇళ్లలోని పూజాగృహాలను మూసివేయాలని, గ్రహణం ముగిసిన గంట తరువాత శుద్ధిచేసి, తిరిగి పూజాధికాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. కాగా దీపావళి రోజున పాక్షిక సూర్యగ్రహణం ఏర్పడనుండడంతో ఒకరోజు ముందుగా అంటే సోమవారం ఉదయమే దీపావళి పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు.

### కెవైసి చేయక 2.5 కోట్ల రైతులకు అందని

## పిఎం కిసాన్ పెట్టుబడి సాయం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కేవైసీ చేయకపోవడంతో దేశవ్యాప్తంగా దాదాపు 2.5 కోట్లమంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద పంటల సాయం పెట్టుబడి సాయం అందకుండా పోయింది. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం కింద ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున కేంద్రం పెట్టుబడి సాయాన్ని రైతులకు అందిస్తోంది. ఈ సాయం విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ 11 విడతలుగా అందించిన ఈ పెట్టుబడి సాయం కింద 2 లక్షల కోట్ల రూపాయలకుపైగా నిధులు విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే 12వ విడతగా ఈ నెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 16 వేల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేశారు. పిఎం కిసాన్ పథకం అమల్లో మోసాలు జరుగుతున్నందున దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ కేవైసీని తప్పనిసరి చేసింది. కానీ ఈ కేవైసీని పూర్తిచేయడంలో కోట్లాది మంది రైతులు అయోమయానికి గురయ్యారు. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు 2.5 కోట్ల మంది రైతుల ఖాతాల్లో 2 వేల రూపాయల చొప్పున నిధులు జమకాలేదు. అదే 11వ విడతగా దేశవ్యాప్తంగా 21 వేల కోట్ల రూపాయలకుపైగా రైతుల ఖాతాల్లో కేంద్రం నిధులు జమ చేయగా, కేవైసీ చేయని కారణంగా ఈసారి 5వేల కోట్ల రూపాయలు రైతులకు అందలేదు.

## ప్రధాని మోడీకి నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందే

### మంత్రి కెటిఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్



**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కరోనా టీకా విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చేసిన కృషి, తీసుకున్న చొరవ, భారతీయులతో పాటు యావత్ ప్రపంచానికి బాగా తెలుసునని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ వివిధ రంగాల్లో అపారమైన తెలివి తేటలు ప్రదర్శిస్తున్నందుకుగానూ నోబెల్ బహుమతి ఇవ్వాల్సిందేనన్నారు. అంతకుముందు ప్రధానికి నోబెల్ బహుమతి ఇవ్వాలంటూ మంత్రి కెటిఆర్ సెటైర్లు వేశారు. దానికి కౌంటర్‌గా కెసిఆర్‌కే నోబుల్ బహుమతులు ఇవ్వాలంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కరోనా చికిత్సకు పారసిటమాల్ వేసుకుంటే సరిపోతుందన్నందుకు వైద్య రంగంలో కెసిఆర్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలన్నారు. అబద్దాలు, అవినీతి ఇలా వివిధ రంగాలకు గానూ, నోబెల్ బహుమతి తీసుకునే అర్హత కెసిఆర్‌కే ఉందని కిషన్‌రెడ్డి తన ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## తేజస్వీయాదవ్ బెయిల్ రద్దుకు ఢిల్లీ కోర్టు తిరస్కృతి



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆర్‌జెడి నాయకుడు బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్‌కు మంజూరుచేసిన బెయిల్‌నురద్దుచేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీకోర్టు మంగళవారం తిరస్కరించింది. ఐఆర్‌సిటిసి కుంభ కోణానికి సంబంధించినకేసులో తేజస్వి బెయిల్‌పై ఉన్న సంగతి తెలిసిందే. ప్రత్యేక జడ్జి గీతాంజలి గోయల్ బెయిల్‌పై తన ఉత్తర్వులు జారీచేస్తూ తేజస్విని మరింత అప్రమత్తంగా ఉండాలని, పదజాలం సవ్యరీతిలో ఉండాలని హెచ్చరించారు. సిబిఐ ఇటీవలే మీడియా సమావేశం నిర్వహించి తేజస్వీయాదవ్ చట్టపరమైన విధానాన్ని ఉల్లంఘిస్తున్నారని, సిబిఐ విచారణను కూడా తప్పుపడుతున్నారని ఆరోపించింది. ఆయనకు ఇచ్చిన స్వేచ్ఛను ఉల్లంఘించి వ్యవహ రించారన్నారు. తనకు మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వుల్లో పొందుపరిచిన నిబంధనలను ఎక్కడా తాను ఉల్లంఘించలేదని తేజస్వి వాదించారు. తాను ప్రతిపక్షంలో ఉన్న నాయకుడినని ఎక్కడ తప్పులు జరిగినా ఎత్తిచూపించడం నా విధి అని ఆయన పేర్కొన్నారు. సిబిఐ, ఇడి సంస్థలను ప్రస్తుత ప్రభుత్వం దుర్వినియోగంచేస్తోందని అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే భావనలో ఉన్నాయని అన్నారు. బెయిల్ తిరస్కృతికి సంబంధించిన సమగ్ర ఉత్తర్వులు మళ్లీ విడుదలవుతాయనిన్యాయమూర్తి వెల్లడించారు. 2018 అక్టోబరులోనే కోర్టు తేజస్వికి బెయిల్‌మంజూరుచేసింది. తనకు జారీ అయిన సమన్లను స్వీకరించి హాజరైన తర్వాత తేజస్వి బెయిల్‌కోసం వేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు బెయిల్‌మంజూరుచేసింది.

### భారత్ జోడో పోస్టర్లు తొలగిస్తున్నారంటూ

## జిహెచ్‌ఎంసి కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతల ధర్నా

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా నగర వ్యాప్తంగా కాంగ్రెస్ పోస్టర్లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది. అయితే పోస్టర్లు, ఫ్లెక్సీలను జిహెచ్‌ఎంసి అధికారులు తొలగిస్తున్నారు. రాజకీయ దురుద్యేశ్యంతో తొలగిస్తున్నారని ఆరోపిస్తూ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ఆధ్వర్యంలో నేతలు ధర్నా చేపట్టారు. తమ పార్టీ అగ్రనేత నగరంలో భారత్ జోడో యాత్ర చేస్తున్న సందర్భంగా తాము ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫెక్సీలను రాజకీయ దురుద్దేశ్యంతోనే తొలగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణు, రోహిన్‌రెడ్డి, సోహైల్‌లు పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధికారులు ఫెక్సీలు తొలగించమని హామి ఇవ్వడంతో ధర్నాను నేతలు విరమించారు.

### వైఎస్ వివేకా హత్య కేసు

## సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ

**సునీతారెడ్డి చెబుతున్నవన్నీ నిజాలే: సిబిఐ**

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలన్న పిటిషన్‌పై సిబిఐ మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి వివేకా నంద రెడ్డి కుమార్తె సునితా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ బుధవారం నాడు సుప్రీం కోర్టులో విచారణకు రానుండడంతో సిబిఐ అధికారులు ఒకరోజు ముందుగా కౌంటర్ దాఖలు చేశారు.

కాగా సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. తన తండ్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సునితా రెడ్డి సుప్రీం కోర్టుకు వెల్లడించిన వివరాలన్నీ నిజాలేనని సిబిఐ ఈ సందర్భంగా పేర్కొంది. ఈ కేసులో విచారణాధికారిపైనే నిందితులు కేసులు పెట్టారని, సిబిఐ తనపై ఒత్తిడి చేసి 164 స్టేట్‌మెంట్ అడిగారని స్థానిక పోలీసు అధికారి శంకరయ్య లేఖ రాశారని, ఇదే సమయంలో శంకరయ్యకు పదోన్నతి కల్పించడం అంతా ఒక పద్ధతి ప్రకారం జరిగినట్లుగా వుందని సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌లో వుంది. ఈ కేసును మొదటగా విచారించిన రాష్ట్ర పోలీసులు, నిందితులతో కుమ్మక్కయ్యారని, ఈ క్రమంలోనే కేసు విచా రణ ఉద్దేశపూర్వకం గానే జాప్యం అవుతుందని సిబిఐ పేర్కొంది. నిందితులు చెప్పినట్లుగానే స్థానిక పోలీసులు వ్యవహరించారని సిబిఐ వెల్లడించింది.

ఈ క్రమంలోనే తన తండ్రి హత్యపై స్థానిక పోలీసుల విచారణపై మొదటి నుంచి అనుమానాలు వ్యక్తం చేస్తూ వచ్చిన వై.ఎస్ వివేకా తనయ సునితా రెడ్డి ఈ కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీం కోర్టును కోరిందని సిబిఐ తెలిపింది. ఈ కేసుపై బుధవారం విచారణ జరగనుంది.

## నవంబర్ 3 నుంచి ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం క్లాసులు

- నెలాఖరుతో ముగియనున్న ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్
- 21 నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరం క్లాసులను నవంబర్ 3 నుంచి ప్రారంభించనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మొదటి విడత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను పూర్తి చేయగా.. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల కేటాయింపు చేయగా.. మంగళవారంతో సెల్ఫ్ రిపోర్టింగ్ సమయం ముగిసింది. దీంతో ఈ నెల 21 నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు ఎంసెట్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రకటించారు. రాష్ట్రంలో 16 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా.. వాటిలో 4845 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1460 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక 159 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 72,031 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 177 కాలేజీల్లో 78,336 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో మొదటి ఫేజ్‌లో సీట్ల కేటాయింపు అనంతరం 42,998 మంది కాలేజీల్లో చేరారు. దీంతో సెకండ్ ఫేజ్‌లో ఖాళీగా ఉన్న 35,338 సీట్లలో 21,136 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారు సీటు పొందిన కాలేజీల్లో మంగళవారం వరకు చేరడానికి అవకాశం కల్పించారు. దీంతో ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను ఈ నెల 21 నుంచి ప్రారంభించనున్నారు. 26న సీట్ల కేటాయింపు చేసి.. 28 వరకు సీటు పొందిన కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. మొత్తంగా అన్ని ఫేజ్‌ల్లో సీట్లు పొందిన విద్యార్థులందరూ ఈ నెలఖరు నాటికి నేరుగా కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించి.. నవంబర్ 3 నుంచి 2022-23 విద్యా సంవత్సరంకు సంబంధించిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించడానికి విద్యా శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ఆలస్యం కాకుండా ఉండటం కోసం నవంబర్ 3 నుంచి క్లాసులను ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది.

### డ్రగ్స్ మాఫియా కట్టడికి

## సమగ్ర ప్రణాళిక అమలుచేయాలి

### కేంద్రానికి సుప్రీం సూచనలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** మాదకద్రవ్యాల అక్రమరవాణా, విక్రయం, వినియోగం సమాజానికి చీడగా పరిణమించాయని సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలుచేసింది. ఎన్‌ఐఎ, డిఆర్‌ఐ సంస్థల అధికారులు ఈ మత్తు ఉత్పత్తులను కట్టడి చేసేందుకు సరైన ప్రణాళికలు నిర్వచించాలని, లొసుగులను కట్టడిచేసేందుకు అవసరమైన యంత్రాంగం ఏర్పాటుచేయాలని సుప్రీం వ్యాఖ్యానించింది. అంతేకాకుండా నార్కో టెర్రర్ కోణంనుంచి కూడా చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈపరిస్థితినుంచి అధిగమించేం దుకు ఎమికస్ క్యూరి సభ్యులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని అమలుచేసేందుకు సూచించాలని అందుకు అనుగుణంగా తాము ఉత్తర్వులు జారీచేసేందుకు వీలవుతుందని చీఫ్‌జస్టిస్ యుయులలిత్ అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికి బెంచ్ సూచనలుచేసింది. ఈ కేసులో కోర్టు అమికస్ క్యూరిగా న్యాయవాది సోయిబ్ ఆలమ్ వ్యవహరిస్తున్నారు. డార్క్ వెబ్‌లను ఉపయోగించి డ్రగ్‌డీల్స్ చేస్తున్నారన్నారు. కొరియర్, పోస్టల్ సేవలను కూడా ఇందుకు వినియోగించుకుంటున్నట్లు తేల్చారు. పంపిణీ నెట్‌వర్క్‌లు కూడా శక్తివంతంగా ఉన్నాయని, సుమారు 30వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలను ఇటీవలికాలంలో పట్టుకున్నట్లు అదనపు సొలిసిటర్‌జనరల్ చెప్పారు. ముంద్రా ఎయిర్‌పోర్టులో పట్టుకున్న భారీ డ్రగ్స్‌ను కూడా ఈ సందర్భంగా ఉదహరించారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఐక్యరాజ్యసమితి డ్రగ్స్, క్రైమ్ విభాగం, కాగ్, ఎయిమ్స్ విభాగాలుకూడా మత్తు సేవిస్తున్న జనాభా రెట్టింపు అవుతోందని వెల్లడించాయని గుర్తుచేసారు. ఐశ్వర్యభాటి, ఆలమ్‌లు సమిష్టిగా కూర్చుని ఒక ప్రత్యేక ప్రణాళికను సూచనలు అందచేయాలని సూచించిన ధర్మాసనం విచారణను ఐదువారాలకు వాయిదావేసింది. దేశంలోని అనేక హైకోర్టులు కూడా సమాజంలో డ్రగ్‌ఖమాఫియా వ్యాప్తిపై తీవ్రస్థాయి ఆదేశాలు జారీచేసాయి. హేయకరమైన నేరాలకు పాల్పడేందుకు ఈ మత్తుపదార్థాలు ఎంతో ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో తమిళనాడు హైకోర్టు, కేరళ హైకోర్టుల్లోకూడా డ్రగ్‌మాఫియా ఆరాచకంపై తీవ్రస్థాయి హెచ్చరికలు చేసాయి.

# ముగ్గురిని మింగిన పిడుగులు

**మృతుల్లో ఇద్దరు రైతులు, ఒకరు కూలీ**

**అకాలవర్షాలతో ఆవిరవుతున్న ప్రాణాలు**

**ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్ :** అకాలవర్షాలు అపై ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులకు రైతుల ప్రాణాలు పోతున్నాయి. మంగళవారం జిల్లాలోని అనేక చోట్ల పడిన పిడుగులకు ముగ్గురు దుర్మణం చెందారు. ఈ అకాలవర్షాలు పంటను నష్ట పర్చడమే గాక పంటపై ఆదారపడిన రైతుల ప్రాణాలు కూడా తీస్తున్నాయి. కొరివి మండలం మొగిలిచర్ల శివారు జగ్లతండాకు చెందిన భూక్యఉస్సేన్ (38) నిరుపతోటలో అరక దున్న తుండగా( తోటలో పాటు చేస్తుండగా ) ఒక్కసారిగా వర్షం రావడంతో ఉరిమి రైతు నెత్తిమీద పిడుగు పడటంతో అరైతు అక్కడిక్కడే మృతి చెందాడు.మృతునికి బార్య ఇద్దరు పిల్లలు. గుడూరు మండలంలోని లక్ష్మీపురంకు చెందిన తేజావత్ మల్సూర్(55) కుటంబ సభ్యులతో కలిసి నిరుప తోటలో కలుపు తీస్తుండగా బారివర్షం రావడంతో సమీపంలో ఉన్న టేకు చెట్టుకిందకు పోయి నిలబడగా పిడుగు పడి దుర్మణం చెందాడు. మృతుడికి బార్య ముగ్గురు పిల్లలు. బయ్యారం మండలంలోని కోటగడ్డ గ్రామానికి చెందిన మెస్సు కిరణ్ (24) గ్రామంలోని జంగిలి గొడ్లను (పశువులను) కాస్తూ కుటంబాన్ని పోషిస్తున్నాడు. పశువులను ఊరుకు సమీపంలోని అడవికి తోలుకుని పోగా బారిగా వాన రావడంతో బయ్యారం పెద్దచెరువు కట్టవద్ద చెట్టుకింద నిలబడగా ఉరుములతో ఒక్కసారిగా పిడుగు పడటంతో అచెట్టుకిందనే చనిపొయ్యాడు. కిరణ్ పైననే అదారపడి అకుటుంబం జీవనం సాగుతున్నది. మృతుడికి తల్లిదండ్రులు ఇద్దరు చెల్లెలు ఉన్నారు. అదికారులు ఉరుములు వచ్చినప్పుడు ఏలాంటి విదానాలు అమలు చెయ్యాలో అనేదానిపై ప్రజల్లో అవగహన కల్పించడంలో విఫల మవుతున్న కారణంగానే రైతులు పిడుగుపాటుకు బలవుతున్నారు,ఇప్పటికైనా ప్రభుత్వం ముందస్తుగా ప్రదానంగా రైతులతో పాటు రోజువారిగా పనులకు వెళ్లెవారికి పిడుగుల సమయంలో ఊరుబయట ఉన్న సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డుల వారిగా అవగహన కల్పిస్తే పిడుగుల సమయంలో పిడుగుల బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది.

**మృతుల కుటంబాలను అదుకోవాలి**

పిడుగుపాటుకు మృతి చెందిన కుటంబాలను ప్రభుత్వం అదుకోవాలని సిపిఐ జిల్లాకార్యదర్శి విజయ్‌సారథి, సిపిఎం జిల్లాకార్యదర్శి సాదులశ్రీను, న్యూడెమోక్రసి రాష్ట్రనాయకులు మండలవెంకన్న, ప్రజాపంథా జిల్లాకార్యదర్శి చిన్న చంద్రన్నలు డిమాండ్ చేశారు.

## త్వరలో బ్యాంకుల పనిదినాల్లో మార్పు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా త్వరలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని బ్యాంకుల పనిదినాల్లో మార్పులు రానున్నాయి. ప్రస్తుతం వారానికి 6 రోజులు పనిచేస్తున్న ఉద్యోగులు ఇకపై 5 రోజులు మాత్రమే పనిచేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) కొన్ని ప్రతిపాదనలు చేసి రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. బ్యాంకు ఉద్యోగులు వారానికి ప్రస్తుతం పనిచేస్తున్న 6 రోజుల విధులను 5 రోజులకు కుదించాలని ప్రతిపాదించింది. ఇప్పటికే ఈ 5 రోజుల పనివిధానం ప్రభుత్వ రంగంలోని జీవిత బీమా సంస్థలో అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకుల పనిదినాల్లో కూడా జీవిత బీమా మాదిరిగా మార్చాలని సూచించింది. అయితే ఇందుకుగాను అదే సమయంలో బ్యాంకులో విధులు నిర్వర్తించే సమయానికి అరగంట అదనంగా పనిచేసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొంది. బ్యాంకు ఉద్యోగుల సంఘం పేర్కొన్న వివరాల ప్రకారం ప్రతిపాదిత పని గంటలు ఉదయం 9.45 గంటల నుండి సాయంత్రం 4.45 గంటల వరకూ ఉండేలా చూడాలి. బ్యాంకుల లావాదేవీ సమయం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ, మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకూ సవరించాలి. అలాగే నగదురహిత లావాదేవీలు మధ్యాహ్నం 3,30 గంటల నుండి సాయంత్రం 4,45 గంటల వరకూ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏఐబీఈఏ ప్రతిపాదించింది. దీన్ని రిజర్వ్ బ్యాంక్ అంగీకరించే దిశగా ఆలోచన చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి.

### బిల్కిస్ బానోస్ నిందితుల విషయంలో బిజెపి చర్యలు నీచాతినీచం: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిల్కిస్ బానోస్ అత్యాచార నిందితులను కేంద్ర ప్రభుత్వమే విడుదల చేయించిందన్న వార్తలపై మంత్రి కెటిఆర్ స్పందించారు. ఇదొక షాకింగ్ విషయం అన్నారు. బిజెపి రాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చాలా చవకబారు చర్య అన్నారు. రేపిస్టులు, పసివాళ్లు చంపే దుర్మార్గులను కేవలం రాజకీయ లబ్ధి కోసం విడుదల చేయడం అనేది. బిజెపికి నీచమైన విలువలు ఉన్నాయి కదా, ఈ పని మాత్రం నీచాతినీచం అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. నెటిజన్లు మంత్రి కెటిఆర్ మాటలతో ఏకీభవిస్తున్నారు.



పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

## వేములవాడ రాజన్న సేవలో ఆర్టీసి ఎండి సజ్జనార్

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామిని ఆర్టీసి ఎండీ సజ్జనార్ మంగళవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్‌కు రాగానే జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, డీఎస్పీ నాగేంద్రచారి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించి గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణ మండపంలో సజ్జనార్‌కు అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయంలోని నిత్య కళ్యాణంలో దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ సీఐ వెంకటేష్, ఆర్టీసీ అధికారులు, ఆలయ అధికారులు ఉన్నారు.

## చేసిన తప్పులకు క్షమించాలి

### ఇప్పటికే సరిచేసుకున్నాం : బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్

**లండన్, అక్టోబరు 18 :** తన ప్రభుత్వం చేసిన తప్పులకు తనను క్షమించాలని, తానే బాధ్యత తీసుకుంటానని బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ తెలిపారు. అధికారం చేపట్టిన తర్వాత ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడటంతో సొంత పార్టీ సభ్యుల నుంచే ఆమె పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నెల 24 లోగానే ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు అధికార కన్జర్వేటివ్ పార్టీకి చెందిన 100మంది ఎంపీలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె ఓ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. తాను ఎక్కడికీ వెళ్లడంలేదని, కన్జర్వేటివ్ పార్టీ నేతగానే కొనసాగగలనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల లిజ్‌ట్రస్ ప్రకటించిన మినీ బడ్జెట్‌లో సామాన్య ప్రజలతోపాటు ధనిక వర్గాలకు ఇంధన రాయితీ ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని సొంత పార్టీ ఎంపీలే ధ్వజమెత్తారు. దాంతో, ఆమె దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. తాను తప్పులు చేశానని అంగీకరించారు. అయితే, తాను ఇప్పటికే ఆ తప్పులను సరిచేసుకున్నానంటూ లిజ్‌ట్రస్ వివరణ ఇచ్చారు. ఆర్థిక స్థిరత్వం, క్రమశిక్షణను పునరుద్ధరించామన్నారు. అయితే, తాను ఇప్పటికీ తక్కువ పన్నుల వ్యవస్థలోనే అధిక వృద్ధి సాధ్యమని నమ్ముతున్నట్లు లిజ్‌ట్రస్ పునరుద్ఘాటించారు. 2019 మేనిఫెస్టో ఆధారంగా తాము ఎన్నికయ్యామని గుర్తుచేస్తూ..అప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి ఉందన్నారు. ధనికులకు పన్నుల రాయితీలను ఉపసంహరిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. అందుకోసం ఆర్థికమంత్రిని కూడా మార్చినట్లు ఆమె తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
సంక్షిప్త టెండరు ప్రకటన
Rc.No.4765/2022/S3/RS, తేది: 18.10.2022
రాజన్న సిరిసిల్ల జిల్లాలో నర్సరీల పెంపకం మరియు వాటి మార్పు కొరకు వివిధ బ్యాగ్ సైజ్‌ల వస్త్ర సంబంధిత పాలిథిన్ సంచుల సరఫరాకు, సంస్థల నుండి వ్యక్తిగత సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. 1) టెండరు డాక్యుమెంట్లు 29.10.2022న లేదా ముందుగా ఏ పని రోజునైనా పొందవచ్చును, 2) DD రూపంలో బయానాతోసహా టెండర్ ఫారాలు స్వీకరణకు చివరి తేది: 29.10.2022 మ.2.00 గం. వరకు, 3) సీల్డు టెండర్లు తెరుచు తేది: 29.10.2022 మ.3.00 గం. వద్ద.
సం/- జిల్లా అటవీ శాఖాధికారి, రాజన్న సిరిసిల్ల మరియు కరీంనగర్
DIPR.No.1942-DP/CL/Advt/1/2022-23, తేది: 18.10.2022

వార్త

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

–థామస్ జఫర్సన్

# యువతపై 'మాదక' వలయం


దేశంలో అదుపులేకుండా పెరుగుతున్న మాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, వినియోగం ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. ఒకనాడు కేవలం నగరాలకే పరిమితమైన ఈ విష సంస్కృతి ఇప్పుడు పొగమంచులా పట్టణాలకు, గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. భారతదేశ జనాభాలోదాదాపు ఐదు శాతం మత్తుమందులకు బానిస అయ్యారనే వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. మత్తువ్యాపారం ఇప్పటి కిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగు తున్నది. యేడాదియేడాదికి ఇది పెరిగిపోతున్నది. ప్రమాదకర పరిస్థితులను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వయంత్రాంగం కంటితుడుపు దాడులతో చేతులు దులుపుకుంటున్నది. మాదకద్రవ్యాలపై కొన్ని పాశ్చాత్య దేశాలు యుద్ధమే చేస్తుంటే మన దేశంలో ఆ పరిస్థితి ఏమాత్రం కన్పించడంలేదు. ఎలా నిరోధించాలో స్పష్టంగా తెలిసినా ఈ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసికోరల్లో చతికిల పడుతున్నాడు. మనదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఈ మత్తుసామ్రాజ్యం విస్తరించిపోతున్నది. కేంద్ర సామాజిక, న్యాయ సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థ నేషనల్ డ్రగ్స్ డిపెడెన్లేన్స్ సెంటర్ సంయుక్తంగా చేసిన సర్వేలో అనేక విస్తుపోయే వాస్తవాలు ఇటీవల వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా నూట ఎనభైఆరు జిల్లాల్లో దాదాపు రెండు లక్షలకుపైగా ఇళ్లల్లో నాలుగు లక్షల డెబ్బైవేల మందిని పైగా కలుసుకుని వివరాలు సేకరించారు. మత్తుమందుల వినియోగంలో క్షేత్రస్థాయిలో ఇంతటిసమగ్రంగా పరిశీలన గతంలో ఎప్పుడూ జరగలేదనే చెప్పొచ్చు. దేశజనాభాలో 2.8శాతంగంజాయి, రెండు శాతం ఓపియం వంటి నల్లమందు, హెరాయిన్ వంటి మత్తుమందులు వాడుతున్నట్లు సర్వేలో బయటపడింది. కొద్దిమంది మాత్రమే రసాయనాలతో కూడిన మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు వెల్లడయింది. ఇప్పుడు ఇక గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింది. అటు రసాయనిక మాదకద్రవ్యాల ఉత్పత్తి నేరుగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఖరీదైన మత్తుమందులు ముఖ్యంగా యువతను మత్తుకోరల్లో విలవిల్లాడిస్తు న్నాయి. దేశంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో భారీగా వినియోగం, ఉత్పత్తి జరుగుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉన్న అడవుల్లో భారీస్థాయిలో గంజాయి సాగు జరుగుతుంది. ఈ విషయం ఇటు అధికారులకు, అటు పాలకులకు తెలిసినా భౌగోళిక పరిస్థితుల కారణంగా అడ్డుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతాల్లో పండే గంజాయి భారతదేశం మొత్తానికి ఎగుమతి అవుతున్నది. ముంబయి నుంచి జలమార్గంలో విదేశాలకు కూడా సరఫరా అవుతున్నట్లు ఇటీవల పట్టుబడుతున్న కేసులు వెల్లడిస్తున్నాయి. అమెరికా తర్వాత గంజాయిని అత్యధికంగా భారతదేశంలోనే స్వాధీనం చేసుకుంటున్నారు. యాంపిటమైన్ టైప్ స్టిమ్యూలెన్స్ తరహా రసాయనిక మందుల తయారీలో ఆసియాఖండం మొత్తంమీద మయన్మార్, ఇండియాలోనే అత్యధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. ఔషధతయారీ పరిశ్రమకు కేంద్రంగా మారిన హైదరాబాద్‌లో చాపకింద నీరులా ఎటిఎస్‌తరహా మత్తుమందుల ఉత్పత్తి విస్తరిస్తున్నది. మూతబడ్డ ఔషధ పరిశ్రమలను లీజుకు తీసుకొని కొంతమంది మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే వ్యాపారం చేస్తున్నారు. హైదరాబాద్ నగర శివారులో ఇలాంటి పరిశ్రమ ఒకటి పట్టుబడింది. ఆ పరిశ్రమ నుంచి ఆసియా దేశాలకు ఈ మత్తుమందును ఎగుమతి చేస్తున్న విషయం కూడా వెలుగు చూసింది. నాచారం పారిశ్రామిక వాడలో కూడా ఇలాంటి పరిశ్రమను కొనుగొన్నారు. ఇక విదేశాల నుంచి వస్తున్న కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటివి పెద్ద ఎత్తున పట్టుబడుతున్నాయి. మొన్న జలమార్గంలోవస్తున్న పన్నెండువందల కోట్ల విలువైన మత్తుమందులు ఆకస్మిక దాడుల్లో కొనుగొన్నారు. మంగళవారం పంజాబ్‌లో రెండున్నర కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ప్రతి రోజూ దేశంలో ఎక్కడో దగ్గర వందలాది కోట్ల విలువైన ఈ మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అధికారవర్గాలే చెప్తున్నాయి. ఈ పట్టుబడిన కేసుల్లో కూడా నేరస్తులు జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులు, చట్టాలు, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. చాలా కేసులు వీగిపోతుండడం కూడా ఇందుకు కారణం. ఈ వ్యాపారం, వాడకం ఏరూపంలో ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు. ఇప్పుడు ఈరక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాఠశాలలకు కూడా విస్తరించడంఆందోళన కలిగిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈమత్తులోకి దించుతున్నారు. ఈమాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దీనిని సమైక్యంగా ఎదుర్కొని నిరోధించాలని ఎందరో పెద్దలు ఏనాటి నుంచో పిలుపునిస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా ఈ మహమ్మారిపై పోరుతలపాల్సిన సమయమిది.

> ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.



బ్లెస్సింగ్‌టన్

> ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కాని, దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్ఇంగే

## ప్రజావాక్కు

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్ ఫండ్స్ మోసాలు శృతిమించి పోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలుప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీదకోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్ ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి నెల్లూరుజిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

అటు దేశంలో, ఇటురాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అధికవర్షాలు, అనూహ్యంగా పెరిగిన ఎరువుల, క్రిమిసంహారక మందుల ధరలు, కూలీల సమస్యతో వ్యవసాయం ఏ మాత్రంగిట్టుబాటుకావడం లేదు. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న పాలకులు అందుకు భిన్నంగా రైతుల వ్యవసాయ, కుటుంబ ఖర్చులను రెట్టింపు చేశారు. మరల ఏదోరైతులకు పెద్ద సాయం చేసినట్లు రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాము చేసిన వాగ్దానాలమాట మరిచి కోట్ల రూపాయల ఖర్చుతో మభ్యపెట్టే భారీప్రకటనలు విడుదల చేయడం సిగ్గుచేటు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### బయటపడేస్తున్న బయో వ్యర్థాలు

ఆస్పత్రులు, ల్యాబ్‌లలో వినియోగించే సిరంజీలు, చీము, రక్తం అద్దినదూది, చేతితొడుగులు, మాస్క్‌లు, కాలంచెల్లిన మందులు, ఇంజక్షన్ సీసాలు తదితర ఆస్పత్రి వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం జరగట్లేదు. ప్రభుత్వ ఆస్పత్రులలో కొంతమేర నిబంధనలను పాటిస్తున్నా, కొన్నిప్రైవేట్ ఆస్పత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నవారు తమ ఇష్టానుసారంగా వీటిని బయట పడేస్తున్నారు. బయటపడేసిన సూదులు, బ్లేడ్లు గుచ్చుకొనిచెత్తసేకరణ సిబ్బందిఅనారోగ్యం పాలవుతున్నారు. నిబంధనలను చాలా ఆస్పత్రులు పాటించడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి తీర్చని ఆర్థికశక్తి!

ప్రపంచ ఆకలి సూచీ తాజా గణాంకాల ప్రకారం భారత్ 121 దేశాలో దిగువన 107వస్థానంలోఉంది. ఆసియాలో పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా తీసికట్టుగా ఉంది. అంతర్గత అలజడులతో సతమతమవుతున్న అఫ్ఘానిస్థాన్ కన్నా మాత్రమే కాస్తా మెరుగ్గా ఉంది. ఈ స్థితి గత సంవత్సరం ఉన్న స్థితి కన్నా దిగజారింది. ఈ మధ్యనే ఆర్థిక శక్తిగా బ్రిటన్‌ని వెనక్కినెట్టి భారత్ ప్రపంచంలోనే ఐదోస్థానం ఆక్రమించిన ఘనతను చూశాం. మరికొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా అవతరించబోతుందన్నవార్తలు వింటున్నాం. అయితే ఆర్థిక శక్తి నాణేనికి మరోవైపుఆకలిశక్తిగా అవతరిస్తే ఫలితమేముంటుంది? ప్రపంచ ఆకలిసూచీగణాంకాలు కూడా ఆషామాషీగా లెక్కించినవి కాదు. 2030సంవత్సరానికల్లా ఆకలిని నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యానికి భారత్ దూరంగానే ఉందనిచెప్తోన్న గణాంకాల్లో ఉన్నవాస్తవాన్ని గుర్తించిప్రభుత్వం తగుపథకాల్ని చేపట్టాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రధాని చెప్పాలి

రాష్ట్రానికి రాజధాని అమరావతేనని రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలక్రితం అమరావతిలో రాజధాని శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ రాజధాని విషయంలో అనేక వాగ్దానాలు చేశారు. అంతేగాక దేశ ప్రధానిగా రాష్ట్రం బాగోగులు చూడాల్సిన బృహత్తర బాధ్యత ఆయన మీద ఉంది. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ అమరావతి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఈ విషయంలో ప్రధానిగా ఆయన వ్యవహారశైలి బాధ్యతారాహిత్యంగా ఉంది. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విభజన హామీల అమలులో రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధి కోణంలోనే చూస్తున్నారు. హామీలు అమలు చేయకుండా మనుగడ లేదన్న సత్యాన్ని నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ముందడుగు

ఎవరైనా ఒక కార్యం చేయతలపెడితే చాలు వీరిని అనేక సమస్యలు చుట్టుముడుతుంటాయి. అవరోధాలు, ఆటంకాలు ఏర్పడుతూంటాయి. వారంటె ఇష్టంలేని వారు ఏవేవో అంటుంటారు. తమ మాటలతో వీరినినిరుత్సాహ పరుస్తుంటారు. కార్యసాధన కోసంవేగంగా వెళుతున్న వీరికి మోకాలు అడ్డుపెట్టి పడేయాలని చూస్తుంటారు. అయితే ఇలాంటి వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ సంకల్పబలంతో ధైర్యంగా తమ లక్ష్యం వైపు సాగిపోవటం చేయాలి. అదే ఉత్తమం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల గోడు పట్టని మునుగోడు ఎన్నిక!

**ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి.**



మేకిరి దామోదర్

మునుగోడు ఉప ఎన్నిక ఎందుకోసం. ఈ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి అభివృద్ధిలో ఎవరిది ఎంతపాత్ర ఉంది. ఈ నియోజకవర్గంలో ఏ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని పరిశీలిస్తే బిసి, ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనులు అధికంగా నివసిస్తున్నారు. కానీ ఈ నియోజకవర్గం అగ్రకులాల ఆధిపత్య కబంధహస్తాల్లో ఇన్నాళ్లు కొనసాగుతుంది. సుమారు 90 శాతం ఉన్న బహుజనుల మధ్య అనైక్యతను రెచ్చగొడుతూ కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతూ విభజించి పాలిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల వేళ ఓట్ల కోసం ధనం, మద్యం, ఉచితాలు, బహుమతులు, తాయిలాల పేరుతో మెజారిటీ ఓట్లను కొల్లగొడుతూ స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి అగ్రకులాల వారు చట్టసభలో కూర్చుంటున్నారు. మెజార్టీ జనాభా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అన్నిపార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఈ ఉపఎన్నికలో ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా బహుజనులకు అవకాశంఇవ్వడం లేదు. అగ్రకులాలకు ఓట్లు వేసే అనామకులుగా బహుజనులు భావిస్తున్నారు. నేడు ఉప ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యంలోని బహుళపార్టీల వ్యవస్థలో ప్రజాభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నామని బూటకపు మాటలతో వారి వారి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల ప్రతిష్టగా భావించి మధ్యంతరంగా ఉప ఎన్నికలకు సిద్ధపడ్డారు. పార్టీ ఏదైనా, నాయకులు ఎవరైనా అందరూ 'ఎర్ర గురిగింజ నీతి'నే అవలంభిస్తున్నారు. ఎన్నికలు వస్తేగాని ప్రజల సమస్యలు, బాధలు గుర్తుకురావడం లేదు. ఓట్ల వేటలో వాటినే వల్లె వేస్తూ కపట ప్రేమను ప్రకటిస్తారు. ద్వితీయ శ్రేణి నేతలకు డబ్బులు వలవేస్తూ జంపింగ్ జిలానీలుగా మారుస్తున్నారు. కోట్ల ధనం కుమ్మరిస్తూ రణక్షేత్రంగా మారుస్తున్నారు. అప్యాయంగా కలిసి ఉండే ప్రజలు తోపులాటలు, ఘర్షణలు, కక్షలతో వీడు ఆ పార్టీవాడు, వాడు ఈ పార్టీ వాడని విభజన రేఖలు సృష్టించుకుని గొడవపడుతున్నారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్లు కలిగిన పద్మశాలి, యాదవ, గౌడ కులాలను కులసంఘాల పేరుతో విందులు నజరానాలతో ఆశల వల వేస్తున్నారు. ఒకరిని మించి ఒకరు ఎత్తులు, జిత్తులు వేస్తూ చిత్తు చేస్తున్నారు. బహురూపుల వేషాలు, మాటలతో మునుగోడు ప్రజలతో మైండ్‌గేమ్ (మానసిక క్రీడ) మొదలెట్టారు. ఇది ప్రజల కోసమా! వారి స్వార్థ ప్రయోజనాల కోసమా! అనేది విచక్షణతో ఆలోచించాలి ఓటరు మహాశయులు. మునుగోడులో తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్లు రెండు లక్షల 41వేల 367 కాగా, పురుషులు ఒక లక్ష 21వేల 501, స్త్రీలు ఒక లక్ష 19వేల 859గా నమోదు అయినారు. ఇందులో బోగస్ ఓట్లుఎన్ని ఉన్నాయో! ఏ పార్టీ వాటా ఎంతో ఓటింగ్ తర్వాత తెలుస్తుంది.

ఇవన్నీ పార్టీలు, నాయకులు ఆడే ఓటు గేమ్‌గానే విశ్లేషకులు భావిస్తున్నారు. 'ఏరు దాటాక బోడ మల్లయ్య' అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. ఉపఎన్నిక అనేది ఏదో ప్రత్యేక అసాధారణ పరిస్థితుల్లో వస్తే ఆహ్వానించక తప్పదు. వ్యక్తుల, పార్టీల స్వార్థ ప్రయోజనాల కోసం మధ్యంతరంగా ఉపఎన్నికలకు పాల్పడుతున్నారు. ఓటర్లు ఓట్ల ద్వారా ఐదేళ్ల ఆయుష్షు పోస్తే, ఆయా నియోజకవర్గాలకు ప్రజలకు అభివృద్ధి చేయమని, కంటికి రెప్పలా కాపాడుకోవాలనే దాన్ని విస్మరించి స్వార్థ అనైతిక రాజకీయ క్రీడకు వేదికగా ఉప ఎన్నికలను మార్చుతున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాదు, నేడు మునుగోడు ఉప ఎన్నికలు ఆయా నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించినవి కావు. దుబ్బాక, హుజురాబాద్ నియోజకవర్గాల్లో గతంలో ఇచ్చిన ఉపఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నాయి. పార్టీల స్వార్థ ప్రయోజనాలు తీరినాయి కానీ ప్రజలపై భారం తప్పలేదు. త్వరలో ఎలాగూ శాసనసభ సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉండగా




మునుగోడు నియోజకవర్గం ప్రజలపైన ఉపఎన్నికల పిడుగు పడింది. కాదుకాదు పార్టీ నాయకులే వేసినారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడడం భావ్యమా! పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో విఫలమవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధనం, మద్యం, ఉచితాలతో అరచేతిలో స్వర్గం చూపుతూ ఓటర్లను మభ్యపెడుతున్న అన్నిపార్టీల, నాయకులు ఆగడాలకు అంతులేకుండాపోతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన సంస్థలను దుర్వినియోగం చేస్తూనే ఉంది. పేరుకే ప్రజాస్వామ్యం ఎన్నికల్లో అంతా ధనస్వామ్యమే చెలామణి అవుతుంది. దీనికి అన్ని పార్టీలు నాయకులు బాధ్యులే. బాధ్యత వహించాల్సిందే. రాబోయే మునుగోడు ఉపఎన్నిక తీర్పుతో ఓ పార్టీ అధికారం మాదే అని, మరో పార్టీ వారు జాతీయ పార్టీకి బహుమానమని, సెక్యులరిస్టులకు మేమే పేటెంట్లమని, ఇంకో పార్టీవారు మెజార్టీ ప్రజల భావజాలానికి పేటెంటు మాదే అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఇక్కడ చెప్పొచ్చే విషయమేమంటే? నియోజకవర్గ ప్రజల సమస్యలు, బాధలు వారి ఆకాంక్షలు ఈ ఉపఎన్నికల్లో చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో నేడు ప్రధాన రాజకీయ పార్టీలు నిలబెట్టింది ఒకే ధనిక సామాజిక ఉన్నతవర్గం వారినే. మెజార్టీ ప్రజలైన బహుజనులను ఏ ఒక్కపార్టీ అభ్యర్థిగా నిలపలేదు. ప్రజల ముందు మాత్రం గెలుపు గుర్రాలంటూ చిలుక పలుకులు పలుకుతున్నారు. ఓట్ల కోసం మాత్రం అనైతికంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజాధనాన్ని ఖాజేసేవారు. వీరిలో అంతర్గతంగా ఉన్న ఐక్యతను బహుజనులు గ్రహించాలి. వీరి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు పార్టీల ఆధిపత్య ధోరణులకు ఆటస్థలంగా చేస్తూ ఉప ఎన్నికలను తెస్తూ ప్రజాస్వామ్యాన్ని నడమంతరాన ఖూనీ చేస్తున్నారు. విడ్డూరం ఏందంటే ఓటర్ మహాశయుడు తన ఓటుతో వీరికి ఐదేళ్ల ఆయుష్షు పోస్తే ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని ఇంతదారుణంగా అపహాస్యం చేస్తూ ఇది అభివృద్ధి కోసం, ప్రజల కోసం అంటూ మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అంతెందుకు నేటికీ పార్టీల్లో అగ్రకుల ఆధిపత్యం కొనసాగుతుంది. రాజరికంలోనూ నేడు కూడా ప్రజాస్వామ్యంలో రూపం మారి చెలామణి అవుతూనే ఉంది. పార్టీలు, నాయకులు ప్రజలకు ఏం చేయకపోయినా అండగా ఉంటారనుకుంటున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా నెత్తినెత్తుకొని ఊరేగుతారు అనుకుంటున్నారు. ఎందుకంటే నేతలదంతా ఒకే కులం, ఒకే మతం. అందరూ 'ఆ తాను ముక్కలే' అదే ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంలో ఆరితేరినారు. అందరిది ఇందులో అందవేసిన చేయే. ప్రజలను కులాలు, మతాల పేరుతో అజ్ఞానంలో మూఢ త్వంతో తన్నుకు చచ్చేలా చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజలకు గానుగెద్దులా కండ్లకు గంతలు కట్టడం పరిపాటిగా మారింది. 75 ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశంలో జరుపు కున్నాం కానీ ఆకలి, పేదరికం, రైతుల ఆత్మహత్యలు, మహిళా రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. అధికారం, దేశ సంపద, కొన్ని ధనిక అగ్రవర్ణాల కులాల చేతుల్లోనే బంధీ కాబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన నియోజకవర్గాల్లో మాత్రమే వారికి ప్రాతి నిధ్యం తప్ప వేరేచోట్ల అన్ని పార్టీల్లో అగ్రవర్ణాలదే పెత్తనం చెలామణి అవుతుంది. ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి. ●

# మహిళా ఖైదీల హక్కులకు రక్షణ ఏది!

ఎం. సుమన్‌గౌడ్

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా అన్నిసంస్థల అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం పనిచేయాలి. కానీ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడమేకానీ అభివృద్ధికి దూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేవలం మహిళలకు స్పెషల్ జైలు ఒకటి మాత్రమే ఉంది. అన్ని జిల్లా జైలులో పురుషులతో పాటే మహిళా జైళ్లు కలిగి ఉన్నాయి. వాటికి పురుషులే అధికారులుగా ఉండడం వలన వారి కిందనే మహిళా సిబ్బంది పనిచేయాలి. పురుష అధికారుల కింద పనిచేయడం మహిళలకు ఇబ్బందికరమే. మహిళాఖైదీలకు పురుష ఖైదీలకు ఒక్కరే డాక్టర్‌గా ఉండడం వలన అది ఇబ్బందికరం. మహిళలకు అనేక ఆరోగ్యసమస్యలు ఉంటాయి. ఇతర సమస్యలు అన్నీ మహిళా ఖైదీలు సమస్యలను పురుష అధికారులకు చెప్పలేరు. వారు పొందవలసిన హక్కులు పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. అదే మహిళా జైలుకి మహిళలే అధికారులుగా ఉంటే సాటి మహిళగా అన్ని సమస్యలు అర్థం చేసుకొని వారికి పూర్తి న్యాయం చేయవచ్చు. దానికి అనుగుణంగా మహిళా సిబ్బందిని నియమించి మహిళా జైలు నడపాలి. అనేక మంది మహిళా ఖైదీలువారి సమస్యలు పురుషఅధికారులకు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి మహిళా జైలుకి ఒక మహిళా అధికారి, ఒక మహిళా డాక్టర్ ఒక సైకాలజిస్ట్‌ను నియమించి ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారి హక్కులను పొందేలా చూడాలి. ఎన్నో సార్లు ప్రముఖ వ్యక్తులు వివిధ సందర్భాలలో అరెస్టయి జైలు జీవితం గడిపిన వారు పురుషులు అధికారులు సిబ్బంది మహిళల బ్యారక్లోకు వస్తున్నారు. రక్షణ లేదు అని పత్రికల మీడియా



ముందు చెప్పినా సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. వరంగల్ సెంట్రల్ జైలులో మహిళా స్పెషల్ జైలు ప్రతిపాదన వచ్చినా దానిని కూల్చివేసి ఇంతవరకు ముగ్గు కూడా పోయలేదు. నిర్మాణ జరగలేదు. అక్కడి మహిళా ఖైదీలను సిబ్బందిని హైదరాబాద్, దూర ప్రాంతాలకు తరలించారు. అన్నింటికీ దూరంతో ఇబ్బందిపడుతున్న సందర్భాలు ఉన్న నిజామాబాద్ సంగారెడ్డి సెంట్రల్ జైల్ ప్రతిపాదన ఉన్నా నిజామాబాద్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నా జైలు సెంట్రల్ జైలుకు అనుమతి ఇచ్చి మహిళలకి ప్రత్యేక జైలు ఏర్పాటు చేయాలి. మహిళా అధికారులను మహిళా సిబ్బందిని నియమించాలి. మహిళలకు ప్రత్యేక జైళ్లు ఏర్పాటు చేయడం వలన మహిళా అధికారి ఉంటుంది. కాబట్టి వారి సమస్యలు అన్ని చెప్పుకోవడానికి మహిళగా వారి సమస్యలు తీర్చడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మహిళ వృత్తి నైపుణ్యం వారికి ఆశ్రమలో శిక్ష అనుభవించిన తరువాత బయటకి వస్తే సమాజంలో తమ స్వశక్తితో సంపాదన చేసుకునేలా వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు, కుట్టుమిషన్ ఇంకా అనేకరకాల శిక్షణఇచ్చి వారికి నైపుణ్యం పెంపొందిస్తే తన స్వశక్తితో బయట సమాజంలో బతకడానికి సులభం అవుతుంది. హైదరాబాద్‌లో తప్ప మిగతా అన్ని చోట్ల పురుషులతో పాటే వాటి పక్కనే మహిళలకు ప్రత్యేక బ్యారక్‌లు పెట్టి మహిళా ఖైదీలను ఉంచుతున్నారు. వాటికి పురుషులే అధికారులుగా ఉన్నారు. మహిళా జైళ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే మహిళా అధికారిగా చేస్తారు. ప్రమోషన్స్‌కూడా తొందరగా వచ్చే అవకాశాలు ఉంటాయి. సిబ్బందికి కూడా పోస్టులు పెరిగి ప్రమోషన్స్ తొందరగా వస్తాయి. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి అని చట్టాలు చెబుతున్నాయి. ప్రభుత్వం అన్ని విధాల ఆలోచన చేసి వారికి తగిన న్యాయం చేయాలి. ●

# హింసాత్మకంగా హిజాబ్ వ్యతిరేక నిరసనలు

బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇరవై రెండేళ్ల కుర్దిష్‌స్థాన్ ప్రాంత యువతి 'మహసా అమిని' సెప్టెంబర్ 16, 2022న టెహరాన్ పోలీస్ కస్టడీలో మరణించిన వార్త విన్న ఇరానీ మహిళా లోకం గళమెత్తి పలుపట్టణ వీధుల్లో ముస్లిం సంప్రదాయ ఛాందసవాద ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమాలను తీవ్రతరం చేయడంతో పలువురి ప్రాణాలు గాలిలో కలవడం జరిగింది. గత నెల మహసా అమిని ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో ముస్లిం సంప్రదాయ దుస్తువులతో హిజాబ్ సరిగ్గా ధరించలేదనే చిన్న కారణంతో ఆ దేశ 'మొరాలిటీ పోలీస్' విభాగం కస్టడీలోకి తీసుకొన్న పిదప మూడు రోజులు కోమాలోకి వెళ్లి చివరకు 16 సెప్టెంబర్‌న ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. ఇబ్రహీమ్ రైసీ అధ్యక్షుడిగా నడుస్తున్న ఇరాన్ ప్రభుత్వం గత 15ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మొరాలిటీ పోలీస్ (గస్ట్ –ఈ– ఆశబ్) విభాగంలోని మహిళా పోలీసులు మహానగరాల్లో గస్తీ తిరుగుతూ సంప్రదాయ ఛాందస వస్త్రాధారణ, హిజాబ్ నియమాలను మహిళలు కఠినంగా పాటించేలా విధులను నిర్వహిస్తున్నారు. నగరాల్లో హిజాబ్‌ను పాటించని మహిళలకు అవగాహన కల్పించడం, హద్దుమీర వద్దంటూ హెచ్చరికలు చేయడం, దుస్తువులు వేసుకునే పద్ధతులను వివరించడం జరుగుతోంది. మహసా అమిని అనే యువతి హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదని, టైట్ దుస్తువులు ధరించిందన్న ఆరోపణలతో మొరాలిటీ పోలీసులు అరెస్టు చేయడం, కస్టడీలో మూడు రోజులు ఉన్న తరువాత గుండె పోటుతో మరణించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని నమ్మని ఇరాన్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ తీవ్రతరం చేశారు. ఈ ఉద్యమానికి ప్రపంచ దేశాల పౌరులు, మహిళలు తమ సంఘీభావాన్ని తెలపడం ఉప్పెనలా మొదలైంది. మహసా అమిని మరణంతో మొదలైన హిజాబ్ వ్యతిరేక మహిళా ఉద్య మాలు వీధుల్లో చెలరేగడం, ఇరాన్ పోలీసులు అమానవీయంగా అణచివేయడం, అరెస్టులు చేయడం, జైలులో వేయడం జరుగు తోంది. మహసా అమిని మరణానికి వ్యతిరేకంగా ఇటీవల టెహ్రాన్ నగర వీధుల్లో హిజాబ్ వ్యతిరేక గళాలను వినిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయడం చూశాం. 1979 తరువాత ఇలాంటి భారీ ఉద్యమం జరగడం ఇదే మొదటిసారి అని తెలుస్తు న్నది. ఈ మహిళా ఉద్యమంలో మహిళలు హిజాబ్ మాస్కులను కాల్చడం, బోడిగుండు చేసుకోవడం, పొట్టి దుస్తువులు (బికినీ) ధరించడం జరిగింది. ఖురాన్ బోధనల ప్రకారం పబ్లిక్ ప్లేసుల్లో మహిళలు వదులు దుస్తువులను, కాళ్లు, చేతులు, కప్పేలా ధరించడం, హిజాబ్ విధిగా వినియోగించడం నేటి ఛాందసవాద ఇబ్రహీమ్ రైసీ ప్రభుత్వం కఠిన నిబంధనల అమలుకు మొరల్ పోలీసు



విభాగాన్ని ఏర్పాటు చేసి కట్టడి చేస్తూ వస్తున్నది. మహసా అమిని ప్రాంతమైన కుర్దిస్థాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఇరాన్‌లోని 46 ప్రధాన పట్టణాల్లో మహిళా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు, పోలీసులు, సైన్యం కాల్పులతో అణచివేయడం ఏకకాలంలో జరుగుతోంది. 'నా దేహం నా ఇష్టం' మహిళా స్వేచ్ఛ, మహిళలు –జీవితం– స్వేచ్ఛ, నిరంకుశ పాలకులు మరణించాలి' అంటూ నియంత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు కలిగిన ప్లెకార్డులు ధరించి మహిళా లోకం చూపిస్తున్న తెగువ, ధైర్యం ఉద్యమాలకు ఊపిరిపోస్తున్నాయి. ఇరానీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అలీ కరామీ, ప్రముఖ నటులు పాంటీ బెహరామ్, మాజీ ఇరానీ అధ్యక్షుడు మహమ్మద్ కటామీ, నోయిడా మహిళలు (బోడిగుండు చేసుకొని), బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, బరాక్ ఒబామా దంపతులు లాంటి పలువురు ప్రముఖులు ఈ ఉద్యమానికి గళాలు కలపడంతో వీధులు నినాదాలతో మార్మోగుతున్నాయి. ఇరానియన్ నటి ఇల్నాజ్ నరోజీ మహిళా ఉద్యమానికి సంఘీ భావంగా హిజాబ్‌ను తొలగించుకోవడంతోపాటు బికినీ ధరించి తన వ్యతిరేకతను వ్యక్తం చేయడం చర్చనీయాంశం అయింది. గత కొన్ని రోజులుగా వందకుపైగా పోలీసులు, పౌరులు ఈ ఉద్యమంలో చనిపోవడం, ప్రభుత్వ కార్యాలయాలు అగ్గిపాలవడం జరిగింది. హిజాబ్ వ్యతిరేక ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సౌజన్యంతో హిజాబ్‌ను సమర్థిస్తూ కూడా ప్రదర్శనలు జరుగు తున్నాయి. ఇరాన్ నగరాల్లో నిర్వహించిన సర్వేలో 72 శాతం మహిళలు హిజాబ్‌ను వ్యతిరేకించడం, 15శాతం మాత్రమే సమర్థించడం గమనించారు. కరుడుగట్టిన సంప్రదాయ ఛాందస వాది ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ వ్యక్తిగతంగా హిజాబ్, మహిళా దుస్తుల నియమాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న విషయం మనకు విదితమే. ప్రపంచవ్యాప్తంగా పలువురు హిజాబ్ సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ తలనీలాలు ఇవ్వడం, నియమాలకు విరుద్ధంగా డ్రస్సులు ధరించడం కొనసాగుతోంది. సంప్రదాయాలు సౌలభ్యం కోసమని, దుస్తువులు ఆరోగ్య పరిరక్షణకని, మతబోధనలు పౌరుల సుఖమయ జీవనానికని, మతగ్రంథాలు జీవన మార్గాలను చూపడానికని మానవాళి నమ్మాలి. మతం ముసుగులో ఛాందస భావాలకు చరమగీతం పాడాలని, మారుతున్న కాలంతోపాటు మానవ జీవనశైలిలో మార్పులను అంగీకరించాలని తెలుసుకుందాం. డిజిటల్ యుగంలో వేషధారణ వ్యక్తిగతమని, అసభ్యతకు తావులేని దుస్తువులు ధరించడం మహిళల హక్కు అని నమ్ముదాం. ఇరాన్‌లో మహిళలకు సమాన హక్కులు లేవనే విషయం నేటి ప్రపంచ సమాజానికి నమ్మశక్యంగా లేదు. లింగ వివక్ష లేని మానవ సమాజం నిర్మితం కావాలని, పురుషులకు సమానంగా స్త్రీలకు కూడా మానవ హక్కులు కల్పించబడాలని కోరుకుందాం. మహిళాలోకాన్ని మర్యాదగా చూసుకుందాం. ●

# బిల్కిస్ బానో కేసులో విచారణ నవంబర్ 29కి వాయిదా

## ప్రభుత్వ వివరణ కాపీలను కక్షిదారులకు ఇవ్వాలి: సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** బిల్కిస్ బానో కేసులో విచారణను నవంబర్ 29కి వాయిదా వేస్తున్నట్లు మంగళవారం సుప్రీంకోర్టు తెలిపింది. యావజ్జీవ శిక్ష పడిన 11మంది దోషులకు, శిక్ష నుంచి ఉపశమనం కలిగిస్తూ గుజరాత్ ప్రభుత్వం వారిని విడుదల చేసిన కేసులో సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే, సత్ప్రవర్తన కారణంగానే వారిని విడుదల చేసినట్లు గుజరాత్ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిన వివరణ(అఫిడవిట్) కాపీలను సంబంధిత పార్టీలందరికీ(కక్షిదారులకు) అందుబాటులో ఉంచాలని జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ సిటి రవికుమార్ ధర్మాసనం ఆదేశించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అదే సమయంలో ఆమె కుటుంబంలోని ఏడుగురిని దుండగులు హత్యగావించారు. హత్యకు గురైనవారిలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉన్నారు. అత్యాచారానికి గురైన సమయంలో బిల్కిస్ బానోకు 21 ఏళ్లు, ఆ సమయంలో ఆమె ఐదు నెలల గర్భవతి కూడా. ఈ సంఘటన ఆ రోజుల్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో దోషులుగా తేలి, యావజ్జీవ శిక్ష పడిన 11మందిని ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దోషుల సత్ప్రవర్తనతోపాటు, వారు 14 ఏళ్లకుపైగా ఇప్పటికే శిక్ష అనుభవించినందున, వారిని విడుదల చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో పాతబడిన చట్టాలను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడానికి వీల్లేదని, అందుకు కేంద్ర హోంశాఖ నుంచి అనుమతి పొందాలని సుప్రీంకోర్టు తెలిపింది. దీనిపై కూడా గుజరాత్ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఈ ఏడాది జూన్ 28న వారి విడుదలకు అనుమతి కోరుతూ కేంద్ర హోంశాఖకు లేఖ రాయగా, జులై 11న అనుమతి ఇస్తున్నట్లు తెలిపిందని అఫిడవిట్‌లో వివరించింది. అయితే, వారి విడుదలను సిబిఐ ఎస్పి, ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు, గ్రేటర్ ముంబయిలోని సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు వ్యతిరేకించాయి. ఈ 11మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 2008, జనవరి 28న తీర్పు చెప్పింది కూడా ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అన్నది గమనార్హం. వారి విడుదలను సవాల్ చేస్తూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు సుభాషిణీ అలీ, మరో ఇద్దరు మహిళలు సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) వేయగా విచారణ జరుగుతోంది.

**మహిళల్ని ప్రధాని మోసం చేశారు : రాహుల్‌గాంధి**

దోషుల విడుదలను సమర్థిస్తూ గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఘాటుగా స్పందించారు. ఎర్రకోట నుంచి మహిళల గౌరవం గురించి ప్రధాని సుదీర్ఘ ప్రసంగాలు, వాస్తవంలో రేపిస్టులకు మద్దతుగా నిర్ణయాలు. ప్రధాని మోడీ హామీలు, ఆంతరంగిక ఉద్దేశాల మధ్య తేడా స్పష్టంగా తెలుస్తోంది. ఆయన మహిళలను మోసం చేశార్ను అంటూ ట్విట్టర్ వేదికగా రాహుల్ విమర్శించారు



# ఇతర పార్టీలను ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** సుదీర్ఘకాలం పాటు నెహ్రూగాంధీ కుటుంబంనుంచే అధ్యక్షపదవిని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రజాస్వామ్యం మరింత పునరుద్ధరణ జరగాల్సిన అవసరాన్ని పార్టీ హైకమాండ్ గుర్తించింది. అందులోనూ గాంధీయేతర నేతను ఎన్నుకుంటున్న తరుణంలో పార్టీలోప్రజాస్వామ్య వ్యవస్థ మరింతపునరుద్ధరించాలని, స్వేచ్ఛాయుత వాతావరణం ఏర్పడాలని పార్టీ సీనియర్లనుంచి క్షేత్రస్థాయివరకూ అభిలషిస్తున్నారు. వాస్తవానికి 1978 సంవత్సరంనుంచి చూస్తే 1992, 1998 సంవత్సరాల్లో మినహా అధ్యక్షపదవిని నెహ్రూ గాంధీ కుటుంబానికి చెందినవారే కొనసాగిస్తున్నారు. ఇపుడు పార్టీ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న కేరళ ఎంపి, ఉన్నత విద్యావంతుడు శశిథరూర్‌చేస్తున్న వాదన ఇపుడు తెరపైకి వచ్చింది. బ్రిటన్‌లో కన్సర్వేటివ్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకుని ప్రధానిగా ఎంపికచేసేందుకు సుదీర్ఘ విధానం కొనసాగించారని, లిజ్‌ట్రస్, రిషిసునక్ వంటివారిమధ్య సుదీర్ఘ చర్చలుజరిపిన తర్వాత ఎంపిక జరిగిందని, అందులోనూ టోరీ పార్టీనుంచి కూడా విశేషసభ్యత్వమెజార్టీతో ఎంపికజరిగిందన్న వాదనను తెరపైకి తెస్తున్నారు. అదేవిధానం ఇపుడు భారత్‌లోను అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు సంస్థాగత ఎన్నికల పరంగా అధ్యక్ష ఎన్నికలు పార్టీ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గేవైపే ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. గాంధీకుటుంబానికి ఆయనొక్కడే విధేయుడు కాదని, పార్టీకి క్షేత్రస్థాయినుంచి పనిచేసిన సీనియర్ నాయకులు కూడా గాంధీకుటుంబానికి, పార్టీకి విధేయులేనన్న వాదన వస్తోంది.

పి.వి.నరసింహారావు, సీతారామ్‌కేసరిలు మినహా పార్టీ అధ్యక్ష బాధ్యతలు మొత్తం నెహ్రూ గాంధీ కుటుంబాలకు చెందినవారే నిర్వహించారు. వాస్తవానికి సోమవారం వరకూ చూస్తే 137ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవికి కేవలం ఐదు ఎన్నికలు మాత్రమే జరిగాయి. 1939, 1950, 1977, 2000వ సంవత్సరంలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. వీరిలో సోనియాగాంధీ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగాపనిచేసారు. రెండుదశాబ్దాలపాటు ఆమె పార్టీ అధినేత్రిగా కొనసాగారు. అందువల్లనే బిజెపి తరచూ వంశపారంపర్య పార్టీగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చేది. అదే బిజెపికి అలాంటి అపప్రథ రాకుండా జాగ్రత్తపడుతూ వచ్చింది. ఈనేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకమైనవనే చెప్పాలి. గాంధీనెహ్రూ కుటుంబానికి చెందిన సభ్యులెవ్వరూ ఈ పోటీలో లేరు. 25ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీకుటుంబయటి వ్యక్తి పదవులు చేపడుతున్నారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ తమకు అంతర్గత ప్రజాస్వామ్యం స్వేచ్ఛ ఎక్కువని ఇతర పార్టీలకు ఒకగుణపాఠంగా చెప్పాలని స్పష్టం అవుతోంది. వామపక్ష పార్టీలు ప్రతిమూడేళ్లకోసారి సమిష్టి నాయకత్వం ఎన్నికకోసం సమావేశం అవుతాయి. ఇతర పార్టీల్లోకూడా తరచూ సర్వసభ్యసమావేశాలునిర్వహించి ఎన్నికల తంతును ముగిస్తుంటాయి. ఇపుడు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికల విధానం ఇతర పార్టీలు కూడా కొనసాగించేందుకు బాటలు వేసినట్లయింది. ఇతర ప్రాంతీయ పార్టీలు సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రసమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఇప్పటికీ కుటుంబ నియంత్రణ సంస్థలుగానే కొనసాగుతున్నాయి.

బిజెపి అయితే తరచూ తన సైద్ధాంతిక గురువుగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుంచి వచ్చే సూచనల ఆధారంగా నాయకత్వ ఎంపికజరుగుతుందనేది జగమెరిగిన సత్యం. పార్టీపరంగా శశిథరూర్‌కు అంతగా ప్రాధాన్యత కనిపించడంలేదన్న వాదనలపై బిజెపి నేత అమిత్ మాల్వీయ చేసిన ట్వీట్‌పై శశిథరూర్‌కూడా ఘాటుగానే స్పందించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో మీ ప్రమేయం అవసరం లేదని, మీ సొంతపార్టీ వ్యవహారాలు ముందుచూసుకోమని హితబోధచేసారు.

# ప్రపంచదేశాల్లో 63.04 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 65.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ పెరుగుదలమరింత ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం నాటికి మొత్తం 63.04 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.73 లక్షలమంది చనిపోయారు. మరో 38,588 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.96 కోట్లకు చేరుకోగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.17 కోట్లకు కరోనాకేసులు చేరుకున్నాయి. 19.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,066 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.41 కోట్లకుపైగా నమోదుకాగామరో 56.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.72 కోట్లకుపైగా నోదుకాగా 15.47 లక్షలమంది మృతిచెందారు. మరో 7706 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.60కోట్లకుపైగా కొనసాగితే మరో 45.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,57,341 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,743 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,348 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,352 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,79,479 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

# హిమాచల్,గుజరాత్‌ల తర్వాత జమ్ముకాశ్మీర్‌పై ఆప్ ఫోకస్

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఇప్పటినుంచే వ్యూహాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ తదుపరి జరిగే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. పంజాబ్‌లో కూడా అధికారంచేజిక్కించుకున్న ఆప్ ప్రస్తుతం మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్ ఆపై హిమాలయ రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లలో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే,. అదేవిధంగా పార్టీని మరింత విస్తరించేక్రమంలో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో పోటీ చేస్తున్నట్లు, నవంబర్ 1 నుండి ఎన్నికల ప్రచారాన్ని షురూచేస్తోంది. పార్టీ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తగా మాజీ మంత్రి హర్షదేవ్ సింగ్‌ను నియమిస్తున్నట్లు ఆమ్‌ఆద్మీ పార్టీ తెలిపింది. జిల్లా, యూనిట్ల స్థాయిలో ఆఫీస్ బేరర్లను నియమిస్తూ అక్టోబరు 28, 29న వారితో ప్రమాణస్వీకారం చేయిస్తోంది. పార్టీ సమన్వయకర్తగా ప్రమాణం చేస్తున్న హర్షదేవ్‌సింగ్ ఇంతకుముందు జాతీయ పాంథర్స్ పార్టీకి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన ఈ యేడాది మే నెలలో ఆప్‌లో చేరారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తతో పాటు జిల్లా అభివృద్ధి పాలక (డిడిసి) సభ్యుడిగా మెహరాజ్ మాలిక్, కమిటీ కో చైర్మన్‌గా గులామ్ ముస్తఫా ఖాన్‌లు కూడా ప్రమాణం చేస్తారని పార్టీ అధికారి ప్రతినిధి తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంత సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ ఖజురియా, జిల్లా అభివృద్ధి పాలక సభ్యుడు, కమిటీ కో చైర్మన్ మాలిక్‌లు జమ్మూకాశ్మీర్ రాష్ట్ర కమిటీ ఏర్పాట్లు చేస్తారన్నారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర రాజకీయ వ్యూహాన్ని, పాలసీ కమిటీని చైర్మన్ నాసిర్ అలి కోచక్‌తో పాటు కో చైర్మన్ ఎస్ సుందర్ సింగ్ షెంగారీలు నేతృత్వం వహిస్తారు. వీరితో పాటు కమిటీ కో చైర్మన్ ఫరూక్ అహ్మద్ కూడా బాధ్యతలు చేపడుతున్నారు. ఇక మైనారిటీ వ్యవహారాల కమిటీ కో చైర్‌పర్సన్‌గా షీమా ఫరూకిని, పార్టీ సీనియర్ నాయకుడు డిడిసి సభ్యుడు టిఎస్ టోనీజమ్మూకాశ్మీర్ పరిపాలన వ్యవహారాల చైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్‌గా నవాబ్ నసీర్, కో చైర్మన్‌గా ఎస్ జగదీశ్ సింగ్, రాష్ట్ర గ్రీవెన్స్ రిడ్రెసెల్ ఫోరమ్ చైర్మన్‌గా కూడా సింగ్ వ్యవహరిస్తారని, కోచైర్మన్‌గా ఎస్‌కె శర్మను నియమిస్తున్నట్లు ప్రతినిధి వివరించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వెల్ఫేర్ ఫోరమ్ చైర్మన్‌గా యశ్‌పాల్ కుందల్‌ను, సహ చైర్మన్‌గా మహ్మద్ రిటైర్డ్ జడ్జి సికిందర్ ఆజామ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. మహ్మద్ అయూబ్ మట్టో నిర్వహించే ప్రజా ప్రచార కమిటీకి సహ అధ్యక్షుడిగా జఫరుల్లాషేక్‌ను నియమిస్తున్నట్లు చెప్పారు.

# ఉత్తరాఖండ్, అయోధ్యల్లో మోడీ దీపావళి వేడుకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రతి ఏటా దీపావళి వేడుకలు సాయుధ దళాలవద్ద నిర్వహించుకునే ప్రధానిమోడీ ఈసారి ఉత్తరాఖండ్‌లో పర్యటించనున్నారు. ఈసారి కేదార్‌నాథ్, బద్రినాథ్ పవిత్ర మందిరాల్లో బసచేసేందుకునిర్ణయించారు. ఈనెల 24వ తేదీ వస్తున్న దీపావళికోసం ప్రధానిమోడీ ఉత్తరాఖండ్‌లోని ఈరెండు పవిత్రక్షేత్రాల్లో గడుపుతారు అనంతరం 23వ తేదీ అయోధ్యలోజరిగే ఛోటీ దీపావళివేడుకల్లో పాల్గొంటారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో ఈ దేవాలయాల సందర్శన కూడా ప్రనాధాన్యతసంతరించుకుంది. ఢిల్లీనుంచి కేదార్‌నాథ్‌కు 21వ తేదీ ఉదయం వెళతారు. దర్శనంచేసుకున్న తర్వాత రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులను కూడా తనిఖీచేస్తారు. ఆ తర్వాత బద్రినాథ్‌కువెళతారు. అక్కడ ప్రార్థనల అనంతరం ఆయన అభివృద్ధి పనులను తనిఖీచేస్తారు. 23వ తేదీ ఆయన అయోధ్యకువెళతారు. రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తారు. అక్కడ మందిరంలోప్రార్థనల అనంతరం సరయూనది ఒడ్డున నిర్వహించే హారతిలో పాల్గొంటారు. రామ్‌కిపైరీ దీపోత్సవంలో పాల్గొంటారు. అలాగే అయోధ్యలో దీపావళికి పర్యావరణ సహిత క్రాకర్లు పేల్చడాన్ని కూడా వీక్షిస్తారు.

# రాకెట్ ప్రయోగాలతో విరామం లేని ఇస్రో శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 18 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలతో పాటు ఇటీవల వివిధ రకాల రాకెట్ల నిర్మాణం, ప్రయోగం, అంతరిక్ష విజయాల ప్రచారాలతో ఇస్రో శాస్త్రవేత్తలు యమా బిజీ అయ్యారు. రాకెట్ ప్రయోగ కేంద్రమైన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌లో అయితే సెలవు రోజులు, ఆదివారాలు కూడా విరామం లేకుండా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్ఎల్వీ మార్క్3 భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఈ రాకెట్ నిర్మాణానికి ముందే ఇక్కడ సరికొత్త రాకెట్ ఎస్ఎస్ఎల్వీని ప్రయోగించారు. పీఎస్ఎల్వీ రాకెట్లు కూడా ఈ ఏడాది విజయవంతంగా ప్రయోగించగలిగారు. రెండుసార్లు రోహిణి సౌండింగ్ రాకెట్లను ప్రయోగించారు. ఈ ప్రయోగాల పరంపరలో ఎన్నో పరిశోధనలు అవసరమయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల కొవిడ్ తర్వాత ఒక్కసారిగా అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలపై దృష్టి పెట్టింది. ఇస్రో ప్రధాన కార్యాలయంతో పాటు ఇతర కీలక కేంద్రాలు, ముఖ్యంగా షార్‌లో ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలు ఆవిష్కృతమవుతున్నాయి. భూకేంద్రాల్లో టెస్టులు, అంతరిక్షంలో సరికొత్త ఆర్బిట్‌లు, వీటిని పసిగట్టడానికి జల మార్గంలో నౌకల్లోనే నియంత్రణ ఏర్పాట్లు అవసరమయ్యాయి. ఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం మన ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలపై, తద్వారా వాణిజ్య లాభాలపై పూర్తి దృష్టి కేంద్రీకరించిన కారణంగా మన మార్కెట్ పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందాలు కుదిరిన తర్వాత వారి సూచనల మేరకు కూడా పనిచేయాల్సి వస్తోంది. ఈ కారణంగా ప్రైవేటు వారికి కొన్ని రాకెట్ల నిర్మాణాన్ని అప్పగించినప్పటికీ, అందులోనూ ఇస్రో సహకారం తప్పనిసరిగా ఉంది. న్యూ జనరేషన్ రాకెట్లను కూడా ప్రయోగించేందుకు ఈ ఏడాది ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని ఉద్యోగులు, అధికారులు ఇటీవల అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా పలు రాష్ట్రాలకు వెళ్లి గఘన విజయాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. సామాన్యుల చెంతకు అంతరిక్ష ప్రయోగాలను తీసుకెళ్లడంలో భాగంగా వారంరోజుల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే, మరో రెండురోజులు పొడిగించక తప్పలేదు. వీటి ఏర్పాట్లకు అంతకుమించిన సమయం పట్టింది. ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఈ వారోత్సవాలలో ఈ సారి వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ఒక ముఖ్యమంత్రి కూడా హాజరు కావడంతో ప్రాధాన్యత పెరిగింది. శ్రీహరికోటలో ఇప్పుడు జరుగుతున్న జీఎస్ఎల్వీ మార్క్ 3 మారెట్ ప్రయోగం తర్వాత ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, మరో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అతి త్వరలో జరగనున్నాయి.

**- షార్‌లో క్షణం తీరిక లేని ఉద్యోగులు, అధికారులు**

**- వరుస ప్రయోగాలతో పాటు అంతరిక్ష ప్రచారాలతోనూ బిజీ**



# ఛాన్సలర్‌గా గవర్నర్ నియామకంపై తొమ్మిది మంది ట్రస్టీలు రాజీనామా

**అహ్మదాబాద్, అక్టోబరు 18:** గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను వమాత్మాగాంధీ స్థాపించిన గుజరాత్ విద్యాపీఠ్ ఛాన్సలర్‌గా నియమించడంపై నిరసనలు వ్యక్తం అయ్యాయి. అంతేకాకుండా స్వయంప్రతిపత్తికలిగినీ వర్సిటీలో ఇపుడున్న తొమ్మిది మంది గాంధీట్రస్టీలు రాజీనామాచేసారు. గాంధీయేతర ఛాన్సలర్‌ను నియమించి ఆనాటి మహాత్మాగాంధీ అనుసరించిన విలువలకు తిలోదకాలిచ్చారని ఈ సిద్ధాంతాలకోసం వర్సిటీని స్థాపించారో ఇప్పటికీ ప్రభుత్వం వాటిని విస్మరిస్తోందని వారన్నారు. ట్రస్టులో సుమారు 24 మందిసభ్యులున్నారు. 102 ఏళ్ల క్రితం స్థాపించిన ప్రతిష్ఠాత్మక సంస్థ విద్యాబోధనలో మహాత్మాగాంధీ అనుసరించిన విలువలతోకూడిన సిద్ధాంతాలను కూడా అనుసరిస్తోంది. అహ్మదాబాద్‌లో స్వతంత్రప్రతిపత్తి ఉన్న యూనివర్సిటీగా కొనసాగుతోంది. ఈసంస్థకు మహాత్మాగాంధీ వ్యవస్థాపక ఛాన్సలర్‌గా వ్యవహరించారు. సర్దార్‌పటేల్, డా.రాజేంద్రప్రసాద్; మొరార్జీదేశాయి వంటివారు గాంధీ తర్వాత ఈసంస్థకు ఛాన్సలర్లుగా వ్యవహరించారు. రాజీనామాలుచేసిన తొమ్మిది ట్రస్టీలు సంయుక్తంగా రాసిన లేఖలో రాజకీయ ఒత్తిడితోనే ఇలా నియమించారని, సంస్థ ప్రతిష్ట, చరిత్రను మంటగలుపుతున్నారని అన్నారు. మీఎంపికలో ఉన్న భావన, అందుకు దారితీసిన పరిస్థితులు కూడా మీకు తెలుసని గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. బోర్డు ట్రస్టీల ఏకగ్రీవ నిర్ణయం కానీ, ఎలాంటిమెజార్టీ అభిప్రాయం కానీ లేకుండానే మీ నియామకం జరిగిందని వారు గుర్తుచేసారు. ఖచ్చితంగా రాజకీయ ఒత్తిడితోనే జరిగిందన్నారు. గాంధీ విలువలకు తిలోదకాలిచ్చినట్లయిందని అన్నారు. ఈ విధానం మీ ప్రతిష్టకు ఎలా గౌరవం చేకూరుస్తుందని గవర్నర్‌కు వారు లేఖరాసారు. స్వయంసాధికారిక మహిళా సంఘం వ్యవస్థాపకురాలు వృద్ధతరం ప్రతినిధి ఎలాబెన్‌భట్ రాజీనామా తర్వాతగవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆమె రాజీనామాను ఆమోదించిన తర్వాత విద్యాపీఠ్‌బోర్డు రాష్ట్ర గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉండాలనిఆహ్వానిస్తూ తీర్మానంచేసింది. అయితే తొమ్మిది మంది సభ్యులు మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అందుకు వ్యతిరేకంగా ఓటువేసారు. అయితే మెజార్టీ ఉండటంతో గవర్నర్ దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నోటిఫైచేసింది. అందుకు తగినట్లుగానే గవర్నర్ ఆహ్వానాన్ని మన్నించారు. సుమారు 150కిపైగా విద్యాపీఠ్‌నుంచి రాసిన లేఖలకు ఇప్పటికీ సమాధానం లేదని వారు విమర్శించారు. వైస్‌ఛాన్సలర్ నియమాకంపై పదేపదే విజ్ఞప్తులుచేస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్యాపీఠ్‌కు ఉన్న డీమ్డ్ యూనివర్సిటీ హోదాను తొలగించి గ్రాంట్లను నిలిపివేస్తామని ప్రభుత్వం హెచ్చరించిందన్నారు. సభ్యులు నర్సిభాయ్ హాత్లియా, డా.సుదర్శన్ అయ్యంగార్, డా.అనామిక్‌షా, మందాబెన్ పరీఖ్, ఉత్తమ్‌భాయ్‌పర్మార్, చైతన్యభట్, నీతాబెన్ హార్దికర్; మిచేల్ మజగాంవ్‌కర్, కపిల్‌షాలు ఉన్నారు.



# జయలలిత మృతిపై శశికళను విచారించాల్సిందే

## ఆర్ముగస్వామి కమిషన్ కీలక వ్యాఖ్యలు

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతి గురించి ఆర్ముగస్వామి కమిషన్ కీలక విషయాలు వెల్లడించింది. ఆమె మృతిపై దర్యాప్తు జరిపించాలని నివేదికలో పేర్కొంది. జయ మృతిలో ఆమె నెచ్చెలి శశికళ పాత్రనూ ప్రస్తావించింది. ఆమెతో పాటు, మాజీ మంత్రి, మాజీ ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆమె వ్యక్తిగత వైద్యుడిపై విచారణ జరపాలని సూచించింది. జయలలిత 2016లో అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె మరణంపై అనుమానం ఉందని మాజీ సిఎం పన్నీర్ సెల్వం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి విశ్రాంత న్యాయమూర్తి ఆర్ముగస్వామి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేశారు. ఈ కమిషన్ జయలలిత మృతి విషయంలో పలువురిని విచారించింది. పలు విషయాలను గుర్తించింది. వాటి ఆధా రంగా శశికళ, జయ వ్యక్తిగత వైద్యుడు, శశకళ బంధువైన డాక్టర్ శివకుమార్‌పై దర్యాప్తు జరిపించాలన్నారు.





# సిట్టింగ్‌ల్లోఎక్కువ మందికి ఈసారి నో గ్యారంటీ

## హిమాచల్ ప్రదేశ అభ్యర్థుల జాబితాలపై కసరత్తులు షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో ఈసారి కొందరు సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యేలకు మళ్లీ ఛాన్‌రాకపోవచ్చని తెలుస్తోంది. అలాగే ఇతర పార్టీలనుంచి బిజెపిలో చేరినవారికి సైతం ఈసారి టికెట్లుకష్టమేనని పార్టీ అఅంతర్గతంగా నిర్వహించిన సర్వే ఆధారంగా మాత్రమే అభ్యర్థులకు టికెట్లు జారీచేస్తారని తెలుస్తోంది. మొత్తం 689 స్థానాల్లో 59 స్థానాలను కొన్నిరోజుల్లోనే ప్రకటిస్తారు. ఢిల్లీలోని హర్యానా భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల షెడ్యూలును నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 12వ తేదీ జరుగుతాయి. ఫలితాలు డిసెంబరు 8వ తేదీ వెల్లడి అవుతాయని అంచనా. గత ఎన్నికల్లో బిజెపి 44 నియోజకవర్గాల్లో గెలిచింది. కాంగ్రెస్ పార్టీని గద్దెదించి 2017లో అధికారం చేపట్టింది. కాంగ్రెస్‌పార్టీ ఈసారి అధికారంలోకి వచ్చేందుకు క్షేత్రస్థాయినుంచి పటిష్టంచేసుకుంటూ వస్తోంది. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ కూడా రాష్ట్రంలో పోటీచేసేందుకు నిర్ణయించింది. ప్రధానపార్టీలకంటేముందే హిమాచల్‌లో ప్రచారంషురూచేసింది. పొరుగునే ఉన్న పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ అధికారం చేపట్టడంతో ఈసారి హిమాచల్‌పై కన్నేసినట్లు తెలుస్తోంది. అంతర్గత సర్వేలో బిజెపి ప్రతి నియోజకవర్గానికి మూడు ప్రాధాన్యతలున్న వారి పేర్లను సూచిస్తూ పోలింగ్ నిర్వహించింది. రహస్య బ్యాలెట్లను నిర్వ హించింది. సిమ్లా, కాంగ్రా, మండి, హమీర్‌పూర్ ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహించారు. లెక్కింపు ఢిల్లీలో నిర్వహించారు. పార్టీరాడార్‌లో లేని పేర్లు కూడా ఈపోలింగ్‌లో వచ్చాయి. 15 మందిసభ్యులున్న ఎన్నికల కమిటీ పార్టీచీఫ్ జెపినడ్డా అధ్యక్షతన పనిచేస్తోంది. నడ్డా హిమాచల్‌లో మాజీ మంత్రిగాకూడ ఆపనిచేసారు. వీరితో పాటు టాప్ నేతలు నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు కూడా ఉన్నారు. ప్రస్తుతం చురుకుగాలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వవదని, ఫిరాయింపు దార్లను కూడా పరిగణించవద్దని సూచనలు వచ్చాయి. కొందరు ఎమ్మెల్యేలు తమ స్థానాలను మార్చాలని కోరారు. మరికొందరు సీనియర్లు తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరారు. జెపినడ్డా ఢిల్లీనివాసంలోనే హిమాచల్ కోర్‌గ్రూప్ సమావేశం జరిగింది. సర్వేలో వచ్చినపేర్లను హోంమంత్రి సమక్షంలోనే చర్చించారు. ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపడతామని చెప్పారు. వృద్ధనేత ప్రేమ్‌కుమార్ ధుమాల్ ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత జైరామ్‌ఠాకూర్‌ను సిఎం పదవి వరించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1537, మృతులు3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,32,430

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, అక్టోబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1537 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,32,430కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,77,068 మంది కోలుకోగా 26,449మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,900కి చేరగా, 79,76,726మంది వరకు కోలుకున్నారు. 1,48,372మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,17,488కి చేరింది. అందులో 67 ,41,350 మంది కోలుకున్నారు. 71,315మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,929కి చేరింది. అందులో 40,23,630మంది కోలుకున్నారు. 40,294మంది మరణించారు. తమిళనాడులోబాధి బడాధితులున్నారు.

# 41 మంది నేతలతో కాంగ్రెస్ రిసెప్షన్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్రను సమన్వయం చేసేందుకు నేతలతో రిసెప్షన్ కమిటీని తెలంగాణ పిసిసి నియమించింది. 41 మంది ముఖ్యనాయకులతో రిసెప్షన్ కమిటీ ఏర్పాటు చేసిన టిపిసిసి. ఈనెల 23వ తేదినుంచి నవంబరు 7వ తేది తెలంగాణలో జరగనున్న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కోసం 13 రకాల కమిటీలను నియమించింది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆమోదంమేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలను జారీచేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎంపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, వెంకటరెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు, ఏఐసిసి కార్యదర్శులు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, చైర్మన్‌లు, మాజీ కేంద్ర, రాష్ట్ర మంత్రులు, మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ సిఎల్‌పి నేతలు, సీనియర్ నాయకులతో రిసెప్షన్ కమిటీలు ఏర్పాటు చేశారు. కల్చరల్ కమిటీ చైర్మన్‌గా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, కన్వీనర్‌గా అంజన్ కుమార్ యాదవ్, సామాజిక ఉద్యమకారులతో భేటీ బాధ్యతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీలకు, పబ్లిసిటీ కమిటీ చైర్మన్‌గా దామోదర రాజనర్సింహా, కన్వీనర్‌గా కుంభం అనిల్‌కుమార్, మదన్ మోహన్, పాదయాత్ర సమన్వయ కర్తల చైర్మన్‌గా శ్రీధర్‌బాబు, కన్వీనర్‌గా మల్లు రవి, ప్రోటోకాల్ కమిటీ చైర్మన్ మాజీ మంత్రి వినోద్, కన్వీనర్‌గా హర్కర వేణుగోపాల్, కన్వీనర్‌గా జగదీశ్వర్‌రావు, పాదయాత్రలో కార్నర్ మీటింగ్ లీడ్ కమిటీకి చైర్మన్ సంపత్‌కుమార్, కన్వీనర్‌లుగా అజ్మతుల్లా హుస్సేన్ వినోద్‌రెడ్డి, ఫుడ్‌కమిటీ చైర్మన్ మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కన్వీనర్‌గా రాజ్ ఠాగూర్, జనసమీకరణ కమిటీ చైర్మన్‌గా మహేశ్వర్‌రెడ్డి, కన్వీనర్‌గా గంగారం, మీడియా కమిటీ చైర్మన్‌గా జెట్టి కుసుమ, కన్వీనర్‌గా అయోధ్యరెడ్డి, మహిళా జన సమీకరణకి చైర్మన్‌గా సీతక్క, కన్వీనర్‌గా పద్మావతిరెడ్డి, పాదయాత్రలో స్టేట్ యాత్రిసగా పాల్గొని సభ్యుల సమనవయం బాధ్యతమాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, సురేష్ షెట్కర్, మౌలిక సదుపాయాల కమిటీ చైర్మనగా రాంమోహన్‌రెడ్డి, కన్వీనర్‌గా దొంతి మాదవరెడ్డి, సోషల్ కమిటీ చైర్మన్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్, కన్వీనర్‌గా మన్నె సతీష్‌లతో ఏర్పాటు చేశారు.

**సాంస్కృతిక కమిటీ చైర్మన్‌గా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క**

**పాదయాత్రల సమన్వయకర్తల కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు**

**భారత్ జోడో యాత్ర సమన్వయం కోసం కమిటీలు**



బేగంపేట విమానాశ్రయంలో ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్‌కు వీడ్కోలు పలుకుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్‌కు మంత్రి తలసాని వీడ్కోలు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త:** రెండు రోజుల పర్యటనకు నగరానికి వచ్చి తిరిగి వెళుతున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌కు మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వీడ్కోలు పలికారు. మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి తలసాని ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌కు వీడ్కోలు పలికారు. రెండు రోజుల క్రితం నగరానికి వచ్చిన నవీన్‌పట్నాయక్ మంగళవారం బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయం వద్ద నార్త్‌జోన్ డీసీపీ చందనా దీప్తి నేతృత్వంలో బేగంపేట ఏసీపీ పృధ్వీధర్ రావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.

## త్వరలో సెట్‌కు నోటిఫికేషన్!

ఒయుకు అనుమతించిన యుజిసి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్)కు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనుంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం టీఎస్ సెట్ పరీక్షను నిర్వహించేందుకు ఉస్మానియా యూనివర్సిటీకి అధికారిక అనుమతి లభించింది. వివిధ సబ్జెక్టులకు సంబంధించి సెట్ పరీక్షను నిర్వహించడానికి ఉస్మానియా యూనివర్సిటీ నోడల్ ఏజెన్సీగా తెలంగాణ రాష్ట్రం గుర్తించిందని టీఎస్ సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ సి మురళీ కృష్ణ తెలిపారు. సెట్ పరీక్ష కోసం ఎదురు చూస్తున్న వారికి ఓయూ త్వరలోనే నోటఫికేషన్‌ను జారీ చేసి మంచి శుభవార్తను అందించనుందని ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ తెలిపారు. సెట్ నిర్వహణకు యూనివర్సిటీ తగిన ఏర్పాట్లను చేస్తుందని వీసీ చెప్పారు.

## ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు 50 మార్కులు కటాఫ్‌గా ప్రకటించాలి

సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** కానిస్టేబుల్ మెయిన్ పరీక్షలలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌లను అమలు చేయాలని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 16వేల పోలీసు రిక్రూట్‌మెంట్ కానిస్టేబుల్ పరీక్షలలో కటాఫ్ మార్కులను కేటాయించాలని సిఎం కెసిఆర్ లేఖ రాసారు. 16వేల పోలీసు రిక్రూట్‌మెంట్ కానిస్టేబుల్ పరీక్షలలో కటాప్ మార్కులను కేటాయించారు. 15వేల మంది ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సిఎల్‌పి నేత భట్టి ప్రస్తావించారు. ఎస్టీ,ఎస్టీ, బిసిలకు ఇచ్చినట్లు ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు కటాఫ్ మార్కులను ప్రకటించాలన్నారు. ఎస్సి,ఎస్టీ 40, బిసి-50, ఓసిలకు 60 మార్కులు కటాఫ్ ఇచ్చారు. ఈడబ్ల్యుఎస్ వాళ్లకు కూడా 50 మార్కులు కటాఫ్‌గా ప్రకటించారు. విద్యార్థుల భవిష్యత్తు, వయస్సును కోల్పోకుండా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ, కెటిఆర్, హోంమంత్రి వెంటనే స్పందించాలన్నారు. వారం రోజుల్లో ఫలితాలు ఇస్తున్నారు. ఈడబ్ల్యుఎస్ పక్షాన కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేకపోతే ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు పక్షాల ఆందోళన చేపడతామన్నారు.

## లిక్కర్ స్కాం.. చార్టెడ్ అకౌంటెంట్ గోరంట్ల బుచ్చిబాబుకు సిబిఐ సమన్లు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో సిబిఐ వి చారణ మరింత వేగం పుంజుకుంది. ఈ కేసుకు సంబంధించి తాజాగా హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ గోరంట్ల బుచ్చిబాబుకు సిబిఐ తాఖీదులు జారీచేసి విచారణకు రావాలని ఆదేశించింది. కాగా బుచ్చిబాబు రాబిన్ డిస్టిల్లరీస్‌తో పాటు లిక్కర్ స్కాంలో నిందితులుగా వున్న పలువురికి చార్టెడ్ అకౌంటెంట్ గా పనిచేయడంతో సిబిఐ ఇతన్ని టార్గెట్ చేసింది. ఈ కేసులో ఇప్పటికే విజయ్ నాయర్, బోయిన్‌పల్లి అభిషేక్ రావులను అరెస్టు చేయగా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాతో పాటు పలువురిని విచారించడం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బుచ్చిబాబు ఇచ్చే వాంగ్మూలం లిక్కర్ స్కాం మరోమలుపు తిరిగే వీలుంది.

## హైకోర్టు ఆదేశాల ప్రకారం సాయిబాబాను తక్షణమే విడుదల చేయాలి

● రాష్ట్ర పౌర హక్కుల సంఘం డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్, చిత్రంలో నారాయణరావు తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసిన జి.ఎన్.సాయిబాబాతోపాటు మరో నలుగురిని హైకోర్టు ఆదేశాల ప్రకారం తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. సాయిబాబాను బాబె హైకోర్టు నిర్దోషిగా నిర్ధారించి విడుదల చేయాలని ప్రకటించగానే దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు హర్షం వ్యక్తం చేశారని, అయితే ఒక్క రోజు వ్యవధిలోనే హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు నిలిపివేయడంతో పౌర సమాజం హర్షం కాస్త అవిరైపోయిందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ న్యాయస్థానాలు స్వతంత్రంగా వ్యవహరించి సామాజిక న్యాయం అందించాలని, సాయిబాబా విడుదలను ఉప సంహరించుకోవాలని, ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను నిరసిస్తూ ఆందోళన చేసిన 40 మంది ప్రొఫెసర్లు, విద్యార్థులను అరెస్టు చేసి నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాయిబాబాను 2014లో అరెస్టు చేసేనాటికి నేర చరిత్ర లేదని, ఏ నేరాలకు పాల్పడలేదని, ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారని జాతీయ దర్యాప్తు సంస్థ అక్రమ కేసులో జైలుకు పంపడంతో ఉద్యోగం కాస్తా ఊడిపోయిందని, కుటుంబం కాస్తా చితికిపోయి అష్టకష్టాల పాలైందని, పిల్లల చదువులు దెబ్బతిన్నాయని, అతనికి చిన్నతనంలోనే పోలియో సోకడంతో 90 శాతం వికలాంగుడై చక్రాల బండికి పరిమితమైనారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి పాలనల ప్రజాస్వామిక వాదుల మెదడుపై ప్రత్యామ్నాయ సిద్ధాంత మేధావులపై దాడులు పెరిగాయని, క్రూరమైన ఉపా చట్టం కింద జైళ్లలో నిర్బంధిస్తున్నారని ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గిన తరువాత వారి అమా యకత్వం రుజువై విడుదలైన సందర్భాలు అనేకం ఉన్నాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు జి.జబాలి, విష్ణువర్ధన్‌రావు, టి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడు సత్యనారాయణకు డబుల్ బెడ్ ఇల్లు కేటాయింపు

**దీనగాథపై స్పందించిన మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** గాజుల రామారం షాపూర్‌నగర్‌లో నివసిస్తున్న సత్యనారాయణ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లును కేటాయిస్తూ మేడ్చేల్ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. సత్యనారాయణ గత యేడాది మే నెలలో విద్యుత్ ప్రమాదానికి గురై రెండు చేతుల కొల్పోయారు. దీంతో కుటుంబాన్ని పోషిస్తుంది. రెండు చేతుల లేని సత్యనారాయణకు అన్నం తినిపించడం వంటి రోజు వారి పనులకు ఆయన ఐదేళ్ల కూతురు చందన ప్రియ చూస్తున్నది. రెండుచేతులు కోల్పోయిన తరువాత ఏ పనిచేసేందుకు వీలు లేకపోవడంతో తనకు వికలాంగుల ఫించన్ మంజూరు చేయాలని సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. దీంతోపాటు కేవలం తన భార్య సంపాదించే డబ్బులతో ప్రస్తుతం ఉన్న ఇంటి అద్దె సైతం కట్టలేని పరిస్థితి ఏర్పడిందని, మానవత దృక్పథంతో తమకు ఉండడానికి ఒక గూడు కల్పించాలని ఆయన కుటుంబ విజ్ఞప్తి చేసింది. సత్యనారాయణ ధీనగాధ మంత్రి కెటిఆర్ దృష్టికి మీడియా ద్వారా రావడంతో ఆయన వెంటనే స్పందించారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు బాలానగర్‌లో చిత్తారమ్మ బస్తీలో ఆయనకు డబుల్ బెడ్ రూం అధికారులు కేటాయించారు. ఇందులో సంబంధించిన ఇంటి కేటాయింపు ఆర్డర్‌ని అందజేశారు. సదరం సర్టిఫికెట్ ఇప్పించి త్వరలో వికలాంగుల ఫించన్ అందిస్తామని అధికారులు తెలిపారు.

## ఎంబిఎలో 86.. ఎంసిఎలో 99శాతం సీట్ల కేటాయింపు

● 21లోపు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించి ఐసెట్-2022లో సీట్ల కేటాయింపును చేపట్టారు. ఈ నెల 10 నుంచి 14 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తికాగా.. 10 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సీట్లను కేటాయించినట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ, ఎంసీలో మొత్తం 261 కాలేజీల్లో 26,201 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 23,001 సీట్లను కేటాయించినట్లు తెలిపారు.

మరో 3,192 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 21 లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఐసెట్-2022లో 61,613 మంది అర్హత సాధించారు. వారిలో 31,955 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అందులో 31,258 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 23,001 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 829 సీట్లు కేటాయించారు. 77 కాలేజీల్లో 100 శాతం సీట్లు కేటాయించినట్లు నవీన్ మిత్తల్ తెలిపారు. ఎంబీఏకి సంబంధించి రాష్ట్రంలో 20 ప్రభుత్వ, 230 ప్రైవేటు, మరో 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో కలిపి 23,525 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 20,336 సీట్లు కేటాయంచారు. మొత్తం సీట్లలో 86.44 శాతం సీట్లు కేటాయించారు. ఇక ఎంసీఏలో 16 ప్రభుత్వ, 27 ప్రైవేటు కాలేజీలు ఉండగా వాటిలో 2676 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 2673 సీట్లు కేటాయించారు. మొత్తం సీట్లలో 99.89 శాతం సీట్లను కేటాయించారు.

## ఎసిబి వలలో వేములవాడ మున్సిపల్ కమిషనర్

లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వైనం



ఎసిబికి పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో ఏసీబీ అధికారులకు మరో అవినీతి చేప చిక్కింది. వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు మంగళవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మీడియాతో ఏసీబీ డీఎస్పీ భద్రయ్య మాట్లాడుతూ 5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న వెజ్ మార్కెట్ కాంట్రాక్టర్ మహేష్ వద్ద సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సత్యం అనే వ్యక్తి నుండి డబ్బులు డిమాండ్ చేసిన విషయం నిర్ధారణ అయిందన్నారు. నవంబర్ వరకు కూరగాయల మార్కెట్‌ను సిద్ధంగా ఉంచాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో కాంట్రాక్టు పొడగింపు కోసం మున్సిపల్ కమిషనర్‌ను సదరు కాంట్రాక్టర్ ఆశ్రయించాడన్నారు. పనుల పొడగింపు కోసం కమిషనర్ కాంట్రాక్టర్‌ను 50 వేల రూపాయలు డిమాండ్ చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ఏసీబీ పోలీసులను ఆశ్రయించగా ఏసీబీ రంగంలోకి దిగారు. మంగళవారం ఉదయం వేములవాడ మున్సిపల్ కార్యాలయం కమిషనర్ కాంట్రాక్టర్ సత్యం నుండి రూ. 30వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కూడా సోదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పూర్తి విచారణ అనంతరం కేసు నమోదుచేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

**అవినీతిపరుల సమాచారం అందించాలి: ఎసిబి డిఎస్పీ భద్రయ్య**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజాసమస్యలు పరిష్కరించడానికి లంచం డిమాండ్ చేస్తే ఆ సమాచారాన్ని నిర్భయంగా ఇవ్వండి. ప్రభుత్వం ప్రజాసేవ చేసేందుకే వేతనం అందిస్తోంది. కొంతమంది అధికారులు, సిబ్బంది అవినీతికి అలవాటుపడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. పట్టుబడిన శ్యాంసుంద్‌రావుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసిబి డిఎస్పీ భద్రయ్య అన్నారు.

## క్రెడిట్స్ బేస్డ్ డిటెన్షన్‌పై జెఎన్‌టియు నిర్ణయానికి గవర్నర్ తమిళిసై అభినందనలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** క్రెడిట్ బేస్ట్ డిటెన్షన్ విధానంపై విద్యార్థులకు అనుకూలంగా జవహార్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అధికారులు తీసుకున్న నిర్ణయానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అభినందనలు తెలిపారు. క్రెడిట్ బేస్ట్ డిటెన్షన్‌పై విద్యార్థులు పలుమార్లు గవర్నర్ తమిళ సై కి పిటిషన్లు ఇచ్చినట్టు గవర్నర్ కార్యాలయం తెలిపింది. మాజీ రాష్ట్రపతి ఏజీజే అబ్దుల్ కలామ్ జయంతి అయిన అక్టోబర్ 15న గవర్నర్ జేఎన్‌టీయూ విద్యార్థులుతో ట్విట్టర్ వేదికగా అభిప్రాయాలను పంచుకోగా.. క్రెడిట్ బేస్డ్ డిటెన్షన్ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విద్యార్థులకు మేలు జరిగేలా చూడాలని గవర్నర్ ఆదేశాల మేరకు గవర్నర్ కార్యాలయం జేఎన్‌టీయూ అధికారులకు లేఖ రాశారు. దీంతో విద్యార్థుల ఫిర్యాదుల మేరకు.. గవర్నర్ సూచన మేరకు ఈ ఏడాది విద్యార్థులకు క్రెడిట్ బేస్డ్ డిటెన్షన్ విధానంలో విద్యార్థులకు అనుకూలంగా మార్పులు చేసినట్టు గవర్నర్ కార్యాలయం తెలిపింది. ఇందుకు యూనివర్సిటీ అధికారులకు గవర్నర్ అభినందనలు తెలిపినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.



రివార్డులు అందుకున్న పోలీసు అధికారులతో కొత్వాల్ ఆనంద్

## సత్వరమే నేరగాళ్లను అరెస్టు చేసిన పోలీసులకు కొత్వాల్ రివార్డులు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** గోపాలపురం, సుల్తాన్‌బజార్, సైఫాబాద్ పోలీసు స్టేషన్ల పరిధు ల్లో జరిగిన నేరాలపై సత్వరం స్పందించి గంటల వ్యవధిలోనే నేరగాళ్లను అరెస్టు చేసినందుకు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసినందుకు మూడు పోలీసు స్టేషన్లకు చెందిన అధికారులు, సిబ్బందికి కొత్వాల్ ఆనంద్ మం గ ళవారం రివార్డులు అందించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వీటిని అందించారు. ఇందులో మొదటి ఘటనలో గోపాలపురం పరిధిలో ఓ పెట్రోల్ బంక్ వద్ద నిలుచున్న మహిళపై దుండగుడు దాడిచేసి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని పారిపోయాడు. దీనిపై వెంటనే స్పందించిన ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ గౌడ్, అదనపు ఇన్‌స్పెక్టర్ కోటయ్య, డిఎస్ఐ రాజు నాయక్, కానిస్టేబుళ్లు కమలాకర్, ధన్‌రాజ్‌లు రంగంలో దిగి గంటల వ్యవధిలోనే నే రగాడిని పట్టుకుని బాధితురాలికి న్యాయం చేశారు. సుల్తాన్‌బజార్‌లో జరిగిన ఘటనలో పాదచారిపై ఇద్దరు దుండగులు దాడిచేసి అతని వద్దవున్న సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుళ్లు రాకేష్ కుమార్, నరేందర్ కుమార్, అఫ్రోజ్‌లు నాలుగు గంటల వ్యవధిలోనే నిందితుల ను అరెస్టు చేశారు. మూడవ ఘనలో అమ్మవారి విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మతపరమైన అల్లర్లకు కొందరు ప్రయత్నించగా దీనిపై వెంటనే స్పందించిన సైఫాబా ద్ ఇన్‌స్పెక్టర్లు రాజు నాయక్, సత్తయ్య, ఎస్ఐలు సురేష్ రెడ్డి, నిరంజన్, కానిస్టేబుల్ వేణు యాదవ్, నాంప ల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా, బేగంపేట్ ఎస్ఐ అనూష, ఆర్‌పేట్ కానిస్టేబుల్ షాగుఫాలు రంగంలో దిగి స్వల్ప వ్యవధిలోనే అంతా సవ్యంగా సాగేలా చేయడంతో పాటు ఎటువంటి ఘటనలకు తావులేకుండా చూశారు. ఈ మూడు ఘటనల్లో విశేష ప్రతిభ కనబరచిన అధికారులు, సిబ్బందిని కొత్వాల్ ఆనంద్ అభినందించడంతో పాటు వారికి నగదు రివార్డులు అందించారు.

# క్షుద్ర పూజల అనుమానంతో తండ్రీకొడుకుల హత్య!




ఎన్.నరసింహాశర్మ హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సిపి మహేష్‌భగవత్, డిసిపి రక్షితమూర్తి, ఎసిపి నరేష్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (ఉప్పల్, నేరేడ్‌మెట్), అక్టోబరు 18. ప్రభాతవార్త:** ఉప్పల్‌లో సంచనలం సృష్టించిన జంట హత్యల కేసు మిస్టరీని రాచకొండ ఎస్ఒటి పోలీసుల సహకా రంతో ఉప్పల్ పోలీసులు ఛేదించారు. క్షుద్ర పూజలు చేశారనే కారణంతోనే ఉప్పల్‌కు చెందిన పూజారి నర్సింహుల నరసింహాశర్మ, అతని కుమారుడి శ్రీనివాస్‌లను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి మహేష్‌భగవత్ కేసు వివరాలు వెల్లడించారు. ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న హనుమసాయికాలనీలో నివాసం ఉండే నరసిం హుల నరసింహాశర్మ (78) పౌరోహిత్యం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అతని కుమారుడు శ్రీనివాస్(35) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తూ మలేసియా నుంచి రెండు నెలల క్రితం నగరానికి వచ్చి తండ్రి వద్దే ఉంటున్నాడు. ఈ నెల 14న ఇద్దరు దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం, మామిడిపల్లికి చెందిన లిక్కి వినయ్ యోగేందర్‌రెడ్డి అలియాస్ వినయ్‌రెడ్డి అలియాస్ చింటూ (31)తోపాటు, చంపాపేటకు చెందిన అతని స్నేహితుడు యల్లా బాలకృష్ణ అలియాస్ బాలు (33) ప్రధాన నిందితులుగా గుర్తించారు. వీరిని సుచిత్ర వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కేసు విషయాలు వెల్లడైనట్లు తెలిపారు. లిక్కి వినయ్‌కుమార్‌రెడ్డి తండ్రి పరమ యోగేం దర్‌రెడ్డి రాజకీయ కక్షల కారణంగా 1991లో తుకారాంగేట్‌లో హత్యకు గురైనట్లు తెలిపారు. తన అన్న, సోదరిమణులతో కలిసి ఉప్పల్‌లోని అమ్మమ్మ ఇంట్లో ఉండే వాడని సిపి తెలిపారు. అప్పటి నుంచి వినయ్ మేనమామ జంగారెడ్డితో కలిసి పూజారి ఇంటికి వచ్చి వెళ్లేవాడని, మృతుడు నరసింహాశర్మను తాత అని పిలిచే వాడని తెలిపారు. ఎంతో చనువుగా ఉంటూ వినయ్ పూజలకు అకర్షితులైనట్లు తెలిపారు. పూజలతో ఏదైనా సాధించవచ్చని మూఢనమ్మకంతో వినయ్ ఉన్నట్లు తెలిపారు. 2016లో వినయ్ కుమార్ ఎస్ఐ పరీక్ష హాజరుకాగా ఆ సమయంలో ఎస్ఐ ఉద్యోగం వచ్చేందుకు పూజలు చేయిస్తానని నరసింహాశర్మ రూ.6లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. కిస్మత్‌పురకు చెందిన వలీతో కలిసి మరో 12లక్షల 50వేలు ఇచ్చినట్లు తెలిపారు. వినయ్‌కు ఎస్ఐ ఉద్యోగం రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నరసింహాశర్మను డిమాండ్ చేశారు. వలీ రూ.12లక్షలు నగదు, మరో రెండున్నర లక్షల చెక్‌లు ఇవ్వ గా, నరసింహాశర్మ డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. అదే విధంగా కాంట్రాక్టర్ వరుణ్‌తో కలిసి వినయ్ రూ.13.50 లక్షలు మరో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. వరుణ్ తిరిగి చెల్లించకపోవడంతో వరుణ్‌పై పూజలు చేయాలని మృతుడు నరసింహాశర్మను సంప్రదించినట్లు తెలిపారు. పూజల కోసం రూ.40వేలు కూడా ఇచ్చినట్లు తెలిపారు. వరుణ్ కొద్ది రోజులకు సగం డబ్బులు తిరిగి ఇవ్వడంతో పూజల కారణంగానే డబ్బులు ఇచ్చారని వినయ్ వద్ద నుంచి నరసింహాశర్మ రూ.లక్షన్నర వసూలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 2019లో నిందితుడు వినయ్ జీవితంలో స్థిరపడలేనని నరసింహాశర్మను సంప్రదించగా, గ్రహాలు సరిగ్గా లేవని, విదేశాలకు వెళ్లమని సూచించి మరో రూ.11వేలు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. పూజ అనంతరం వినయ్ ఆస్ట్రేలియాకు వెళ్లి కరోనా కారణంగా మధ్యలోనే తిరిగి వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే అప్పటి నుంచి వినయ్ తన వద్ద నుంచి ఎస్ఐ ఉద్యోగం కోసం తీసుకున్న డబ్బులతోపాటు, పూజలు చేస్తానని తీసుకున్న డబ్బులు ఇవ్వాలని నరసింహాశర్మపై ఒత్తిడి తీసుకుని వచ్చినట్లు చెప్పారు. ఇదే క్రమంలో నిందితుడు వినయ్ పహాడిషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు కావడం, అనా రోగ్యంతో బాధపడుతుండడంతో పాటు, మానసిక వేదన చెంది దీనికి నరసింహాశర్మ కారణమనే భావన పెంచుకున్నట్లు చెప్పారు. తనకు డబ్బులు ఇవ్వకుండా చేతబడి చేసిన కారణంగా నరసింహాశర్మను హత్య చేయాలని పథకం రచించినట్లు తెలిపారు.

**జంట హత్య కేసులో ఎనిమిదిమంది పాత్ర**

జంట హత్య కేసులో పోలీసులు ఎనిమిది మంది పాత్ర ఉన్నట్లు నిర్ధారించారు. పూజారి నరసింహాశర్మపై కోపంతో ఉన్న వినయ్ తనకు చేతబడి చేశారని పూజారిని హత్య చేయాలని నిర్ధారించుకున్నాడు. ఇదే క్రమంలో అతని స్నేహితుడు యల్లా బాలకృష్ణ33, అదే గ్రామానికి చెందిన లాల్ జగదీష్‌గౌడ్36 సహాయం తీసుకున్నారు. వీరితోపాటు బంజారివాడికి

**పక్కా ప్రణాళికతోనే హత్యలు.. ఐదుగురు నిందితుల అరెస్ట్**

చెందిన గన్వయ రామ్56, గైక్వాడ్ శ్యామ్ సుందర్ అలియాస్ శ్యామ్42 పరిచయం అయ్యారు. అందరూ కలిసి ప్రణాళిక హత్యకు ప్రణాళిక రూపొందించారు. మృతుడి ఇంటి ఎదురుగా ఉన్న వెంకటేశ్వర డీలక్స్ హాస్టల్‌లో గన్వయరామ్‌ను ఉంచి నరసింహాశర్మ కదలికలు గమనించారు. హత్యకు ముందు వినయ్, యల్లా బాలకృష్ణలు హాస్టల్లోనే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 14వ తేదిన నరసింహాశర్మ ఇంటి పనిమనిషి గేటు తెరిచి వెంటనే అకస్మాత్తుగా కొడవలి, కత్తితో పొడిచి చంపినట్లు తెలిపారు. మరో నిందితుడు బాలకృష్ణ అడ్డువచ్చిన శ్రీనివాస్ చాతీపై కత్తితో పొడిచినట్లు తెలిపారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా అక్కడి నుంచి పరారైనట్లు సిపి తెలిపారు. అనంతరం వీరికి గడ్డి కార్తీక్, వాకిటి సుధాకర్‌రెడ్డిలు ద్విచక్ర వాహనాన్ని అందించారని, నేరం జరిగిన తర్వాత తప్పించుకునేందుకు నిందితులకు వీరు డబ్బులు పంపించినట్లు తెలిపారు. నిందితుడు వినయ్ రక్తం ఉన్న బట్టలు అతని తల్లి లిక్కి సావిత్రి ఉతికినట్లు సిపి తెలిపారు. దీంతో ఆమెపై కూడా కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి కత్తులతోపాటు, ఒక మోటర్‌సైకిల్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు చేధించడంతో ప్రతిభ కనబర్చిన ఎసిపి నరేష్‌రెడ్డి, ఎస్ఒటి ఎసిపి వెంకన్ననాయక్, ఇన్‌స్పెక్టర్ రాములు, సిఐ ఆర్.గోవిందరెడ్డి, ఎస్ఐ బి.నెహ్రూ ఇతర సిబ్బందిని సిపి అభినందించారు. ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీతారాంనాయక్, మోహన్‌నాయక్, డిటి నాయక్ తదితరులు

### కేంద్రంలోనూ జనాభా దామాషా ప్రకారం
# రిజర్వేషన్లు అమలు చేయాలి

## 25 యేళ్ల కల నెరవేర్చిన సిఎంకు కృతజ్ఞతలు

### ఆదివాసీ-గిరిజన మేధావులు, ఉద్యోగుల సదస్సులో వక్తలు

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** కేంద్రంలోనూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని గత 25ఏళ్లగా ఉన్న తమడిమాండ్‌ను నెరవేర్చినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆదివాసి-గిరిజన మేధావులు అన్నారు. ఈమేరకు మంగళవారం బంజారాహిల్స్ లోని బంజారాభవన్‌లో రోడ్స్ అండ్ బిల్డింగ్ ఛీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ అధ్యక్షతన ఈసదస్సును నిర్వహించారు. దీనికి మాజీ ఎంపి సీతారాంనాయక్, మాజీ ఐపిఎస్ డిటి నాయక్, జెటిసి పాండురంగానాయక్, ఐటిడిఏ అధికారి ప్రభాకర్, ,సైదానాయక్, ఆదివాసీ నేత ప్రభాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు తాము గొప్ప స్థానాల్లో ఉన్నామన్నారు. కేంద్రంలో ప్రస్తుతం 7.5శాతం ఉన్న రిజర్వేషన్లను 10శాతానికి పెంచాలన్నారు. అలాగే ఎస్సీలకు ఎస్సీ కమిషన్ ఉన్నట్లే ఎస్టీలకు కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా ఉపాధ్యా రంగాల్లో కొంత ఇబ్బంది ఉందని గోండు ఆదివాసీ గుడాల్లో స్థానికత ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. తెలంగాణలోని తండాలను, గూడెలను పంచాయితీలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఈసమావేశంలో గిరిజన మేధావుల సంఘ: అధ్యక్షులు రామదాసు నాయక్, విశ్వవిద్యాలయాల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ నారాయణనాయక్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నదుల అనుసంధాన భేటీకి తెలంగాణ దుమ్మా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** గోదావరి,కావేరీ నదుల అనుసంధానంపై పట్టుదలతో ఉన్న కేంద్రం సంబంధిత భాగస్వామ్య రాష్ట్రాల ఇంజనీరింగ్ అధికారులతో మరోసారి సమావేశం నిర్వహించింది. ఈ మేరకు మంగళవారం ఈసారి బెంగుళూరులో నిర్వహించింది. కాగా, ఈ భేటీకి తెలంగాణ ఇంజనీరింగ్ అధికారులు హాజరు కాలేదు. తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచి గోదావరి, కావేరీ నదుల అనుసంధానాన్ని వ్యతిరేకిస్తోంది. ఈ అనుసంధానంతో తెలంగాణకు వచ్చే మిగులు జలాల వాటా ఎంతో తేల్చాలని, తెలంగాణ అనుమతి లేకుండా గోదావరీ నీళ్ల తీసుకెళ్లలేరని వాదిస్తోంది. జాతీయ జలాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బెంగుళూరు వేదికగా ఈ సమావేశం జరిగింది. ఈ నదుల అనుసంధానం ద్వారా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడుకు సాగునీరు... అలాగే కర్ణాటక, పుదుచ్చేరికి తాగునీరు ఇవ్వాలనేది కేంద్ర అధికారుల యోచన. ఈ నేపథ్యంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,తమిళనాడు,కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులను కేంద్ర జలాభివృద్ధి సంస్థ ఆహ్వానించగా, దీనికి తెలంగాణ అధికారులు ఎవ్వరూ వెళ్లలేదని సమాచారం. కాగా, నదుల అనుసంధానంతో ముడిపడ్డ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయ సాధన కోసం కేంద్ర ప్రయత్నం చేస్తోంది. తరలించే గోదావరి మిగులు జలాల్లో 247 టిఎంసీలలో ఆవిరయ్యే నీరు పోగా, మిగిలిన 235 టిఎంసీలలో ఏపీకి 79.92 టిఎంసీలు, తెలంగాణకు 65.8 టిఎంసీలు,తమిళనాడుకు 84,28 టిఎంసీలు ఇచ్చేలా కేంద్రం ముసాయిదా డిజైన్ చేసింది. దీనిపై చత్తీస్‌గఢ్,కర్ణాటకతో పాటు కేరళ,పుదుచ్చేరి,మహారాష్ట్ర అభ్యంతరాలు వెల్లడించాయి. తరలించే నీటిలో తమకు కూడా వాటా కావాలని కర్ణాటక డిమాండ్ చేస్తోంది. అదీగాక తెలంగాణలో గోదావరి జలాల తరలింపు కోసం ఇచ్చంపల్లి వద్ద నిర్మించే బ్యారేజీతో 9వేలకు పైగా హెక్టార్ల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. కాగా, ముందు గోదావరి నదిలో నీటి లభ్యతపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం చేయాలని తెలుగు రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. మిగులు జలాల లెక్కలు తేల్చకుండా నీటిని తరలిస్తే నష్టపోతామని ఆయా రాష్ట్రాలు వెల్లడించాయి.

# రైతన్నకు అందని పంట పరిహారం

- అమలు చేయని బీమా
- దెబ్బతిన్న చేలకు పరిహారం శూన్యం
- పంట నష్టాలతో అన్నదాతల వ్యధ



**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పరిహారం అందక అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. రాష్ట్రంలో పంటల బీమా పథకాలను అమలు చేయకపోవడం రైతాంగానికి శాపంగా పరిణమించింది. రెండేళ్లుగా రాష్ట్రంలో ఎటువంటి పంటల బీమా పథకాలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని (పీఎంఎఫ్‌బీవై) రాష్ట్రంలో అమలు చేయడంలో వ్యవసాయ శాఖ తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా భారీ వర్షాలు, వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి వాటితో పంటలు దెబ్బతినడంతో వాటికి పెట్టిన పెట్టుబడులను కోల్పోయి రైతాంగం ఆర్థిక నష్టాల ఊబిలో కూరుకుపోతోంది. దేశ వ్యాప్తంగా 2016-17 సంవత్సరం నుండి పీఎం ఫసల్ బీమా యోజన పథకం పేరుతో కేంద్రం వ్యవసాయ పంటలకు బీమా పథకాన్ని అమలు చేస్తుస్తోంది. ఈ పథకం కింద టెండర్ల ద్వారా ఖరారు చేసిన ప్రీమియం మొత్తంలో రైతులు వానాకాలం పంటలకు గరిష్టంగా 2 శాతం, యాసంగి పంటలకు 1.5 శాతం, వాణిజ్య, ఉద్యాన పంటలకు 5 శాతం ప్రీమియంను చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన ప్రీమియం సొమ్మును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలి. ఈ పథకాన్ని 2020 సంవత్సరం నుండి కేంద్రం అమలు చేసే విషయంలో కేంద్రం స్వచ్ఛందం చేసి రాష్ట్రాలకే నిర్ణయాన్ని వదిలివేసింది. తుపాన్లు, వరదలు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు, సహజంగా జరిగే అగ్ని ప్రమాదాలు, తెగుళ్ల వంటి వాటి వల్ల జరిగే పంట నష్టాలకు ఈ బీమా పరిహారం అందుతుంది. అయితే రెండేళ్లుగా ఈ పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆసక్తి చూప లేదు. ఇక ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రాలు ఈ పథకం స్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాక పోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ప్రస్తుత వానాకాలం సీజనులో అతి భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 14 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, సోయా, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయి. మరో 2.5 లక్షల ఎకరాల్లో పంటలపై ఇసుక, బురద మేటలు వేశాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండలంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మొక్కజొన్న పంట మొలక దశ నుండి మోకాళ్ల ఎత్తు దశలో ఉండగా ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. చేలల్లో నీరు చేరంతో పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగిపోయాయి. ఈ నేపథ్యంలో వరద దెబ్బతిన్న పంటల విలువ సుమారు 1.200 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అంచనా వేశాయి. మరల ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని దాదాపు 2.50 లక్షలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు మరోసారి దెబ్బతిన్నాయి. దీంతో రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కన్పించడం లేదు. ఈ పరిస్థితుల్లో పంటల బీమా లేకపోవడంతో భారీగా నష్టపోవాల్సి వచ్చిందనే అసంతృప్తి రైతాంగంలో వ్యక్తమవుతోంది.

# ప్యాకేజి స్టారంటే ఇక ఊరుకోను, చెప్పుతో కొడతా

- చర్చా వేదికలకు వెళ్లండి, వైకాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాదడంటూ కేడర్‌కు ఆదేశం
- పల్నాటి బ్రహ్మనాయుడు నాకు ఆదర్శం, అందరిని గౌరవిస్తా,
- అధికార పార్టీ కాపు నాయకులు ఆ పార్టీకి ఊడిగం చేసుకోండి
- తెలంగాణలో 2 నుంచి 7 ఎంపి స్థానాలకు పోటీ చేస్తాం: పవన్



**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీతో పొత్తున్నా, ఆ పార్టీతో కలసి ముందుకు వెళ్ళలేక పోతున్నా మని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసారు.తమను ఆ పార్టీ రోడ్డు మ్యాప్ అడగమేమీటని,దీనిపై అనేక విమర్శలు వచ్చాయన్నారు.ఆ పార్టీపై తమ పార్టీ సంబంధాల గురించి ఆయన మాట్లాడుతూ ఇక ఈ రోజు నుంచి రాష్ట్ర రాజ కీయ ముఖచిత్రం మారుతుందన్నారు.ఆయన మంగళవారం జన సేనపార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లా డుతూ వైకాంగ్రెస్ పార్టీ నేతలపై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేసారు.తనను తరచు ప్యాకేజీ స్టార్ అంటూ వైకాంగ్రెస్ నేతలం టున్నారన్నారు.ఇకపై అలా మాట్లాడితే చెప్పుతీసుకుని కొడతా నన్నారు.తాను ఎవ్వరినైనా గౌరవ భావంతో మాట్లాడతానన్నారు. తక్కువ చేసి మాట్లాడితే తాను తీవ్రంగా మాట్లాడతానన్నారు. తాను ఏదీ మాట్లాడినా భావస్వేచ్ఛకు లోబడే మాట్లాడతానన్నారు. తనను చులక చేసి మాట్లాడితే వారిని సహించనన్నారు.చెప్పు తీసుకుని కొడతానన్నారు.సభ పూర్వకంగా ఆయన చెప్పు తీసి చూపించారు.గతం,వర్తమానం,భవిష్యత్తు అన్ని మాట్లాడాకుం దామన్నారు. తాను స్కార్పియోలు కొంటే ఎవ్వరిచ్చారని ప్రశ్నిం చారన్నారు. గత 8 ఏళ్ళగా తాను ఆరు సినిమాలు చేసాన న్నారు. రూ.100కోట్ల నుంచి రూ.120 కోట్లు ఆదాయం సం పాదిం చానన్నారు. రూ.33 కోట్లు పైగా పన్నులు చెల్లించానన్నారు. తన పిల్లల పేరిట ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసి పార్టీ కార్యా లయం కోసం ఇచ్చామన్నారు. రెండు రాష్ట్రాల సీఎం సహాయనిధికి రూ.12 కోట్లు అయోధ్య రామాలయ నిర్మాణానికి రూ.30లక్షలు ఇచ్చా నన్నారు.పార్టీ పెట్టిన దగ్గర నుంచి బ్యాంకుల్లో రూ.15.58కోట్లు కార్పస్‌ఫండ్ విరాళాలు వచ్చాయన్నారు.కౌలు రైతు భరోసా యాత్ర కోసం రూ.3.50కోట్లు వచ్చాయన్నారు.ు నా సేన కోసం నా వంతు"కు రూ.4కోట్లు అందాయన్నారు.తనను ప్యాకేజీ.ప్యాకేజీ అంటే వైకాంగ్రెస్ గుండాల దవడ వాచిపోయేటట్లు కొడతానని, ఇంతకాలం తన సహనం వారిని కాపాడిందన్నారు.వారిని ఒంటి చేత్తో పీక పీసికీ చంపేస్తానన్నారు.తాను యుద్దానికి సిద్దంగా ఉన్నానని,రాడ్లతోనా!,హాకీ స్టిక్కులతోనా దేనితో వస్తారో రండి ,తేల్చుకుందామంటూ సవాల్ చేసారు.అధికార పార్టీలో అందరు నీచులని తాను అనన్నారు.కానీ వారి సముహం ఎక్కువ అన్నారు.కులాల పేరు పెట్టి విమర్శలు ఏమిటన్నారు.కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని నేను ఊరికే చెప్పలేదన్నారు,పల్నాటి బ్రహ్మనాయుడిని ఆదర్శంగా తీసుకుని చెప్పానన్నారు. నిమ్మవర్గానికి చెంది కన్నమనాయకుడిని సైనాకాధిపతిని చేసారన్నారు.,అన్ని కులాలు సమానమని చెప్పేందుకు చాపకూడు సిద్దాంతం తెచ్చారన్నారు.అధికార పార్టీ కాపు నాయకులు ఊడిగం చేసుకోవచ్చునన్నారు.కానీ కాపులను లోకువ చేయెద్దని వ్యాఖ్యానించారు. భారతమ్మను తిడితే మీకు బాధ కలిగిందే, మా అమ్మ అంజనమ్మను తిట్టినప్పుడు మీ క్యాడరును ఎందుకు అదుపు చేయలేక పోయారన్నారు. వైకాంగ్రెస్ పార్టీ గుండాలు పద్ధతిగా మాట్లాడితే పద్ధతిగానే వ్యవహరిస్తామన్నారు.లేకుంటే చెప్పుతో కొడదామని, ప్రతి ఒక్కరు డిబేట్లుకు వెళ్ళండి, ఏమైనా తేడాగా మాట్లాడితే పబ్లిక్ బాదేయండంటూ పవన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. తమకు భారతీయ జనతా పార్టీ అన్న, ప్రధాని మోడీ అన్న అపార గౌరవం,అభిమానం ఉన్నాయన్నారు. అంత మాత్రం చేత వారికి ఊడిగం చేయలేమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తుంటే విశాఖ వాళ్ళకు ఎందుకు కోపం రావడం లేదన్నారు. కార్మికుల్లారా,మీరు కదలిరండి,నేను నిలబడతానని ఆయన ఆవేశంగా మాట్లాడారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నేను అడ్డంగా నిలబడతానన్నారు.అవసరమైతే ప్రాణాలిస్తానన్నారు. ఉత్తరాంధ్ర గురించి వైకాంగ్రెస్ వారికి ఏమీ తెలుసునన్నారు. ఈ నేల మీద నాకు ప్రేమ ఉందన్నారు. కోనసీమలో వాళ్ళ మంత్రి ఇల్లు వాళ్ళే తగలెట్టేసీ, చిచ్చు పెట్టే ప్రయత్నం చేసారన్నారు.పోలీసులంటే మాకు కోపం లేదు, గౌరవమన్నారు. రేపు వాళ్లు తమ గొడుగు కింద పని చేయాల న్నారు.తెలంగాణ మహా చైతన్యం ఉన్న భూమి అన్నారు.త్యాగాల వలనే తెలంగాణా వచ్చిం దన్నారు. ఆ రాష్ట్రంలో రెండు లేదా ఏడు ఎంపీ సీట్లకు పోటీ చేస్తామన్నారు.

### బంజారాహిల్స్‌లోని ప్రైవేట్ స్కూల్‌లో దారుణం
## ఎల్‌కెజి విద్యార్థిపై ప్రిన్సిపల్ కారు డ్రైవర్ అత్యాచారం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. బంజారాహిల్స్ లోని డిఏవీ పబ్లిక్ స్కూల్‌లో ఎల్‌కెజి విద్యార్థిపై (4) ప్రిన్సిపల్ కారు డ్రైవర్ రజనీకుమార్ అత్యాచారం చేశాడు. గతరెండు నెలల నుంచి బాలిక ప్రవర్తనలో మార్పును గమనించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ప్రిన్సిపల్ కారు డ్రైవర్‌గా ఉన్న వ్యక్తి డిజిటల్ క్లాస్‌రూమ్‌లోకి వచ్చి చిన్నపిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. చాలామంది పిల్లలు డ్రైవర్ రజనీకుమార్‌ను చూసి భయపడుతున్నారని అతన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అడిగితే సమాధానం చెప్పలేని స్థితిలో చిన్నారని ఉందని, నిన్న నీరసంగా ఉండి ఏడవడంతో అసలు విషయం తెలుసుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## బిజెపి మునుగోడులో మనీనే నమ్ముకుంది
### టిఆర్ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు మండిపడ్డారు. మంగళవారం ఆయన టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వ్యవస్థలను బిజెపి భ్రష్టు పట్టించిందని, మునుగోడులో బిజెపి నేత వద్ద కోటి రూపాయలు దొరికాయని, ఉప ఎన్నికలో బిజెపి ప్రవహింపచేస్తున్న ధనానికి నిదర్శనమన్నారు. కేవలం డబ్బు పెట్టి ఉప ఎన్నికలో గెలవాలని బిజెపి చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులు కావడంతో బిజెపికి బుద్ధి చెబుతారన్నారు. బిజెపి జోకుడుగాళ్లు,తుపాకీ రాముళ్ల మాటలకు ప్రజలు లొంగరని, మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన గుర్తులను ఎవరికీ కేటాయించకూడదని తాము ఎన్నోసార్లు ఎన్నికల కమిషన్‌కు మొరపెట్టుకున్నామని, మా మాటను ఈసీ పెడచెవిన పెట్టడం దురదృష్టకరమన్నారు. మళ్లీ ఇప్పుడు ఎవరి ఒత్తిడితో రోడురోలర్ గుర్తుని కేటాయించారని, బిజెపి వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును ఈసీ తీరు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైతుబంధు కావాలా! మోడీ మీటర్లు కావాలా?

- రైతులు ఆలోచించి ఓటేయాలి.. బిజెపి అబద్ధపు ప్రచారాలను నమ్మొద్దు
- మునుగోడు రైతులతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** తెలంగాణ రాక ముందు... వచ్చిన తర్వాత పరిస్థితులను బేరీజు వేసుకొని మునుగోడు రైతులు ఆలోచించాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కోరారు. మునుగోడు నియోజకవర్గ రైతులతో కెటిఆర్ మంగళవారంనాడు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రైతులకు ప్రతీ సంవత్సరం ఉచిత కరెంట్ ఇచ్చేందుకు రూ.10,500 కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణనే అన్నారు. రైతుబంధు ద్వారా ఇప్పటి వరకు సుమారు రూ.58వేల కోట్లు అన్నదాతలకు అందించినట్లు కెటిఆర్ వివరించారు. కరోనా సంక్షోభ సమయంలోనూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల నుంచి ప్రతీ గింజ కొనుగోలు చేసినట్లు కెటిఆర్ తెలిపారు. ఇప్పటి వరకు లక్షా 17వేల కోట్ల రూపాయలతో ధాన్యం, ఇతర పంటలను కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ భూతాన్ని తరమికొట్టి... ఇంటింటికి మంచినీరు ఇచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని రైతులు ఆలోచించాలని కోరారు. లక్ష్మణ పల్లె, కృష్ణరాయిని పల్లె,శివన్నగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతోందని... కానీ కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల వాటాలు తీర్చకుండా మోకాలడ్డుతోందని కెటిఆర్ ఆరోపించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యుత్ సరఫరా కంపెనీలను ప్రైవేటు పరం చేసి ఉచిత విద్యుత్తును రైతులకు దూరం చేసేందుకు కుట్ర పన్నుతోందని కెటిఆర్ ధ్వజమెత్తారు. డిస్కంలు ప్రైవేటు పరమైతే పెట్రోల్ ధరల మాదిరే విద్యుత్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వ కుట్రలు ఫలిస్తే రైతుల మోటార్ల వద్ద ప్రీపెయిడ్ మీటర్లు వస్తాయని, అప్పుడు ముందస్తుగా డబ్బులు కడితేనే విద్యుత్ అందే పరిస్థితి వస్తుందన్నారు. ప్రైవేటు కంపెనీల ద్వారా ధాన్యాన్ని సేకరించే విధానానికి బిజెపి ప్రయత్నిస్తోందని.. దాని వల్ల రైతులకు కనీస మద్దతు ధర లభించిందని పరిస్థితి వస్తుందని కెటిఆర్ తెలిపారు. ప్రాణం పోయినా మోటార్ల వద్ద మీటర్లు పెట్టనీయనంటూ కేంద్రంపై పోరాడుతున్న కెసిఆర్‌ను, టిఆర్ఎస్‌ను సమర్థించాలని రైతన్నలను కెటిఆర్ కోరారు. బిజెపి గెలిస్తే రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ కేంద్రం రద్దు చేస్తుందని రైతులను హెచ్చరించారు. మునుగోడు ఎన్నికను దేశం మొత్తం చూస్తోందని, ఇక్కడ బిజెపి గెలిస్తే కేంద్ర రైతు వ్యతిరేక విధానాలకు ప్రజామోదం లభించినట్లు అవుతుందన్నారు. మునుగోడు రైతన్నలు ఆలోచించి ఓటేయాలని,బిజెపి అబద్దపు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఒక కాంట్రాక్టర్ ప్రయోజనాల కోసం ప్రజలపై ఉప ఎన్నిక రుద్దిన బిజెపికి బుద్ధి చెప్పాలని కెటిఆర్ కోరారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన పాత నేరగాడు
### ఐదు ద్విచక్ర వాహనాల జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఓ పాత నేరగాడు ప ట్టుబడ్డాడు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధిం చిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఆసిఫ్‌నగర్‌లో ని జిర్రా బస్తీకి చెందిన మహమ్మ్ కాషిఫ్ (27)



దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ పాత నేరగాడు. అతని వద్ద లభ్యమైన ద్విచక్ర వాహనాలు

ఓ పాత నేరగాడు. పాఠశాల దశలోనే చదువు మానేసిన కాషిఫ్ ఆ తరువాత అనేకచోట్ల చిన్నా చితక పనులు చేసినా ఎక్కడా కుదురుకో లేదు. అయితే ఇదే సమయం లో ఇతను బైక్ రైడింగ్‌ను ఇష్టంగా చేసేవాడు. అయితే తన వద్ద బైక్ లేక పోవడం, కొనేందుకు డబ్బులు లేక పోవడంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో హైదరాబాద్, సైబరాబాద్‌తో పాటు కరీంనగర్‌లలో ఏడు బైక్‌లను దొంగిలించాడు. ఇంతకు ముందు పలుమార్లు ఇతను చోరీ కేసులో అరెస్టయి జైలుకు వెళ్లాడు. బెయిలుపై విడుదలయ్యాక మళ్లీ అవే నేరాలు చేయసాగాడు. ఇతని కదలికలపై నిఘా వుంచిన దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పా టు బంజారాహిల్స్ పోలీసులు సోమవారం రాత్రి ప ట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇతని వద్ద బంజారాహిల్స్. ఆసిఫ్‌నగర్, కుల్సుంపురా, పేట్ బషీరాబాద్, రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో జరిగిన ఐదు బైక్ చోరీల కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులకు సంబంధించిన బైక్‌లను కాషిఫ్ వద్ద నుంచి జప్తు చేశారు. నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి. రాజా



≫ నుంచి ప్రతినిధుల సభలు జరిగాయి.వివిధ దేశాలనుంచి కమ్యూనిస్టు.సోషలిస్టు ప్రతినిధులు 17వ మంది.దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సిపిఐ పార్టీకి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సభలో సౌహార్ద సందేశం ఇచ్చేందుకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి హాజరయ్యారు. దేశంలో బిజెపికి వామప్రజాతంత్ర పార్టీల ఐక్యత అవసరమని స్పష్టం చేసారు.సిపిఐ ఎంల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి జాతీయ నాయకులు డి,దేవరాజన్ , సిపిఐ జాతీయ పార్టీ కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్,మరో కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తదితరులు మాట్లాడారు.సియా ఉపఖండంలో మతత్వ శక్తులను పారద్రోలేందుకు బంగ్లాదేశ కమ్యూనిస్టు కృషి చేస్తున్నారని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌షా ఆలం తెలిపారు.కూబ్యా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అలుగ్జాండిరియా సిమాన్ కాన్ మారిన్ ప్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు లీ గౌరేరెక్ మెలిని రష్యా దేశ కమ్యూనిస్టు పార్టీ నేత రోమన్‌కోసోనెన్‌కోలు పాల్గొన్నారు. కోరియా వర్కర్స్ పార్టీ పార్టీ కొరియాదేశ నేత చోహుయ్ చోల్ .సీపీఐ పూర్వపు ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సభల్లో తమ కేటాయించిన సదస్సులో చర్చించారు..మోదీ హాయంలో దేశ ఆర్దిక వ్యవస్థ విచ్చిన్నం, భూకుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు..కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూల రీతిలో పనిచేస్తోందన్నారు. సిపిఐ మరో జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని తీర్మానంపై చేసారు. సిపిఐ శత వ్యవస్థాపక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని,విశాఖ ఉక్కును ప్రైవైటీకరించకూడదని,డిఫెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేషన్‌లూ మార్చే ప్రక్రియను ఉపసంహరించాలని, ప్రభుత్వరంగాన్ని ప్రవేటు చేయరాదని,అందరికి ఆరోగ్యం ప్రాధామిక హక్కుగా మార్చుచేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, బ్యాంకింగ్ రంగాన్ని పటిష్ట పర్చాలని డిమాండ్ చేస్తూ అనేక కీలక తీర్మానాలు ఈ సభలో ఆమోదించారు.చివరి రోజున జాతీయ సమితి కార్యవర్గం,కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.డి.రాజా తిరిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పార్టీ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.అయిదు రోజుల పాటు సిపిఐ మహాసభల ప్రాంగణంలో తమ ప్రదర్శనతో ఆలరించిన కళాకారులను ఎపి సిపిఐ సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఘనంగా సన్మానించారు.డి,రాజా ముగింపు ప్రసంగంతో సభలు ముగిసాయి.దేశంలో మైనార్టీలను.షెడ్యుల్ కులాలను భారతీయ జనతా పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు.ఎంతో మంది కమ్యూనిస్టులు దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశానికి కేరళ పరిపాలన నమునా రావాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పెట్టుబడుదారులకు.,బహుళ జాతి కంపెనీలకు దాసోహం చేస్తున్నారన్నారు.అంబానీ,అదానీలతో కుమ్మక్కయ్యారన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.పబ్లిక్ సెక్టార్‌లను పూర్తిగా ప్రైవేట్ పరమవుతున్నాయన్నారు.దేశ ఆర్ధికాభివృద్ధి అంటే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటమా? అని రాజా ప్రశ్నించారు.మోడీ పగలు,రాత్రి ప్రైవేట్ సంస్థల కోసం పనిచేస్తున్నారన్నారు.యువతకు మోదీ ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగాల హామీ ఏమైందన్నారు.ఆర్‌ఎస్ఎస్ హిందూ,హిందీ,హిందుస్తాన్ అనే పదాలతో మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ.ఆర్ఎస్ఎస్‌కు బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. దశంలో ఎన్నో వనరులున్న వాటిని వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. రాజ్యాంగంలో ఉన్న సమాన్వతం దేశంలో అమలు కావట్లేదన్నారు మోడీ, అమిత్‌షాలు మతత్వ విధానాలను ప్రోత్సహించడం ద్వారానే అధికారాన్ని చేపట్టాలని భావిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కుడా కూలద్రోసి,తమ అనుకూల శక్తులకు అప్పగించేందుకు అన్ని విధానాలను అవలంభిస్తున్నారన్నారు.. దేశం భారతీయ జనతా పార్టీకి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనన్నారు. భారతీయ జనతాపార్టీ రూపకల్పన దిశలో జాతీయ సభలు వేదికగా సమాయత్వం అవుతామని స్పష్టం చేసారు.సభలు ముగింపు సందర్భంగా డీ.రాజా.సిపిఐ నారాయణ తదితరులు చేయిపెట్టి లక్ష్య సాధనంలో ముందుకు సాగుతామని ప్రతిన చేస్తూ చేయి.చేయిపట్టి ప్రజలకు అభివాదం చేసారు.ఈ సభల్లో అయిదు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజ పూరిత వాతావరణంలో జరిగాయి.అయిదు రోజుల పాటు సిపిఐ నిర్వహించిన ఈ సభలతో విజయవాడ నగరం ఏరుపు ఎక్కింది.సభలకు ఇతర వామపక్షాల నుంచి సంఘీభావత రావడంతో కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తల్లో ఉత్సహాభరిత వాతావరణం నెలకుంది.

vaartha.com

# రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా..!




స్టార్ డైరెక్టర్ రాజమౌళి తాజాగా ఆర్ఆర్ఆర్‌తోసక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. వరల్డ్‌వైడ్‌గాఈ చిత్రం ఆయనకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది.. కాగా ఇపుడు ఈయన సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో ఓ భారీస్థాయిలో ఓ చిత్రానికి స్క్రిప్ట పనుల్లో బిజీగా ఉన్నారని తెలిసింది.. అంతేకాదు ఈచిత్రం కోసం తాను కూడ ఎంతో కాలంగా సన్నద్ధమై ఉన్నట్టు మహేష్ ఇటీవల ఓ సందర్భంలో పేర్కొన్నారు. ఈచిత్రానికి ఫిజికల్‌గా డిమాండింగ్ అవుతుందని, ఈ చిత్రంలో పూర్తిగా ఆయన కొత్తలుక్‌లోకన్పించబోతున్నారని తెలిసింది.. దీనికి సంబంధించి సన్నాహాలు కూడ మొదలుపెట్టారని సమాచారం.. కాగా ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈచిత్రంలో హీరోయిన్ ఎవరనేది ఇంకా ఫైనల్ కాలేదు.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని విశేషాలు తెలియాలంటే మేకర్స్ రివీల్ చేసేదాకా వెయిట్ చేయాల్సిందే మరి.



# భారీ వసూళ్లతో సెన్సేషన్

కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి ఈఏడాది వచ్చి భారీ హిట్ చిత్రాల్లో 'కాంతారా' కూడ ఉంది.. రిషబ్ శెట్టి ఈచిత్రంలో హీరోగా నటించారు.. అంతేకాదు ఆయనే దర్శకత్వం చేపట్టారు కూడ.. రూరల్ డ్రామాగా రూపొందిన ఈచిత్రం విమర్శకుల ప్రశంసలు కూడ అందుకుంది.. కన్నడగా రిలీజ్ అయి భారీ వసూళ్లతో అదరగొడుతోంది.. ఈచిత్రం డీసెంట్ రిలీజ్‌తోనే గీతా ఆర్ట్స్ నుంచి తెలుగులో రిలీజ్ కాగా అక్కడ కంటే ఎక్కువ ఓపెనింగ్స్‌తో దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు.. మొదటి రెండు రోజుల్లోనే రూ.11 కోట్లకు పైగా ఒక్క తెలుగులోనే వసూలు చేసిందని అంటున్నారు.. హోంబలే ఫిల్మ్స్ నిర్మాణం వహించగా, తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పూ ఈచిత్రం విడుదలైంది.



# ఇన్‌స్టాలో 9 మిలియన్ ఫాలోవర్స్

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన ఇన్‌స్టాలో తక్కువ సమయంలోనే 9 మిలియన్ ఫాలోవర్స్‌ను అందుకుని రికార్డు నెలకొల్పారు.. దీంతో ఆయన క్రేజ్ మరింత పెరిగిందని తెలుస్తోంది.. దర్శకుడు శంకర్‌తో ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నారు.

# 'ఊర్వశివో రాక్షసివో' నుంచి 'మాయారే'



సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం 'ఊర్వశివో రాక్షసివో'.. ఈచిత్రానికి రాకేశ్ శశి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. సాంగ్‌కు అనూహ్య స్పందన రాబట్టుకుంది.. రాకేశ్ శశి దర్శకత్వం వహించిన ఈచిత్రం నవంబర్ 4న విడుదల కానుంది.. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. ఈసినిమాలోని మాయారే.. అంటూ సాగే సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు.. ఈ పాటను కాసర్ల శ్యామ్ రచించారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. జీఏ2 పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని నిర్మించారు.. విజయ్.ఎం సహ నిర్మాతగా వ్యవహరించారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.

# 'శశివదనే' షూటింగ్ కంప్లీట్

గౌరీ నాయుడు సమర్పణలో ఎస్‌వీఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి , ఏజీ ఫిల్మ్ కంపెనీ పతాకంపై యువహీరో రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న చిత్రం 'శశివదనే'.. మోహన్ ఉబ్బన దర్శకత్వం వహిస్తున్నారు.. అహితేజ బెల్లంకొండ నిర్మాణ సారథ్యంలో గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. కోనసీమలోని అందమైన లొకేషన్లలో 50 రోజులపాటు చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. ఈసినిమా మూడు రోజుల ప్యాచ్ వర్క్ మినహా





షూటింగ్ కంప్లీట్ అయ్యింది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత అహితేజ బెల్లంకొండ మాట్లాడారు.. ఈచిత్రాన్ని కోనసీమలో, అమలాపురంలోని సుందరమైన ప్రాంతాల్లో 50 రోజులపాటు చిత్రీకరించామని అన్నారు. అద్భుతమైన అనుభవం, జ్ఞాపకాలను అందించిన కోనసీమ ప్రజలకు ధన్యవాదాలు అని తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఒక వీడియో క్లిప్‌లో పెద్ద ఎత్తున పొలాలు, చెట్లను సౌందర్యంగా బంధించటాన్ని గమనించవచ్చు.. ఈచిత్రం ప్రేమ సన్నివేశాలు చాలా రీఫ్రెష్‌గా ఉంటాయని మేకర్స్ తెలిపారు.. గోదావరి ల్యాడ్‌స్కేప్ నేపథ్యంలో హై స్టాండర్డ్స్‌తో సన్నివేశాలుంటాయని తెలిపారు. ఈచిత్రంలో రక్షిత్ అట్లూరి మంచి నటన కనబర్చారని మేకర్స్ తెలిపారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని అన్నారు.

# చిన్నారుల సమక్షంలో మెగా హీరో బర్త్‌డే

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోల్లో సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ ఒకరు.. వినూత్న చిత్రాలతో నటిస్తూ అభిమానులను ఆయన అలరిస్తున్నారు. కెరీర్‌లో 15వ చిత్రాన్ని మొదలుపెట్టారు కూడ..



కాగా రీసెంట్‌గా ఆయన బర్త్‌డే సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.. అభిమానుల నుంచి బర్త్‌డే విషెస్ వెల్లువెత్తాయి .. ఇదిలా ఉండగా ఈ ఏడాది తన బర్త్‌డేకు ఓ ప్రత్యేకత సంతరించుకుంది.. హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలో అక్కడి పిల్లలతో కలిసి ఆయన ఈ వేడుకను జరుపుకోవటం విశేషం.. దీనికి సంబంధించి ఫొటోలు బయటకు వచ్చాయి.. కెరీర్ విషయానికొస్తే తన 15వ చిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్, టీజర్ విడుదల కానున్నాయి.. వచ్చే ఏడాది వేసవికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# జపాన్‌కు పయనం..

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ , యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ మూవీ ఆర్ఆర్ఆర్..బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లను రాబట్టిన సంగతి తెలిసిందే.. డిజిటల్ ప్రీమియర్‌గా నెట్‌ఫ్లిక్స్‌తోపాటు ఇతర ప్లాట్‌ఫామ్స్‌ల్లో కూడ వరల్డ్‌వైడ్‌గా క్రేజీగా మూవీగా నిలిచింది.. ఈచిత్రం ఇపుడు జపాన్‌లో రిలీజ్ కాబోతోంది.. ఈనెల 21న అక్కడ విడుదల కానుంది.. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా రామ్‌చరణ్ తన భార్య ఉపాసన కొణిదెలతో కలిసి అక్కడకు బయలు దేరారు.. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.. డివివి దానయ్య భారీస్థాయిలో నిర్మించారు..



న్యూ ఫొటోలుక్
రకుల్‌ప్రీత్‌సింగ్

# విజయ్ దేవరకొండ 'ఖుషి' కబుర్లు



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా, స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్‌గా చేస్తున్న చిత్రం 'ఖుషి'.. ఇప్పటికే రెండు కీలక షెడ్యూల్స్‌ను పూర్తిచేసుకుందీ చిత్రం.. తాజా సమాచారం ప్రకారం కొత్త షెడ్యూల్ నవంబర్ మొదటివారంలో ప్రారంభం కానుంది.. లైగర్ తర్వాత విజయ్ దేవరకొండ కొంత గ్యాప్ తీసుకుని చేస్తున్న చిత్రమిది.. సెట్స్‌లో పాల్గొనేందుకు ఆయన రెడీ అవుతున్నారు.. లవ్‌స్టోరీగా ఈచిత్రం తెరకెక్కబోతోంది.. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. విజయ్‌తో ఆయన చేస్తున్న తొలి చిత్రం కావటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# ర్యాంకుల పోటీలో నలిగిపోతున్న యువత



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రావ్య ఫిలిమ్స్ పతాకంపై పి.సునీల్‌కుమార్‌రెడ్డి దర్శకత్వంలో డాక్టర్ ఎల్ఎన్‌రావు , యక్కలి రవీంద్ర బాబు సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'వెల్కమ్ టు తీహార్ కాలేజ్'. ఇంటర్ విద్యావ్యవస్థలో విద్యపేరుతో జరుగుతున్న బందిఖానాని, అరాచకాన్ని సునిశిత హాస్యంతో చిత్రీకరించిన క్యాంపస్ చిత్రమిది.. ర్యాంకుల పోటీలో పడి నలిగిపోతున్న యువత అంతరంగాన్ని వినోదభరితంగా ఆలోచింపజేసేలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు.. హీరో మనోజ్ నందన్ మాట్లాడుతూ, ఈచిత్రం తన కెరీర్‌లోనే వన్ ఆఫ్‌ది బెస్ట్ మూవీ అన్నారు. సునీల్‌కుమార్‌రెడ్డిగారు కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చిందన్నారు. అక్టోబర్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందన్నారు.. ఈచిత్రం చూసిన తర్వాతైనా ఎడ్యుకేషన్ విధానంలో కొంచమైనా మార్పు వస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. హీరోయిన్ సోనీరెడ్డి, కీలకపాత్ర ధారి ఫణి చక్రవర్తి, నిర్మాత బాపిరాజు, డైరెక్టర్ పి.సునీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.

# శ్రీదేవితో పోల్చొద్దు...



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్ నటిస్తున్న తాజా చిత్రం 'మిలీ' ట్రైలర్ విడుదలైంది..ఈచిత్రంలో జాన్వీ ఓ కోల్డ్ స్టోరేజ్‌లో కూరుకు పోయే అమ్మాయి పాత్రలో కన్పించనుంది.. ట్రైలర్‌లో జాన్వీ నటనపై పలువురుప్రశంసలు కురిపిస్తున్నారు.ఆమె పాత్రల ఎంపికలో తల్లి శ్రీదేవి తలపిస్తోందంటూ ప్రశంసిస్తున్నారు .తాజాగా ఈ ప్రశంసలపై జాన్వీ తండ్రి బోనీకపూర్ ఒకింత అసహనం వ్యక్తంచేశారు. 'శ్రీదేవితో జాన్వీని పోల్చొద్దూ..' అంటూ పేర్కొన్నారు. శ్రీదేవి ఒక లెజండరీ నటి, ఆమెతో జాన్వీని పోల్చటం తగదు,. అయితే పోలిక హుందాగా ఉండాలని అన్నారు. ఒక లెజెండ్‌తో పోల్చేటపుడు చాలా విషయాలు పరిగణ లోకి తీసుకోవాలని బోనీకపూర్ సూచనగా పేర్కొన్నారు. అలాగని జాన్వీని తక్కువ చేయటం కాదంటూ, ఆమె తన కంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకునే ప్రయత్నాల్లో ఉందన్నారు.

# 'నేను స్టూడెంట్ సార్' సముద్రఖని క్యారెక్టర్



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ 'నేను స్టూడెంట్ సార్'.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్న ఈచిత్రాన్ని సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహించారు. ప్రొడక్షన్ బాబ్యనర్ నుంచి వచ్చిన మొదటి సినిమా నాంది మాదిరిగానే ఈచిత్రం కూడ యూనిక్ కాన్సెప్ట్‌తో రిచ్ మూవీగా రూపొందుతోంది... దర్శ కుడు కృష్ణ చైతన్య కథను అందించారు.. చిత్ర నిర్మాతలు పోస్టర్ల ద్వారా చిత్రంలో ప్రధానపాత్రలను పరిచయం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అర్జున్ వాసుదేవన్‌గా నటిస్తున్న సముద్రఖని ఫస్ట్‌లుక్‌ను మంగళవారం విడుదల చేశారు.. పాత్ర పేరు సూచించినట్టుగా సముద్రఖని హీరోయిన్ అవంతిక తండ్రిపాత్రలో కన్పిస్తున్నారు.. అవంతిక పాత్ర పేరు శృతివాసుదేవన్‌గా ఇదివరకే పరిచయం చేశారు.ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సముద్రఖని సీరియస్‌గా నడిచి వస్తున్న పోలీసు అధికారిగా కన్పించారు. సముద్రఖని వెనుక పెద్ద సంఖ్యలో విద్యార్థుల సమూహం కూడ గమనించవచ్చు.. సునీల్‌కూడ కీలకపాత్రలో నటిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. త్వరలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'అహింస' నుంచి 'కమ్మగుంటదే' పాట



క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి కమ్మగుంటదే. పాటను నాచురల్‌స్టార్ నాని విడుదల చేశారు. ఆర్పీ పట్నాయక్ జానపద మెలోడీ స్టైయిల్‌లో కంపోజ్ చేశారు.. వినగానే మనసుని ఆకట్టుకునేలా ఈ పాట ఉంది.. అభిరామ్, గీతికా మధ్య కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.. కాలభైరవ , కీర్తన శ్రీనివాస్ ఈపాటను లవ్లీగా ఆలపించారు. చంద్రబోస్ సాహిత్యం అందించారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# ప్రియమణి 'డాక్టర్ 56' ఫస్ట్‌లుక్



జాతీయ అవార్డు గ్రహీత ప్రియ మణి తాజాగా పలు సినిమాలు, బుల్లితెర కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు.. తాజాగా ఆమె నటిస్తు న్న చిత్రం 'డాక్టర్ 56'.. శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ ఈమూవీని




ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఇదే బ్యానర్ నుంచి వర ఐపిఎస్, ఛేజింగ్ సినిమాలు త్వర లో విడుదల కానున్నాయి.. కాగా డాక్టర్ 56కు ప్రవీణ్ కథ, కథనాలు అందించారు. రాజేష్ ఆనందలీల దర్శకత్వం వహించారు.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ మూవీని ఫస్ట్‌లుక్‌ను మంగళ వారం మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ద్వారా విడుదల చేశారు.. పోస్టర్‌ను పరిశీలిస్తే ప్రియమణి ట్రెండీలుక్‌తో ఆకట్టుకున్నారు.. హరిహర పిక్చర్స్ పై ఈచిత్రాన్ని ప్రవీణ్‌రెడ్డి.టి నిర్మిస్తున్నారు.. నోబిన్‌పాల్ సంగీతం అందిస్తు న్నారు.. ఈచిత్రంలో ప్రియమణితో పాటు ఇతర ముఖ్యపాత్రల్లో ప్రవీణ్,చ దీపక్ రాజ్‌శెట్టి రమేష్ భట్, యతిరాజ్, వీణా పొన్నప్ప, మంజునాథ్ హెగ్డే, స్వాతి తదితరులు నటిస్తున్నారు. త్వరలో షూటింగ్ ముగించుకుని ట్రైలర్, రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్స్ రానున్నాయి.

# పిల్లలకు ఇష్టం లేని కోర్సుల్లో చేర్పించొద్దు!



పల్లెలూరి అమ్మాయి.. అయినా ధైర్యం చేసి ఇంజినీరింగ్‌లో చేరారు. అప్పట్లో ఆ చుట్టుపక్కల గ్రామాల్లో అలా చేరిన మొదటి అమ్మాయి తనే. తర్వాత తన స్ఫూర్తితో ఎందరో సాంకేతిక విద్య వైపు వెళ్లారు. ఇప్పుడు ఆవిడే 'ఐఈఈఈ హైదరాబాద్ విభాగ అధ్యక్షురాలి'గా.. ప్రొఫెసర్ గా ఆడపిల్లలను సాంకేతిక విద్య ఎంచుకు నేలా చేయడమే కాదు.. నాయకత్వ హోదా లకు చేరుకునేలా, వ్యాపార వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నారు. ఆవిడే డాక్టర్ యార్లగడ్డ పద్మసాయి. గూర్చు తెలుసుకుందాం..

మాది ఏపిలోని ఎన్టీఆర్ జిల్లా గుమ్మడిదుర్రు. మొదల్నుంచీ గణితంపై ఆసక్తి. అందుకే ఇంజినీరింగ్ ఎంచుకున్నా. ఆపై ఎంఇ, పిహెచ్‌డనీ చేశా. అయిదేళ్లు ఎలక్ట్రానిక్స్ సంస్థలో పనిచేసి, బోధనా రంగంలోకి అడుగు పెట్టా. ప్రస్తుతం హైదరాబాద్‌లోని విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్‌సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి డీన్ని, రోజురోజుకీ సాంకేతికత మారిపోతుంటుంది. దాని గురించి చెప్పాలంటే ప్రొఫెసర్లుగా మాకు అవగాహనుండాలి. ఆ ఉద్దేశంతోనే 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్' (ఐఈఈఈ)లో చేరా. ఇదో అంతర్జాతీయ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమల నిపుణులు ఇందులో సభ్యులుగా ఉంటారు. కాన్ఫరెన్సులు, ప్రొఫెషనల్, ఎడ్యుకేషనల్ కార్యక్రమాల ద్వారా సాంకేతికత, దాని పరిణామాలు వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. వీరంతా వారి పరిధిలో ఉన్న వారితో ఆ జ్ఞానాన్ని పంచుకుంటూ ఉంటారు. ఇవన్నీ తెలుసుకొని పిల్లలకు ఉపయోగకరమైన పాఠ్యాంశాలను రూపొందిస్తాం. ప్రొఫెసర్లే కాదు.. ఉద్యోగులు, విద్యార్థులు ఎవరైనా ఇందులో చేరొచ్చు.

**నా అధ్వర్యంలో...** ఐఈఈఈలో ప్రపంచవ్యాప్తంగా 10 ప్రాంతీయ విభాగాలు ఉంటాయి. మనది ఆసియాపసిఫిక్. దీనిలోనూ రాష్ట్రాలవారీ విభాగాలుంటాయి. మా 'విమెన్ ఇన్ ఇంజినీరింగ్ ఎఫినిటీ గ్రూప్' (డబ్ల్యూఐఈ ఎజి) విభాగంలో ఆరు వేలకుపైగా సభ్యులున్నారు. చాలా దేశాలు ఇంజినీరింగ్‌లో అమ్మాయిల ఉనికిని పెంచాలనుకుంటూన్నాయి. అలా ఈ ప్రత్యేక మహిళా గ్రూపు మొదలైంది. నెలకోసారి కోర్ సభ్యుల మంతా సమావేశమవుతాం. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, ఉద్యోగినులకూ ఏ అంశాలపై అవగాహన కల్పించాలన్నది చర్చించుకొని కార్యక్రమాలు ప్లాన్ చేస్తాం. నాయకత్వం, అంత్ర ప్రెన్యూర్‌షిప్, మహిళా సాధికారత, రాబోయే కొత్త టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ, సైబర్ మోసాలను ఎదుర్కొవడం వంటి వాటిపైన అవగాహన కల్పిస్తాం. దీనికి పలు సంస్థలు కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కార్యక్రమానికి అయ్యే ఖర్చులో కొంత చెల్లించడమో, తమ నిపుణులతో శిక్షణ ఇప్పించడమో చేస్తుంటాయి. తెలుగు రాష్ట్రాలు రెండూ హైదరాబాద్ విభాగం కిందకే వచ్చేవి. గత ఏడాది నుంచి వైజాగ్ ప్రత్యేక సెక్షన్‌గా మారింది. సభ్యులైన వాళ్లు ఈ కాన్ఫరెన్స్‌లకు హాజరవొచ్చు. ఏటా ప్రపంచ వ్యాప్తంగానూ ఈ కాన్ఫరెన్స్‌లు జరుగుతాయి. 'విమెన్ ఇన్ లీడర్‌షిప్' పేరుతో అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లో ఇటీవలే నిర్వహించాం. అది నా అధ్వర్యంలోనే జరిగింది. ఈ సదస్సుగా తెలంగాణ ప్రభుత్వం, కొన్ని సంస్థలు స్పాన్సర్ చేశాయి.

**అది మార్చాలనే... !** ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా 33% రిజర్వేషన్ పెట్టాక అమ్మాయిలూ ప్రొఫెషనల్ కోర్సులను ఎంచుకోవడం పెరిగింది. మిడిల్‌స్థాయి వరకూ గట్టిపోటీ ఇస్తున్నారు. కానీ నాయకత్వ హోదాకి వచ్చేసరికే తగ్గిపోతున్నారు. చేయలేమేమో నన్నది వాళ్ల అనుమానం. ఈ అంశంపై దృష్టిపెట్టి. వారిని ఆ దిశగా ప్రోత్సహిస్తున్నాం. మనమూ ఎవరికీ తక్కువ కాదన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాం. సంస్థల పాలసీ రూపకల్పనలోనూ మహిళల పాత్ర పెంచేలా కృషి చేస్తున్నాం. నేను పల్లెటూరి అమ్మాయినే. ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఇంజినీరింగ్ చదివిన మొదటి అమ్మాయిని. నన్ను చూసి ఈ రంగాన్ని ఎంచుకున్న వారెందరో! బిటెక్ రెండో ఏడాదిలోనే పెళ్లైంది. మావారు శ్రీనివాసరావు మెకానికల్ ఇంజినీరింగ్ చేశారు. నాన్న, మావారి ప్రోత్సాహంతోనే చదువు కొనసాగించగలిగా.

**అమ్మాయిలూ...** ఇంగ్లీష్ రానంత మాత్రాన భయపడొద్దు. ఫండమెంటల్స్‌పై దృష్టి పెట్టండి. నేను 80ల్లో ఒకసారి అవకాశాలుండటం, తర్వాత తగ్గడం లాంటివి ఉండవు. కాకపోతే ప్రారంభ వేతనాలు కాస్త తక్కువ. కానీ వీటిల్లో నిరంతర ఎదుగుదల ఉంటుంది. ఎవరో చెప్పారని కాక మీకు నచ్చిన దాన్ని ఎంచుకోండి.

**తల్లిదండ్రులూ..** పిల్లలను బలవంతంగా వారికి ఇష్టం లేని కోర్సుల్లో చేర్పించొద్దు. నచ్చింది చదివినపుడే బాగా రాణించగలరు.

'ఫలానా స్థాయికి వెళ్లాలని ప్రత్యేకంగా ఏదీ ప్లాన్ చేసుకోలేదు. నాకు ఇచ్చిన పనిని సమర్థంగా చేయడం, నేను చేయగలను అనపిస్తే ముందుకెళ్లి బాధ్యత తీసుకోవడం.. చెప్పిన సమయానికి కచ్చితంగా పూర్తి చేయడం.. ఈ లక్షణాలే జూనియర్‌ని అయినా ఉన్నత హోదాలు దక్కేలా చేశాయి. నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు దానంతటదే వస్తుంది. మనల్ని మనం తక్కువ అంచనా వేసుకోవద్దు. ఒకరి కోసమూ పని చేమొద్దు. మన పని మనకు సంతృప్తినిస్తే చాలు'. ❑

# థైరాయిడ్‌కు చెక్ చెబుదాం..



చాలామంది మహిళలను వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంథిలో అసమతుల్యతలు ఇతర అనారోగ్యాలకూ దారితీస్తున్నాయి. అందుకే నివారణోపాయంగా పూర్వ భుజంగాసనం వేసి చూడండి.

బోర్లా పడుకుని రెండు కాళ్లూ దగ్గరగా ఉంచాలి. రెండు చేతులూ ఛాతీ పక్కన ఉంచి అరచేతులను నేలమీద ఆనించాలి. చేతుల మీద బరువు వేస్తూ భుజాలను పైకి లేపాలి. తలను వీలైనంత వెనక్కి వంచాలి. రెండు కాళ్లనూ మడిచి పాదాలు తలను తాకేలా పైకి తీసుకు రావాలి. కాళ్లు వంచ లేకపోతే వచ్చినంత వరకే తీసుకెళ్లండి. మొదట్లో తలకూ, పాదాలకూ మధ్య దూరం ఎక్కువున్నా క్రమంగా తగ్గి అనించగలుగుతారు.

**ప్రయోజనాలు...** ◗ థైరాయిడ్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. వెన్నెముక బలపడుతుంది. స్పాండిలైటిస్, ఆర్థరైటిస్‌లను తగ్గిస్తుంది. 2. మెడ, ఉదరభాగం, ఊపిరితిత్తులు, భుజాలు, పొత్తికడుపు వద్ద ఒత్తిడి తగిలి ఆ భాగాలు చురుగ్గా పనిచేస్తాయి. కండరాలు ఉత్తేజితమవుతాయి.

◗ బరువు తగ్గుతుంది. నెలసరి ఇబ్బందులు నుంచి ఉపశమనం పొందవచ్చు. విసుగు, కోపం ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.

◗ రక్తసరఫరా సాఫీగా ఉంటుంది. జీర్ణ ప్రక్రియ బాగుంటుంది. గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది. నడుము, వెన్ను నొప్పులకు స్వస్తి చెప్పొచ్చు. ◗ ఉబ్బసానికి చికిత్సలా పని చేస్తుంది. ❑

# ఒత్తయిన కనుబొమలు కావాలా?

గతంలోలా సన్నగా విల్లులా ఉండే కనుబొమల ఫ్యాషన్ మారిపోయింది. ఒత్తుగా కనిపించడమే ట్రెండ్. కానీ కొందరిలో ఇవి చాలా పలుచగా ఉంటాయి. సహజంగా పెంచేసుకోవడమెలా అని ఆలోచిస్తున్నారా? చిట్కాలివిగో !

◗ కేశాల పెరుగుదలను ప్రోత్సహించడంలో ఆముదం ఎప్పుడూ ముందే. ఇది కనుబొమలకీ వర్తిస్తుంది. కొన్ని చుక్కల ఆముదాన్ని కనుబొమల ప్రాంతంలో రాసి, మర్దనా చేయండి. రాత్రంతా ఉంచుకోవచ్చు. జిడ్డు అనిపిస్తే అరగంట తర్వాత కడగేసుకున్నా సరిపోతుంది. ప్రతి రెండు రోజుల కోసారి రాసుకోవచ్చు.



◗ స్పూను తాజా ఉల్లిరసానికి కొన్ని చుక్కల నిమ్మ రసం కలపండి. దూదితో కనుబొమల ప్రాంతంలో రాసి, ఆరనివ్వాలి. పావు గంట తర్వాత చల్లని నీటితో కడిగేస్తే సరి. కొంచెం ఘాటు ఉంటుంది. జాగ్రత్తగా రాసుకోవాలి. ప్రతిరెండు రోజులకోసారి ప్రయత్నించండి.

◗ కోడిగుడ్డులోని పసుపు సొనా కనుబొమల వెంట్రుకల పెరుగుదలలో సాయపడుతుంది. పసుపు సొనకు కొన్ని చుక్కల నిమ్మరసం చేర్చి బాగా కలపాలి. దాన్ని కనుబొమలకు రాసి 20 నిమిషాలు ఆరనిస్తే సరి. వారానికి రెండుసార్లు రాస్తే సరిపోతుంది.

◗ అలోవెరా చెక్కు తీసి నేరుగా కనుబొమలను రుద్ది, ఆరనిచ్చి కడిగినా ఫలితం ఉంటుంది. చలికాలంలో చర్మం పగలకుండా పెట్రోలిజం జెల్లీ రాస్తుంటాం కదా! అదీ కనుబొమల పెరుగుదలకు సాయపడుతుంది. వేలితో కొద్దిగా తీసుకొని కనుబొమలకు రోజూ రాత్రి పడుకోబోయే ముందు రాస్తుండండి. అక్కడి చర్మం తేమగా మారడమే కాదు.. వెంట్రుకలు వేగంగా పెరగడానికీ సాయపడుతుందట. ఉదయాన్నే గోరువెచ్చని నీటితో కడిగితే సరి. దీన్ని రోజూ ప్రయత్నించవచ్చు. అయితే యాక్నే ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మేలు.

5. పాలల్లో ముంచిన దూదితో కనుబొమలపై అద్దండి 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లని నీటితో కడిగేయండి. పాలకి తేనెను చేర్చినా మంచి ఫలితం ఉంటుంది. ❑

## చెలి చిట్కా

కొన్ని చుక్కల వెనిగర్‌ను పొడివస్త్రం పై తీసుకొని ముఖం, మెడ, చేతులకు రుద్దండి దుమ్ము, ధూళి తొలగి చర్మం మృదువుగా మారుతుంది.



# మలై లడ్డూ



కావలసిన పదార్థాలు : పనీరు-500 గ్రాములు, మిల్క్ మెయిడ్- 200 గ్రాములు, ఎల్లో ఫుడ్ కలర్-పది చుక్కలు, యాలకుల పొడి-పావు స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా పనీరును మిక్సీలో తిప్పి ముద్దలా చేయాలి. పాన్‌లో పనీరు, మిల్క్ మెయిడ్‌ను కలిపి సన్నని సెగ మీద ఉడికించాలి. మధ్య మధ్యలో గరిటెతో తిప్పుతూ ఉండాలి. మిశ్రమం అంతా దగ్గరగా వచ్చాక పొయ్యి కట్టేసి యాలకుల పొడి, రంగునూ చేర్చి కలపాలి. దీన్నంతా ఓ ప్లేట్‌లోకి వేయాలి. చల్లారాక లడ్డూ కడితే సరి.❑

# పాపాయికి సరైనవే వాడుతున్నామా?

పాపాయి పుట్టినప్పటి నుంచి ఎంతో అపురూపంగా చూసుకుంటాం. సంరక్షణ కోసం శక్తికి మించి ఖర్చు పెడుతుంటాం. మన వాడుతున్న ఉత్పత్తులు నిజంగానే చిన్నారికి రక్షణనిస్తున్నాయా? అంటే అనుమానమే. ఈ మధ్య ఓ ప్రముఖ సంస్థ తయారు చేస్తోన్న బేబీ పౌడర్ పిల్లల్లో క్యాన్సర్ వస్తోందని కొన్ని దేశాల్లో దాని వాడకాన్ని నిలిపివేశారు! మరి మిగతావైనా సురక్షతమేనా? దీనికి నిపుణేలేం చెబుతున్నారో తెలుసుకుందాం..



**శుభ్రత కాదు..** ● పిల్లల్ని అలర్జీలు, క్రిమికీటకాల నుంచి రక్షించాలన్న ఉద్దేశంతో రోజూ ఫ్లోర్ క్లీనర్లతో శుభ్రం చేస్తున్నారా? దోమల నుంచి కాపాడటానికి స్ప్రేలు, రెపలెంట్‌లూ వాడుతుండుంటారు. కానీ వాటితో బుజ్జాయిలకి హానే ఎక్కువని తెలుసా? బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఉత్పత్తులు నిల్వ ఉండటానికి వీటిల్లో క్లోరిన్, ఫార్మాల్డిహైడ్ వంటి రసాయనాలు వాడతారు. ఇవి పిల్లల్లో దద్దుర్లు, కళ్ల ఎరుపెక్కడం, ఊపిరిలో ఇబ్బంది, రోగనిరోధకత తగ్గడం నుంచి నరాల బలహీనత, క్యాన్సర్ వరకూ దారి తీయొచ్చు. కాబట్టి.. సహజ పద్ధతుల్లో తయారైన క్లీనర్లు వాడాలి. దోమల విషయంలోనూ స్టికీ ట్రాప్స్ లేదా రసాయన రహిత పద్ధతులను ఎంచుకోండి

● పసిపిల్లల దుస్తులు శుభ్రం చేయడానికి చాలామంది బ్లీచ్ వాడుతుంటారు. దీనివల్ల దురద, కళ్ల మసకబారడం, గొంతు మట, శ్వాస సమస్యలు వంటివి వస్తాయి. బదులుగా.. హైడ్రోజన్ పురాఐక్సైడ్‌ను వాడండి. పిల్లలకీ సురక్షితం, బ్యాక్టీరియా, వైరస్‌ల బెడదా ఉండదు.

● ఫర్నిచర్‌కు త్వరగా నిప్పు అంటుకోకూడదని పిబిడిఎఎస్‌గా పిలిచే ఫ్లేమ్ రిటార్డెన్స్‌ను కోటింగ్‌గా వాడతారు. కారు సీట్లు సోఫాలు, కుషన్లు, కార్పెట్లు మొదలైన వస్తువుల తయారీలో దీన్ని ఉపయోగిస్తున్నారు. హార్మోన్లలో అసమ తుల్యత, మానసిక ఎదుగుదల లోపాలు, త్వరగా యవ్వ నంలోకి అడుగు పెట్టడం, హైపర్ ఆక్టివిటీ వంటి లక్షణాలు దీని చలవే, కొనేముందు ఇలాంటి వేమైనా వాడారేమో చెక్ చేసుకోవాలి.

**సరంక్షణేనా? సుబ్బు, షాంపూ..** నురగొస్తే కానీ శుభ్రపడిన భావన కలుగదు కూడా! కానీ సురగ రావడం కోసం ఎస్ఎల్ఎస్, ఎస్ఎల్ఇ సల్ఫేట్లు వాడతారు. ఇవి 2 శాతానికి మించి ఉంటే ఊపిరి తిత్తులపై దుష్ప్రభావం పడుతుంది. స్నానం చేశాక చిన్నారి సువాసనతో నిండిపోవాలి అనుకుంటాం కానీ ఇవి కృత్రిమ వాసనలే. దీనికోసం థలేట్స్‌ని వాడతారు ధర తక్కువని సంస్థలూ ఈ సింథటిక్ ఫ్రాగ్రెన్స్‌కి ప్రాధాన్యమిస్తాయి. ఇవేమో పునరుత్పత్తి, ఎదుగుదల లోపాలు కొన్నిసార్లు క్యాన్సర్‌కీ కారణమవుతాయి. ఉత్పత్తులు ఎంచుకునేప్పుడు ఎస్ఎల్ఎస్, ఎస్ఎల్ఇ లేనివీ ఫ్రాగ్రెన్స్ ఫ్రీవీ ఎంచుకోవాలి. చిన్నారుల కోసం వృక్షాధారిత ఉత్పత్తులు వస్తున్నాయి. వీటిల్లో కోకో గ్లైసనేట్ ఉంటుంది. ఇవి చార్మన్ని శుభ్రం చేయడంతోపాటు సురక్షితంగా ఉంచుతాయి. ఎసెన్షియల్ ఆయిల్ ఉన్నవి తీసుకుంటే సహజ సువాసన ఇస్తాయి.

**పౌడర్...** వాడాలా వద్దా అన్నది ఇప్పుడు పెద్ద చర్చ. టాల్కమ్ పౌడర్ డస్ట్ పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. పైగా తయారీలో కలుషితమయ్యే అవకాశమెక్కువ. ఆస్‌బెస్టాస్ వంటి వాటి ఆనవాళ్లూ కనిపిస్తున్నాయి. దీంతో తుమ్ములు దగ్గు, ఉదర భాగంలో నొప్పి వంటివి వస్తాయి. కానీ పిల్లల్ని దద్దుర్లు, చెమట నుంఇ కాపాడటానికిని దీన్ని వాడక తప్పదు కాబట్టి, టాల్క్ ఫ్రీ బేబీ పౌడర్‌లో సహజ ప్రత్యామ్నాయంగా మొక్క జొన్న పొడినో వాడటం మేలు. ● ఉత్పత్తులు ఎక్కువకాలం నిల్వ ఉండటానికి పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్ వంటివి కలుపుతారు. వీటిని చాలా దేశాల్లో నిషేధించారు. వీటివల్లా సంతానోత్పత్తి సమస్యలు, బరువు పెరగడం వంటి వాటికి అవకాశాలెక్కువ. బదులుగా గ్లుకనో లాక్టోన్ ఉన్నవా వాడాలి.

**కాటుక..** కళ్లు పెద్దవి అవుతాయనో, దిష్టనో, కళ్లకి మంచిదనో పెడుతుంటాం. దీనిలో దురద, ఇన్ఫెక్షన్లను కలిగించే లెడ్ వంటి రసాయనాలు ఉంటాయి. ఇంట్లో తయారు చేసిన దానిలోనూ కార్బన్ ఉంటుంది. పెట్టేటప్పుడు చేతు లు శుభ్రంగా లేకపోయినా ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. కాబట్టి, వాడొద్దు. పెట్టాల్సొస్తే కాలుపైనో, చెవి వెనకో పెట్టాలి. దాన్నీ స్నానానికి ముందే తుడిచేయాలి.

**డైపర్లు..** పక్కతడవకుండా వేసే షీట్లు, డైపర్లలో ట్రైబ్యుటలిథీన్ (టిబిటి) ఉంటుంది. దీంతో గుండె, పునరుత్పత్తి అవయవాలకు హాని. బదులుగా సేంద్రియ, వృక్షాధారిత, రసాయన రహిత, బయోడిగ్రేడబుల్, క్లాత్ డైపర్లు వాడాలి. ❑

# మిద్దెతోట కోసం..



రాధ పక్కింటామెను చూసి మిద్దెతోట ప్రారంభించింది. ఇంటికి కావాల్సిన కూరగాయ లన్నింటినీ పండించుకోవచ్చు అని సరదా పడింది. కానీ మూడునెలల్లో చాలా మొక్కలు చనిపోయాయి. మిద్దెతోట పెంపకానికి పాటించాల్సిన నియమాలు కొన్ని ఉన్నాయంటున్నారు నిపుణులు...

మిద్దెతోట ఆరోగ్యంగా పెరగాలంటే సీజన్లకు తగిన మొక్కలను ఎంపిక చేసుకోవాలి. ముందు మీరు ఎక్కువగా వాడే కూరగాయలతో మొదలుపెట్టాలి. తక్కువ నిర్వహణ, మొక్కను బట్టి ఇరుకు లేకుండా ఎదిగేలా తొట్టెలు ఎంచుకోవాలి. అదనపు నీరు బయటికి పోయేలా వాటికి రంధ్రాలుండాలి. అన్ని మొక్కలకూ రోజూ నీరు అవసరం ఉండదు. మట్టి తేమగా కనిపిస్తే పోయవద్దు. ఇంకా అనుమానం వస్తే వేలు గుచ్చి చూడండి.

**విభజించి...** వారానికొకసారైనా తొట్లెను ఒకవైపు నుంచి మరొకవైపు తిప్పాలి. ఒక్కోసారి మొక్కకి ఇరుకుగా ఉండి, ఆ కారణంగా కూడా మొగ్గలు చిన్నవిగా వస్తుంటాయి. ఇలా తిప్పడం వల్ల తిరిగి సాధారణ పరిమాణంలో పెరిగే అవకాశం ఉంది. ప్రకటనలు చూసి రసాయనాలు కలిపిన ఎరువులను ఎంచుకోకూడదు. సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యమివ్వాలి. వంటింటి వ్యర్థాలు, ఎండిన ఆకులు, ఆవుపేడ వంటివి కలిపి తయారుచేసిన ఎరువునే వినియోగిస్తే మంచిది. మొక్కలను ఒకదానికొకటి మరీ దూరంగా కాకుండా దగ్గరదగ్గరగా పెంచాలి. కూరగాయల తోటకు సమీపంలో పరాగసంపర్కం జరిగే పూల మొక్కలనుంచితే మంచి దిగుబడి ఉంటుంది. కూరగాయల్లో వంకాయలు, బెండ వంటివికాకుండా బీర, సొర, దోసకాయలకు పాదులు, ఆకుకూరలకు చిన్నచిన్న మడులను విభజిస్తే పెంపకం సునాయసమవుతుంది.

**దినచర్యగా..** తోటను పెంచడంతోపాటు మొక్కలతో అనుబంధాన్ని పెంచుకోవాలి. రోజూ కాసేపు వాటి మధ్య తిరగాలి. రాలిన ఆకులు తీసేయాలి. క్రిమికీటకాలేమైనా చేరుతున్నాయా గుర్తించాలి. పురుగుపట్టిన కొమ్మలను ఏరాలి. వేరే ఏదైనా సమస్యలున్నాయా పరిశీలించడం దినచర్యగా చేసుకోవాలి. కూరగాయల మొక్కల మధ్య సుగంధ, ఔషదమొక్కలను పెంచతే మంచిది. అనినంటికీ ఒకే రకమైన ఎరువులు కాకుండా, మొక్కలకు తగిన ఎరువు అందిస్తే ఎదుగుదల బాగుంటుంది. ప్రేమగా పెంచితే మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయి. ❑

# అభిప్రాయ సేకరణ అవసరం..

'ఏదో ఒక పని చేసి ఎంతో కొంత సంపాదిస్తే వేణ్ణీల్లకు చన్నీళ్లలా ఆసరా' అనేది నిన్నటి మాట. ఇవాళజట

అమ్మాయిలు మరింత మెరుగ్గా ఆలోచిస్తున్నారు. ఉద్యోగం కేవలం సంపాదన కోసం అనుకోవడంలేదు. జీవితంలో తనకో ప్రత్యేకత సంపాదించుకోవాలి. ఉద్యోగంలో కీలకవ్యక్తిగా ఎదగాలి. కీర్తిప్రతిష్టలు పొందాఅలి. ఇలా బోలెడు ఆశలూ, ఆశయాలూ పెంచుకుంటున్నారు. మరి వీటి సాధనకు ఏం చేయాలని కెరియర్ నిపుణులు చెబుతున్నారో చూడండి..

◗ పనిలో వాయిదాలు వద్దు. ఏ రోజు చేయాల్సింది ఆరోజు పూర్తయ్యేలా చూడటం తక్షణ కర్తవ్యం. అప్పుడు పనిలో జాప్యం జరగదు. మీ పట్ల గౌరవం పెరుగుతుంది.

◗ వారానికోసారి అయినా ఆత్మీయ బంధుమిత్రులతో మాట్లాడాలనే నియమం పెట్టుకోండి. ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది. అలసటా కలగదు. అంతేకాదు. కొత్తకొత్త విషయాలు తెలుస్తాయి. పనిలో మెలకువలు నేర్చుకోగలుగుతారు. ఎంతటి అలజడి అయినా తగ్గి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుంది.

◗. చేసిన కృష్టానికి తగ్గ గుర్తింపు ఆశించిన ఫలితం దొరకడం లేదని నిరాశ చెందొద్దు. మన సామర్థ్యాలు, నేర్పరితనం ఉన్నపుడు వృథాకావు. కొన్నిసార్లు ఆలస్యం కావచ్చు.. కానీ ఫలితం తప్పకుండా దక్కుతుంది.

◗ మనమీద మనకెంత నమ్మకం ఉన్నా, వంక పెట్టలేని విధంగా పనిచేస్తామనే ఆత్మవిశ్వాసం ఉన్నా.. ఇతరుల ఆలోచనావైఖరి ఎలా ఉందో అడిగి తెలుసుకోవడమూ ముఖ్యమే. మనల్ని మన మరింత మెరుగుపరచు కోవడానికి ఈ అభిప్రాయ సేకరణ తప్పకుండా ఉపయోగపడుతుంది. మనకు మనమే సాటి అనుకుంటే ఎదుగుదల అక్కడే ఆగిపోతుంది. ఎదుటి వాళ్ల సలహాలూ సూచనలకు గౌరవం ఇచ్చినప్పుడే మెరుగుదల సాధ్యమౌతుంది.



◗. మన కంటే బాగా పనిచేస్తున్న వారితో పోటీ పెట్టుకున్నట్లయితే మరింత వృద్ధి సాధిస్తాం. తోటివారి మీద కోపతాపాలు, ఈర్ష్యాసూయలూ పెంచుకోవద్దు. ఒకవేళ అవతలివాషళ్లు మనపై విసుగూ చిరాకూ చూపినా అది తాత్కాలికమే అనుకుంటే ప్రశాంతత చేకూరుతుంది. ❑

# అశ్వత్థామ

## ఆధ్యాత్మికం



అర్జునుడికి బ్రహ్మాశిరస్సనే అపూర్వ అస్త్రప్రయోగం గురించి ఉపదేశించాడు ద్రోణాచార్యుడు. విషయం తెలిసిన అశ్వత్థామ ఆ విశేష అస్త్ర ప్రయోగం తనకు ఎందుకు నేర్పలేదంటూ 'నేను అనర్హణ్ణా? అర్జునుడు నాకంటే తెలివైనవాడా? ఆ విద్య నాక్కూడా నేర్పు. లేదంటే పరిణామం ఘోరంగా ఉంటుంది.' అంటూ బెదిరించాడు. పుత్రుడి దుష్టబుద్ధి చంచల స్వభావాల గురించి తెలిసిన విధిలేని పక్షంలో ఆ అస్త్రప్రయోగం నేర్పాడు ద్రోణుడు. 'నాయనా! ఎంత ఆపద కలిగిన దీన్ని మనుషులపై ప్రయోగించ కూడదు' అంటూ చెప్పాడే కానీ దాని ఉపసంహార రహస్యం తెలియజేయ లేదు. నిరాశచెందిన అశ్వత్తామ ద్వారక వెళ్లి శ్రీకృష్ణున్ని కలిశాడు విషయం వివరించి తన వద్ద నున్న అస్త్రాన్ని తీసుకుని బదులుగా సుదర్శన చక్రాన్ని ఇవ్వమన్నాడు. దుష్టులకు దక్కే అధికారం, ఆయుధాలు లోక కంటకమని భావించాడు శ్రీకృష్ణుడు. కానీ తన మనసులో భావం వ్యక్తం చేయక 'ద్రోణపుత్రా! నీ అస్త్రం నాకేం అవసరం లేదు. నా సుదర్శనచక్రం తోపాటు ధనుస్సు, కౌమోదకి(గద) కూడా తీసుకెళ్లు. కానీ వాటిని ఎత్తగల సామర్థ్యం నీకుందో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత నాకుంది' అన్నాడు. నాకు సుదర్శన చక్రం ఒకటి చాలు అంటూ దాని తీసుకోవడానికి ప్రయిత్నించి విఫలమయ్యాడు అశ్వత్థామ. అతడికది అవమానంగా అనిపించింది. శ్రీకృష్ణుడు ఎంత నచ్చజెప్ప బోయినా వినిపించుకోక 'కృష్ణా! నువ్వెంత కపటివో నాకు తెలుసులే' అంటూ కోపంగా వెనుతిరిగాడు అశ్వత్థామ. ❑

# బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ




**ముంబయి:** బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ నియమితుడయ్యాడు. సౌరభ్‌గంగూలీస్థానంలో బిన్నీని బిసిసిఐ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ముంబయిలోని తాజ్ హోటల్‌లో జరిగిన బిసిసిఐ వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా బిన్నీని అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుగా పేరుపొందిన బిసిసిఐకి 36వ అధ్యక్షుడుగా బిన్నీ ఎన్నికయ్యారు. 1983లోప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో బిన్నీ కీలకసభ్యుడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో 18 వికెట్లుతీసిన అతడు టీమిండియా తొలిసారి ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా నిలిచాడు. 67 ఏళ్ల బిన్నీ కర్ణాటక క్రికెట్‌సంఘం అధ్యక్షుడిగాను పనిచేసాడు. 2000వ సంవత్సరంలో అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టుకు బిన్నీ కోచ్‌గా వ్యవహరించారు. బెంగాల్‌టీమ్‌కోచ్‌గా కూడాపనిచేసారు.

సందీప్‌పాటిల్ సెలక్షన్‌కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో బిన్నీ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన కుమారుడు స్టువర్ట్‌బిన్నీకి జాతీయ జట్టులో చోటు కల్పించే విషయమై సెలక్టర్లు చర్చిస్తున్న సమయంలో ఆయన సెక్షన్ కమిటీనుంచి తప్పుకున్నారు. గంగూలీ మరోసారి బిసిసిఐ అధ్యక్షపదవిలోకొనసాగాలని భావించినా బిసిసిఐ అందుకు అంగీకరించలేదు. దాదాకు ఐపిఎల్ ఛైర్మన్ పదవిని ఆఫర్‌చేసినా ఆతడు సున్నితంగా తిరస్కరించాడు. దీనితో గంగూలీకి బదులు అరుణ్‌సింగ్ దుమాల్‌ను ఐపిఎల్ ఛైర్మన్‌గా నియమించారు. బిసిసిఐ అధ్యక్షపదవినుంచి వైదొలిగిన గంగూలీ బెంగాల్‌క్రికెట్‌సంఘం అధ్యక్షపదవికి పోటీచేస్తానని ఇప్పటికే ప్రకటించాడు. ఇక బిసిసిఐ కార్యదర్శిగా జైషా మరోసారి ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడుగా రాజీవ్‌శుక్లా, సంయుక్త కార్యదర్శిగా దేవజిత్ సైకియా, కోశాధికారిగా ఆశిష్‌షెలార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# యుఎఇపై శ్రీలంక విజయం

## 79 పరుగుల తేడాతో అరబ్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో శ్రీలంక జట్టు పుంజుకుంది. నమీబియాతో జరిగిన తొలిమ్యాచ్‌లో 55 పరుగుల తేడాతో ఓడిపోయిన శ్రీలంక టీమ్ మంగళవారం యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదటిరౌండ్ చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో ఢీకొనాల్సి వస్తోంది. ప్రధాన టోర్నీకి అర్హత సాధించాలంటే ఈమ్యాచ్‌లో లంకజట్టు గెలిచి తీరాలి. మంగళవారం నాటి మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఎలంక టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 152 పరుగులకేపరిమితం అయింది. టీమ్‌లో ఓపెనర్ నిశాంక 60 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్స్‌లతో కలిపి 74 పరుగులు చేసాడు. మరో ఓపెనర్ కుశాల్‌మెండిస్ 189, భానుక రాజపక్సె ఐదుపరుగులుమాత్రమే చేయగా అసలంక, కెప్టెన్ షనక పరుగులు లేకుండానే వెనుదిరిగారు .చివరిలో హసరంగ ఎనిమిది, కరుణరత్నె ఎనిమిది పరుగులతో తేలిపోయారు. యుఎఇ బౌలర్లలో కార్తీక్ మెయ్యప్పన్ హ్యాట్రిక్ వికెట్లు తీయగా జహీర్‌ఖాన్‌రెండు, అఫ్జల్‌ఖాన్, ఆర్యాన్ చెరో వికెట్‌తీసారు. 153 పరుగుల లక్ష్యఛేదనలో యుఎఇ టీమ్ తేలిపోయింది. జట్టులో ఏకంగా ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌స్కోరుకు ఔట్ అయ్యారు. అయాన్ అఫ్జల్‌ఖాన్ 19 పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. ఎలంక బౌలర్లలో హసరంగా, దుష్మంత్ చమీరా చెరోమూడు వికెట్లు తీయగామహేష్ తీక్షణ రెండు వికెట్లు తీసాడు. దాంతో చివరికి యుఎఇ టీమ్ 17.1 ఓవర్లలో 73 పరుగులకే ఆలౌట్ అయింది.

# మహిళల ఐపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్!




**ముంబయి:** మహిళల ఐపిఎల్‌కు సంబంధించి చిరకాలంగా ఎదురుచూస్తున్న గుడ్‌న్యూస్ మంగళవారం ప్రకటించారు. ఐపిఎల్ వుమన్ నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగాప్రకటించింది. బిసిసిఐ 91వ సాధారణ వార్షిక సమావేశంలో ఈ విషయమై తుదినిర్ణయం తీసుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు క్రమేపీ ఆదరణపెరుగుతోంది. కామన్‌వెల్త్‌క్రీడలనుంచి తాజాగా ముగిసిన ఆసియాకప్‌వరకూ మహిళలక్రికెట్ మ్యాచ్‌లకు ఊహించని విధంగా టీఆర్పీ వచ్చింది. మ్యాచ్‌లుచూసేందుకు జనాలు స్టేడియంలకు ఎగబడ్డారు. దీనితో ఈ ఊపును క్యాష్ చేసుకోవాలని భావించిన బిసిసిఐ వుమన్స్ ఐపిఎల్‌కు పచ్చజెండా ఊపింది. చాలాకాలంగాప్రచారంలో ఉన్న విధంగా మహిళల ఐపిఎల్ వచ్చే ఏడాదినుంచేప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

తొలి ఎడిషన్‌ను ఐదుజట్లతోస్టార్ట్‌చేయాలని బిసిసిఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. లీగ్‌ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది. కాగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు సంబంధించి టి20 చాలెంజ్ టోర్నీ జరుగుతున్న సంగతి తెలిసిందే. 2018లో ప్రారంభం అయిన ఈ టోర్నీలోమూడు జట్లు వెలాసిటీ, ట్రయల్‌బ్లేజర్, సోపర్‌నోవాస్ జట్లు పాల్గొంటున్నాయి.

# అండర్17 ఫుట్‌బాల్

## వరల్డ్ కప్ నుంచి భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** అండర్17 మహిళల ఫుట్‌బాల్‌ప్రపంచకప్ 2022లో భారత అధ్యాయం ముగిసింది. టోర్నీమొత్తంలో భారత్ యువతులు ఒక్క గోల్‌కూడా చేయకుండా నిష్క్రమించారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కనీస పోరాటంకూడా చేయకుండా ప్రత్యర్థులకు దాసోహంఅయ్యారు. తొలిమ్యాచ్‌లో అమెరికా చేతిలో 0:8 తేడాతో ఓటమిపాలయిన భారత అమ్మాయిలు ఆ తర్వాత మొరాకో చేతిలో 0:3 తేడాతో చివరి మ్యాచ్‌లో బ్రెజిల్‌చేతిలో 0:5 తేడాతో చిత్తయ్యారు. ఆతిథ్యజట్టు హోదాలో మెగా టోర్నీకి అర్హత సాధించిన భారత్‌కనీసపోటీ కూడా ఇవ్వకుండా పేలవమైన ఆటతీరుతోనిష్క్రమించడంతో ఫాన్స్ నిరాశకు గురయ్యారు. ఇకటోర్నీలో గ్రూప్ ఎలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఓడిన భారత్ చివరిస్థానంలో నిలిచింది. అమెరికా అగ్రస్థానంలోను, బ్రెజిల్, మొరాకోజట్లు 2,3స్థానాల్లో నిలిచాయి.

ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొనగా చెరినాలుగు జట్లు నాలుగుగ్రూప్లుగా విభజించారు. గ్రూప్ నుంచి జర్మనీ, నైజీరియా, గ్రూప్‌సినుంచి కొలంబియా, స్పెయిన్‌గ్రూప్‌డినుంచి జపాన్ టాంజానియా తొలిరెండు స్థానాల్లోఉన్నాయి.



# ఆసియాకప్ పాక్‌లో నిర్వహిస్తే

## భారత్ వెళ్లబోదు: జైషా



**ముంబయి:** పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది నిర్వహించనున్న ఆసియాకప్ 2023లో భారత్‌జట్టు పాల్గొన బోదని బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రకటించారు. ముంబయిలో మంగళవారం జరిగిన బిసిసిఐ 91 వార్షిక సమావేశం అనంతరం ఆయన మీడియాతోమాట్లాడారు. వచ్చే ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్‌లో ఆడకుండా తటస్థ వేదికపై ఆడవచ్చని అన్నారు. ప్రస్తుతం ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌చీఫ్‌గా కూడా ఉన్న షా పాక్‌లో ఆసియాకప్ నిర్వహిస్తే భారత్ పాల్గొనదని స్పష్టంచేసారు. ఈఅంశంపై ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉందని, ఆసియాకప్ తటస్థ వేదికపై జరుగుతుందని, తాను ఎసిసి అధ్యక్షుడిగానే ఈ వ్యాఖ్యలుచెపుతున్నానని, మేం అక్కడికి వెళ్లబోమని వారు ఇక్కడికి రారని, గతంలో కడూఆ ఆసియాకప్‌లు తటస్థ వేదికలపైనే నిర్వహించామని చెప్పారు. ఇక భారత్ చివరిసారిగా 2006లో పాక్‌లోపర్యటించింది. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుపెరగడంతో 2012:13నుంచి భారత్ పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడలేదు. ప్రపంచస్థాయి టోర్నీలు ఆసియాకప్‌ల్లో మాత్రమే పరస్పరం పోటీపడుతున్నాయి.భారత్‌పాక్‌లు చివరిసారిగా యుఎఇలో 2022 టి20 ఆసియాకప్‌లో తలపడ్డాయి. ఈనెల 23న టి20 ప్రపంచకప్‌లోకూడామరోసారి దాయాదులపోరు జరుగుతుంది.

# ఇండియన్ రైల్వే ఆదాయం రూ.2,500కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఇండియన్ రైల్వేస్ తన దగ్గర ఉండే స్క్రాప్ విక్రయం ద్వారా రూ.2,500 కోట్లు ఆదాయాన్ని పొందినట్లు భారతీయ రైల్వే వెల్లడించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి 6 నెలల్లో వచ్చిన ఆదాయం మాత్రమే ఇది. గత ఆర్థిక సమయంలో ఇదే కాలంతో పోలిస్తే ఇది దాదాపు 28.91శాతం ఎక్కువని సంస్థ నివేదించింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రైల్వేలు పాత వస్తువుల విక్రయం ద్వారా రూ.4,400 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వేలం ద్వారా ఆన్‌లైన్‌లో దీనిని చేపడుతున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. పని చేయని స్క్రాప్ అమ్మడం అనేది నిరంతర ప్రక్రియగా ఉంది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం, 2022–23లో ఐరన్ స్క్రాప్ 3,93,421 మెట్రిక్ టన్నులకు విక్రయించబడింది. రైల్వే బోర్డు సాధారణంగా నిర్మాణ, గేజ్ మార్పిడి ప్రాజెక్టులలో ఉపయోగించే మెటీరియల్‌లు పనిచేయనప్పుడు వాటిని స్క్రాప్‌గా విక్రయిస్తుంది. ఇదే క్రమంలో దేశంలో మొదటిసారిగా హిండాల్కో తయారుచేసిన అల్యూమినియం ఫ్రైట్ రైలు ర్యాక్‌లను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. అల్యూమినియం రాక్‌లు సరకు రవాణాకు ఆధునీకరించే లక్ష్యంతో అభివృద్ధి చేయబడ్డాయి. భారతీయ రైల్వేలకు అధిక కార్బన ఉద్గారాలను తగ్గిస్తుందని హిండాల్కో అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ రాక్‌లు ప్రస్తుతం ఉన్నరాక్‌ల కంటే 180 టన్నుల తేలికైనవి. అయితే ఇది 5–10శాతం ఎక్కువ బరువును మోయగలవు. ఇది భవిష్యత్తులో స్క్రాప్ అమ్మకాలను తగ్గిస్తుందని తెలుస్తోంది.




# డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత

**ముంబై, అక్టోబరు 18:** ఈ మధ్యకాలంలో డిజిటల్ గోల్డ్‌కు ప్రాధాన్యం పెరిగింది. బంగారంపై పెట్టుబడులు పెట్టడానికి ఉన్న ఎన్నో మార్గాల్లో డిజిటల్ గోల్డ్ కూడా ఒకటి. ఫోన్ పే, పేటిఎంతో పాటు ఎన్నో వేదికలు డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు వీలు కల్పిస్తున్నాయి. మార్కెట్ రేటు ఆధారంగా డిజిటల్ గోల్డ్‌ను కొనుగోలు చేసుకుని, విక్రయించుకోవచ్చు. ఈ సంస్థల్లో కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్ వ్యాలెట్లలో స్టోర్ అవుతుంది. ఈ కొనుగోలు విలువకు సరిపడా భౌతిక బంగారాన్ని సేఫ్ గోల్డ్ తదితర సంస్థలు వోల్ట్‌లలో నిల్వ చేస్తాయి. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను భౌతిక బంగారం రూపంలో డెలివరీ తీసుకోవచ్చు. అయితే ఇలా కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్‌పై రాబడి అందించే ఓ పథకాన్ని సేఫ్ గోల్డ్ అందిస్తోంది. మీ వద్దనున్న డిజిటల్ గోల్డ్ లీజుకు ఇస్తే చాలు, కస్టమర్లు నేరుగా జ్యుయెల్లర్స్‌కు తమ డిజిటల్ గోల్డ్‌ను లీజుకు ఇచ్చే సదుపాయాన్ని సేఫ్ గోల్డ్ తీసుకొచ్చింది. ఎంత కాలానికి లీజుకు ఇస్తున్నారనే దానిపై రాబడి ఆధారపడి ఉంటుంది. ఒక కస్టమర్ కనీసం అర గ్రాము నుంచి గరిష్టంగా 20 గ్రాముల వరకు లీజుకు ఇచ్చుకోవచ్చు. 30 రోజుల నుంచి 360 రోజుల కాలాన్ని ఎంచుకోవచ్చు. అయితే తమ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కువ లీజులు 90–180 రోజుల కాలానికి ఉంటున్నట్లు సేఫ్ గోల్డ్ అంటోంది. వార్షిక రాబడి 3–6 శాతం మధ్య ఉంటుంది. ప్రతి నెలా ఈ వడ్డీ ఆదాయం కస్టమర్ డిజిటల్ గోల్డ్ అకౌంట్‌కు డిజిటల్ గోల్డ్ రూపంలోనే జమ అవుతుంది.



# దీపావళి బోనస్ ప్రకటించిన మహారాష్ట్ర సీమ్‌లెస్

**ముంబై, అక్టోబరు 18:** దీపావళికి ముందు స్టాక్ మార్కెట్లో బోనస్ షేర్ల కోలాహలం నడుస్తోంది. చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఉచితంగా షేర్లను అందిస్తున్నాయి. మహారాష్ట్ర సీమ్‌లెస్ కంపెనీ బోర్డ్ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. ఈ వివరాలను సెబీకి తెలియచేసింది. ఈ నిర్ణయం వివరాలు బయటకు రావడంతో మార్కెట్లో కంపెనీ షేర్లు రెండు శాతం పడిపోయాయి. కంపెనీ స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకుగాను మరో షేరును ఉచితంగా అందించాలని నిర్ణయించింది. అయితే బోన్ షేర్ల విషయంలో రికార్డ్ తేదీని కంపెనీ ప్రకటించలేదు. దీపావళి నాటికి కంపెనీ రికార్డ్ తేదీని ప్రకటించవచ్చని తెలుస్తోంది. అయితే స్టాక్ స్ప్లిట్ గురించి కూడా బోర్డు చర్చకు వచ్చినప్పటికీ దానిని ఆమోదించలేదు. ఈ యేడాది స్టాక్ మార్కెట్లో కంపెనీ పనితీరు బాగానే ఉంది. 2022లో మల్టీబ్యాగర్ మహారాష్ట్ర సీమ్‌లెస్ షేరు ధర రూ.518.70 నుంచి రూ.860 స్థాయికి పెరిగింది. ఈ క్రమంలో షేర్ దాదాపు 62 శాతం మేర పెరిగింది. అలాగే గడచిన 6 నెలల కాలంలో 45శాతం వృద్ధి చెందింది. ఎన్ఎస్ఇలో స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.910గా ఉంది. మహారాష్ట్ర సీమ్‌లెస్ స్టీల్ పైపులు, ట్యూబులను తయారు చేసే కంపెనీ. ఇది డిపి జిందాల్ గ్రూప్ కంపెనీ. కంపెనీ పెట్రో కెమికల్ కంపెనీలకు అవసరమైన ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఈ సంస్థ 1988లో స్థాపించబడింది. ముంబై సమీపంలో 100 ఎకరాల్లో కంపెనీ తయారు ప్లాంట్ కలిగి ఉంది. కంపెనీ అవసరాల కోసం భారీ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ కలిగి ఉంది.




# కంపెనీ బోర్డుల్లో మహిళలదే హవా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** దేశీయంగా కంపెనీల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోంది. గడచిన దశాబ్ద కాలంలో 18శాతానికి చేరుకుంది. 2013లో ఇది 6శాతంగా ఉండేది. 4,500 మంది పైచిలుకు డైరెక్టర్లు ఉన్న నిఫ్టీ 500 కంపెనీలు, బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటా విశ్లేషణ ఆధారంగా కన్సల్టెన్సీ సంస్థ ఈవై రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. కంపెనీల చట్టంలో తప్పనిసరి చేసిన ఫలితంగానే బోర్డుల్లోమహిళల ప్రాతినిధ్యం పెరిగిందని నివేదిక పేర్కొంది. నిఫ్టీ 500లోని 95 శాతం కంపెనీల బోర్డుల్లో ఒక మహిళ ఉన్నారని వివరించింది. అయితే మహిళా చైర్‌పర్సన్‌లు ఉన్న కంపెనీల సంఖ్య 5 శాతం కన్నా తక్కువేనని పేర్కొంది. బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడంపై కంపెనీలు ఆసక్తిగానే ఉన్నప్పటికీ, ప్రయత్నాలు అంత వేగంగా పురోగమించడం లేదని వివరించింది. చారిత్రకంగా చూస్తే భారతీయ సంస్థల బోర్డుల్లోని మహిళలకు ఎక్కువగా ఫిర్యాదుల పరిష్కారం, కార్పొరేట్ సోషల్ సిఎస్ఆర్ కమిటీల్లోనే చోటు దక్కుతూ వస్తోందని, అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతోందని ఈవై తెలిపింది.




# వడ్డీరేట్లను పెంచిన యాక్సిస్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రైవేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు వివిధ రుణాలపై ప్రభావం చూపే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును (ఎంసిఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. సవరించిన రుణ రేట్లు మంగళవారం నుంచే అమలవుతాయని బ్యాంకు తెలిపింది. అధికారిక వివరాల ప్రకారం, ఓవర్‌నైట్ నుంచి మూడేళ్ల కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ రేటు సవరించిన తర్వాత 8.15శాతం నుంచి 8.50శాతం మధ్య ఉండనుంది. ఇందులో మూడు నెలల ఎంసిఎల్ఆర్‌పై 8.25శాంత, ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.30శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా వినియోగదారులు తీసుకునే రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ 8.35 శాతానికి పెరిగింది. 2యేళ్ల కాలపరిమితికి 8.25 శాతంగా నిర్ణయించారు.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, అక్టోబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ఆరంభంలోనే లాభాలను కనబరచాయి. అదే ధోరణి రోజంతా కనిపించింది. ఒకదశలో సెన్సెక్స్ 59వేల మార్క్‌ను అధిగమించింది. చివరికి సెన్సెక్స్ 550 పాయింట్లు పుంజుకుని 58,960 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 175 పాయింట్లు పెరిగి 17,486 పాయింట్ల వద్ద స్థిరపడింది. దీనికి కారణంగా అంతర్జాతీయ సంకేతాలు, ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో మార్కెట్లు సానుకూలంగా కొనసాగాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటి, ఎఫ్ఎంసిజి రంగాలు లాభాలను సాధించాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, ఐషర్ మోటార్స్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, బ్రిటానియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అయితే మారకంలో రూపాయి విలువ 82.36 రూపాయల వద్ద స్థిరపడింది.




# మైక్రోసాఫ్ట్‌లో వెయ్యి మందికి ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 18:** ప్రపంచవ్యాప్తంగా ఐటి కంపెనీల్లో తొలగింపులు కొనసాగుతున్నాయి. టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ తాజాగా వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. పలు డివిజన్ల నుంచి ఉద్యోగులు ఉద్వాసనకు గురయ్యారు. దీంతో పలువురు ఉద్యోగులు ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో తాము తొలగింపునకు గురైనట్లు పోస్టులు పెడుతున్నారు. మైక్రోసాఫ్ట్ తనను తొలగించినట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వద్ద పనిచేసే వర్క్ సూపర్ వైజర్ కేపీలెమ్సన్ ప్రకటించారు. మైక్రోసాఫ్ట్‌లో ఆమె చాలా సీనియర్. అంతేకాకుండా తాజాగా ఉద్వాసనకు గురైన వారిలో ఎక్కువ మంది దీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారే ఉన్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిధి స్పందిస్తూ, అన్ని సంస్థల మాదిరే మేము కూడా మా ప్రాధాన్యతలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉంటాం. దానికి తగినట్లు మార్పులు చేస్తుంటామని అన్నారు. మైక్రోసాఫ్ట్‌కు ప్రపంచ వ్యాప్తంగా 1.8 లక్షల మంది ఉద్యోగులు ఉంటే, అందులో ఒక శాతాన్ని తగించుకోవాలన్నది సంస్థ లక్ష్యంగా ఉంది. మార్క్ జుకెన్‌బర్గ్‌కు చెందిన మెటా కూడా సుమారు 15శాతం మందిని తొలగించే ప్రతిపాదనతో ఉన్నట్లు తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.